
ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక



4 అణాల

14-5-'5



శిశువులు యిచ్చే శాంతిసందేశం

అంతిమంగా శాంతియే ప్రపంచంలో చెలరేగే యుద్ధాలన్నిటినీ సమూలంగా తొలగించివేస్తుందనే ఆశయంతో తమారా షైత్ సేవా అనే 14 ఏండ్ల మాస్కో బాలిక బంకమట్టితో పై బొమ్మనుమలిచింది.

సంపుటము 44
సంచిక 36
సంవత్సర చందా
రు. 12-0-0
విడిప్రతికి
అణాలు 0-4-0
14-5-52


ఆంధ్రపత్రిక

సచిత్రవారపత్రిక

Founder K NAGESWARA RAO

నందన వైశాఖ బహుళ పంచమి బుధవారము

ఈవారం
ముఖ్యవిషయాలు



మే 13-వ తేదీని కేంద్రంలో కొత్తమంత్రివర్గాన్ని నిర్మించిన ప్రధాని పండిట నెహ్రూ

భారత అధ్యక్షుని ఎన్నిక



డా॥ చెరియన్


పోయిన జనవరి ఫిబ్రవరి నెలలలో మనదేశంలో చెలరేగిన ఎన్నికల జ్వరం తొలాసుధాయలు పోయిన వారం లో మళ్లీ పైకి వచ్చాయి. భారత రాజ్యాంగ అధ్యక్ష పదవికి పోటీలేకుండా ఎన్నిక జరిగితే దేశానికే ఎంతో గౌరవ ప్రదంగా వుంటుందని అధిక సంఖ్యాకులు అనుకొంటూవుంటేకొన్ని రాజకీయపక్షాలు కలిసి అట్టిది జరుగనీయకుండా కొందరు వ్యక్తులను పోటీకి నిలబెట్టారు. మిగిలిన అభ్యర్థులందరికంటే ఐదురెట్లవోట్లు తెచ్చుకొని డా॥ రాజెన్‌బాబు గారే ఎన్నికైనారు. ఈ ఎన్నికఫలితంగా దిగువ ప్రధానాంశాలు ఋజువు అవుతున్నాయి. డా॥ రాజెన్‌బాబుపట్ల ప్రజలకు అపారమైన విశ్వాసం వుండటమేకాక, కాంగ్రెసేతర రాజకీయపక్షాలు కూడా చాలామటుకు వీరికే అభిమానించాయి. మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెసుకు సంఖ్యాబలమే లేదనుకొంటూవుండగా కాంగ్రెసుపార్టీ బలపరచిన రాజెన్‌బాబుగారికి యీ రాష్ట్రంలో 197 మంది ఎం. ఎల్. ఏలు, యు డి ఎఫ్. అభ్యర్థిఅయిన కె టి షా గారికి 141 ఎం ఎల్ ఏ లు ఓటు చేశారు ఈవిధంగా కాంగ్రెసుకు మెజారిటీవున్న రాష్ట్రాలలోనేకాక, మెజారిటీ లేని రాష్ట్రాలలో కూడా రాజెన్‌బాబు గారికే ఎక్కువ వోట్లు వచ్చాయి అందుకు కారణం వారిని నిలబెట్టినవారు ఫలాని పార్టీ వారనీ, బలపరచినవారు ఫలానివ్యక్తులనీ కాదు, ఆయన వ్యక్తిత్వమే అందుకు కారణం అని చెప్పకతప్పదు



శివషణ్ముగం పిళ్లై

మద్రాసు ఎసెంబ్లీ స్పీకరు ఎన్నిక


మద్రాసు ఎసెంబ్లీ స్పీకరు ఎన్నిక విషయంలోకూడా యిన్ని పార్టీలవారు ఎన్నో రకాల అంచనాలు వేసుకొని కూర్చున్నారు. ఇక్కడకూడా పెద్ద భాగోతం పునరావృత్తం కాకమానదని కొందరు బుద్ధిశాలురు భావించివున్నారు కానీ ఎన్నిక ఫలితాలు యిలాటి ఆలోచన లన్నిటినీ తారుమారు చేసినవి కాంగ్రెసు బలపరచిన స్వతంత్ర అభ్యర్థి శివషణ్ముగం పిళ్లైగారికి 206 వోట్లు, యు డి ఎఫ్ బలపరచిన అభ్యర్థి స్వయంప్రకాశంగారికి 162 వోట్లు మాత్రమే వచ్చాయి డిప్యూటీ స్పీకరు పదవికి కూడా కాంగ్రెసు బలపరచిన స్వతంత్ర అభ్యర్థి భక్తవత్సలు నాయుడు గారికి 198, యీయన ప్రత్యర్థి విశ్వనాథన్ గారికి 164 వోట్లు వచ్చాయి కౌన్సిల్ అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులకు కూడా యిలానే కాంగ్రెసు బలపరచిన అభ్యర్థులు డా॥ చెరియన్, అల్లా పిచ్చైగార్లు ఎన్నిక అయ్యారు ఈ ఎన్నికలలో కాంగ్రెసు బలపరచిన అభ్యర్థులకు, యు డి ఎఫ్. పార్టీ వారు బలపరచిన అభ్యర్థులకు వచ్చిన వోట్ల వివరాలను చూస్తే కాంగ్రెసుకు


పక్షిరాజా వారి
కాంచనా
తెలుగు
లలిత — పద్మిని
కె. ఆర్. రామస్వామి
దొరైరాజ్
రుష్యేంద్రమణి
రామ శర్మ
కుమారి
దొరైస్వామి నటించినది..
మాటలు, పాటలు
తోలేటి
డైరెక్షన్
S.M. శ్రీరాములు నాయుడు
త్వరలో విడుదల


సంఖ్యాధిక్యత లేదనీ, యిక్కడి కాంగ్రెసు మంత్రివర్గం మూన్నాళ్ళ ముచ్చటే ననీ జరిగిన ప్రచారం ఎంత సత్యదూరమో తేటతెల్లమౌతుంది.

మద్రాసురాష్ట్ర శాసనసభ తొలిసమావేశాన్ని గవర్నరు శ్రీ ప్రకాశ్ యీ 6 వ ప్రారంభింప చేయబోయేముందు ప్రకాశం గారి నాయకత్వాన 145 మంది ఎం ఎల్. ఎ. లు వాకౌట్ ప్రదర్శించారు గవర్నరు చేసిన ప్రసంగంలో ఏవేవో ఫలాని అంశాలు లేనందుకు అసంతృప్తిని వెల్లడిస్తూ మరునాడూ, తదనంతరమూ జరుగుతూ వుండిన శాసనసభ సమావేశాల్లో పలువురు ప్రతిపక్షసభ్యులు ప్రసంగాలు చేశారు.

గవర్నరు ప్రసంగించే రోజున పోలీసు కమిషనర్ పట్టణంలో 144 వ సెక్షను అమలుపరిచాడు. ఆ వుత్తరువులో కమ్యూనిస్టులు అల్లరులు చేయదలచినందువల్ల యీ సెక్షను అమలుజరుపవలసివచ్చిందని పేర్కొన్నాడు. నాడు, మరునాడూ శాసనసభ పరిసరాలంతా పోలీసు బందోబస్తు దిట్టంగా ఏర్పాటు చేయబడింది. అందుమూలంగా శాసనసభ్యుల హక్కులు భంగమైనట్లు ప్రతిపక్షంవారు భావించారు. ఈ విషయమై విచారణ జరిపేందుకు ప్రత్యేక



రాష్ట్ర శాసనసభల సంయుక్త సమావేశంలో గవర్నరు శ్రీ శ్రీప్రకాశగారు 6 వ తేదీ సాయంత్రం ఉపన్యసించారు.



ఉపన్యాసానికి పూర్వం యు. డి. యఫ్. నాయకుడు శ్రీ ప్రకాశం పంతులుగారు గవర్నరు చర్యలపట్ల తమ అధిక్షేపణ తెలిపే నిమిత్తం సభనుండి నిష్క్రమించుటకు తాము నిర్ణయించుకున్నామని ప్రకటిస్తున్న దృశ్యం.

కాంస్కృల విచారణసంఘాన్ని నియమించాలని తెన్నేటి విశ్వనాథంగారు తెచ్చిన ప్రతిపాదనపై యీ 10 న జరిగిన ఓటింగులో యీ ప్రతిపాదన 27 వోట్ల తేడాతో వీగిపోయింది.

మొదట్లో 152 మంది మాత్రమే శాసనసభ్యులు కలిగి మంత్రివర్గం నిర్మించే బాధ్యతపైన వేసుకొన్న కాంగ్రెసుపార్టీ మాట దక్కించుకోగలదా అనే అనుమానం అప్పట్లో చాలామందికి కలిగింది. కానీ పైన పేర్కొన్న యీ సంఘటనలనుబట్టి చూస్తే కాంగ్రెసు కొలువుగాని నిలబడగలదనే ధైర్యం అందరికీ వస్తున్నది.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కార్యవర్గపు ఎన్నికలు

ఆంధ్రప్రదేశ కాంగ్రెసు సభ్యులు యీ 5 న విజయవాడలో సమావేశమై యీసారి కూడా నీలం సంజీవరెడ్డిగారినే అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. నాడు పలువురు చేసిన ప్రసంగాలలో క్రొత్తగా వచ్చిన కాంగ్రెసు మంత్రుల వుపన్యాసాలపై విమర్శలు వినవచ్చాయి. నాటి ఆ సమావేశానికి తెలుగు మంత్రి ఒక్కరు కూడా హాజరు కాకపోవటం గమనించవలసిన విషయం. ఈ రెండు విషయాలను తలచుకొన్నప్పుడు కాంగ్రెసు ప్రభుత్వానికి, కాంగ్రెసు కార్యవర్గాలకు సంబంధాలు చెడిపోకుండా పట్టుకురావటానికి సంజీవరెడ్డిగారు ఎంతగా జాగ్రత పడవలసి వున్నదీ అర్థమౌతుంది.

సంజీవరెడ్డిగారు యీ 9 న తన కార్యవర్గసభ్యుల పేర్లను ప్రకటించారు. ఈసారి కార్యవర్గంలో వుపాధ్యక్షుపదవికి ఒక స్త్రీ వుండటం ప్రశంసనీయం. ఉపాధ్యక్షులుగా దుర్గాబాయి, బి. కామేశ్వరమ్మ (అఖిలభారత మహిళాసంఘ కార్యదర్శిని) గార్లు ప్రధాన కార్యదర్శిగా కాకాని వెంకటరత్నంగారు, సంయుక్త కార్యదర్శులుగా లుకలాపు లక్ష్మణదాసు నలగామపల్లె శౌంగల్య రాయ నాయుడుగార్లు ఎన్నికైనారు. ★

శ్రీ సత్యదేవ్ క్రాస్‌వర్డు పజిలు నెం. 25

పోటీచేసి గెలవండి! మార్పులేని గ్యారంటీ బహుమతులు! 4 తప్పులవరకు

రూ 1,500 రూ 600 రైటు—రూ 300 ఒక తప్పు—రూ 200 రెండు తప్పుల—రూ 150 మూడు తప్పుల—రూ 100 నాలుగు తప్పుల ఆన్సర్లకు


రూ 50 మెరిట్ బహుమతులు! రూ 100, మూడు రూపాయలకు పైగా విలువగల కూపన్లుపంపిన పోటీదారులలో 25 మందికి మాత్రము లాటరీ పద్ధతిగా బహుమతులు పంచబడును.

ముగింపు తేది 24-5-52 ★ ఫలితములు 11-6-52

★ రూపాయికి 2 కూపన్లు, రూ 2-0-0 లకు 5 కూపన్లు చొప్పున పంపాలి.

కీసొల్యూషన్ హైద్రాబాదు మర్కెంటైల్ బ్యాంకిలో డిపోజిట్ చేసిమితి

నిఘంటువు:— శబ్దార్థ చంద్రిక



ఆధారములు

★ **అడ్డము:** 1. కొందరీయనను ప్రత్యక్ష దైవమందురు 7. మోక్షము 9. తిరస్కారము 10. కోపము 12. "—" ఆడుటలో ఏమాత్రము అజాగ్రత్తగా వున్ననూ ప్రమాదం తప్పదు 14. కీర్తి 15. నేల 16. మాసము 17. ఈశ్వరుడు 18. తల్లి 20. విహరించువాడు 22. జంతువులలో నొకటి 23. "—"ను పోషించుట మన విధి.

★ **నిలువు:** 2. పుష్పము 3. ఒడ 4. సన్యాసి 5. నాగలి 6. దీనిని ఉపయోగించుటలో నేర్పు అవసరము 7. కొందరి యిష్టదైవము 8. మందు 11. పాటకుడు 12. మోసగాడు 13. కూతురు 15. ఒక సంవత్సరము 19. ఇది మనకు స్థిరముగా ఉండదు 21. సుఖము.

★ **నిబంధనలు:**— ఒక పేరుతో 2 కూపనులకు తక్కువ పంపరాదు. ఎన్ని కూపనులైననూ కాగితములపై వ్రాసి పంపవచ్చు లేదా 6 కానీబిళ్ళలు పంపిన 10 అచ్చుకూపనులు పంపుదుము. కూపనుల రుసుము మనిఆర్డరుద్వారా పంపవలెను. M. O. రశీదు కూపనులతో కలిపి తప్పక పంపాలి. కీ సొల్యూషన్, 4-6-52 ఆంధ్ర వారపత్రికలోనూ, రంజనిలోనూ ప్రకటింతుము. బహుమతులు పొందిన వారిపేర్లు 11-6-52 రంజనిలో ప్రకటింతుము. రంజని (లేక ఫలితములు) నిమిత్తము కూపనుల రుసుముతో కలిపి 0-2-0 తప్పక పంపాలి.


SRI SATYA DEV & Co., Kachiguda, HYDERABAD—(Dn.)

ప్రతినిధులు, ఏజంట్లు కావాలి!


మా పజిల్సు తరఫున పని చేయుటకు అన్నిచోట్లా ఏజంట్లు; ప్రతినిధులూ కావాలి! మంచి కమీషన్ దొరకగలదు. వివరములకు వ్రాయండి!

శ్రీ సత్యదేవ్ అండ్ కో., కాచీగూడ, హైదరాబాదు (దక్కను)

★ ప్రభుత్వ బేసిక్ విద్యా



బేసిక్ ట్రయినింగు స్కూలు విద్యార్థులు : లెజిమ్సుడ్రిల్లు



బేసిక్ ట్రయినింగు స్కూలు మోడల్ పాఠశాల విద్యార్థులు : తోటపని

శ్రీ శిరిపాలెం (పాలకొల్లు) ప్రభుత్వ బేసిక్ విద్యాలయ వార్షికోత్సవం గత మాసం 20 వ తేదీన జరిగింది. మునిసిపల్ ఛైర్మన్ శ్రీ ఆచంట గోపాలంగారు జాతీయ పతాకం ఎగురవేశారు. సాయంత్రం మునిసిపల్ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ కామాంధూరి కృష్ణమాచార్యులుగారి అధ్యక్షతను జరిగిన సమావేశంలో పలువురు పెద్దలు ఉపన్యసించారు. జండావందనము, వ్యాయామ ప్రదర్శనములు, వస్తు ప్రదర్శన, వైజ్ఞానిక వినోద ప్రదర్శనములు, వైభవముగా జరిగాయి. అభినవ త్యాగరాజు శ్రీ నిట్టల సూర్యనారాయణ గారు అభినందన పద్యములు, ఆశీర్వచన పద్యములు ఆశువుగా చెప్పి సభ్యులనలరించారు. శిక్షణాలయ ప్రధానోపాధ్యాయులు శ్రీ మంగిపూడి విశ్వప్రసాదుగారు తమ వార్షికనివేదికలో సర్వాంగ సౌష్ఠవ సర్వోదయసమాజ స్థాపనకు బేసిక్‌విద్య ఎట్లు మార్గదర్శిగా ఉన్నదో తెలుపుతూ

రచయితలకు మనవి

రచయితలు తమ రచనలను సిరాతో కాగితానికి ఒకే వైపున వ్రాసి పంపవలెనని మనవి. తమ రచనలను త్రిప్పి పంప గోరువారు, మూడు కాన్ల స్టాంపులను రచనలతోనే చేర్చి పంపవలెనని కోరుతున్నాము. అలా స్టాంపులను రచనలతో చేర్చి పంపనిచో త్రిప్పిపంపుట సాధ్యముకాదు.

కొంతమంది తమ రచనలను ఏ కారణములవల్ల ప్రచురించలేదో ప్రశ్నిస్తూ లేఖలు వ్రాస్తున్నారు. అట్టి కారణాలను వివరించుట సాధ్యముకాదని రచయితలు గుర్తింపవలెనని ప్రార్థిస్తున్నాము.


—సంపాదకుడు.

లయం వార్షికోత్సవం ★


తాను చేసిన కృషిని విశదముగా వర్ణించారు. శ్రీ కారుమూరి వెంకట నరసింహం గారు ప్రదర్శనములలో పాల్గొన్న విద్యార్థుల కందరకు బహుమానము లిచ్చారు. శ్రీ మండిల కృష్ణమూర్తిగారు వాలీబాలు జట్టుకు రోలింగు కప్పును బహుమతిగా ఇచ్చారు. ఈ సందర్భంలో వినోదవేషాలు, బుర్రకథ, "కరువు, బ్రదర్, వద్దంటే పెళ్లి, ఎన్. జి. ఓ." అనే నాలుగు నాటికలు కూడా ప్రదర్శించారు.



బేసిక్ ట్రెయినింగు స్కూలు విద్యార్థులు: తోటపని



బేసిక్ ట్రయినింగు స్కూలు విద్యార్థులు దూది ఏకి ఏకులు తయారుచేయుట



బేసిక్ ట్రయినింగు స్కూలు విద్యార్థులు: పారిశుధ్యం.

సీరియల్ నవల

రెండు మహా నగరాలు

చార్లెస్ డికెన్స్

10

అటార్నీ జనరల్ ప్రాసిక్యూషన్ ఉద్ఘాటన ప్రారంభించాడు :

'ముద్దాయి, వయస్సులో చిన్నవాడే అయినా రాజద్రోహ నేరాలలో ఆరితేరిన వృద్ధుడు. ముద్దాయి దుశ్చర్యలను ఋజూ చెయ్యటానికి కోర్టువారి ముందు దాఖలు చేసుకుంటున్న ఈ రికార్డు యావత్తూ, ఈ వేళదీ నిన్నటిదీ గాదు, నిరుటి సంవత్సరాందీ ముందటేడుదీ కూడా గాదు. ఇప్పటికి అనేక సంవత్సరాలనుంచీ ముద్దాయి ఇంగ్లండు ఫ్రాన్సు దేశాల మధ్య తిరుగుతూ ఈ రహస్య వ్యవహారాలను నడుపుతున్నాడు. తను అలా తిరుగుతూ వుండటానికి సరియైన కారణాలను వేటినీ ముద్దాయి కోర్టువారి యెదుట చెప్పుకోలేడు. ముద్దాయి యింకా ఆరితేరిన గడుగ్గాయి అయినట్టయితే యీ నేరం అసలు బయటికి వచ్చేదే గాదు. కాని, అదృష్టవశాత్తూ, భగవంతుడు ఒక పెద్దమనిషి హృదయంలో ప్రవేశించి, ఈ వ్యవహారమంతా ఆయన చేత బయట బెట్టించాడు; ఆయన చాలా ఘరానామనిషి, మంచి నడవడిగల మర్యాదస్థుడు; నిజాయితీగల పెద్దమనిషి కావటం చేత, ముద్దాయి నడుపుతున్న కుట్రలను గమనించి, విభ్రాంతుడై, ఆ దేశద్రోహ చర్యలను భరించలేక, ఏలినవారి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి గారికీ, మహాఘనత వహించిన ప్రివీకౌన్సిలువారికీ నివేదించుకుని వున్నాడు. నిజాయితీ పెద్దమనిషి అయిన యీ ఘరానా సాక్షిని కోర్టువారి సముఖాన హాజరుపర్చటానికి సిద్ధంగా వున్నాం.

'ఈ సాక్షి, చిరకాలంగా, ముద్దాయికి మిత్రుడు అయినప్పటికీ, పరమ దేశభక్తి తత్పరుడు కావటం చేత, ముద్దాయి జరుపుతున్న ఈ దేశద్రోహ చర్యలను సహించలేక బయటబెట్టాడు. ఇక్కడ ఇంగ్లండులో అలాంటి సాంప్రదాయం లేదుగాని, గ్రీసు, రోమ్ దేశాలలో మోస్తరుగా దేశభక్తులకు శిలావిగ్రహాలు ప్రతిష్ఠించే సాంప్రదాయం వున్నట్టయితే, యీ దేశభక్తుడికి కూడా అలాటి శిలాప్రతిమ ఒకటి వేయవలసివుంటుంది. మహాకవులు వక్కాణించినట్టు: "సుగుణ సంపద అనేది అంటువ్యాధిలాంటిది!" ఆ మహాకవుల వాక్యాలు కోర్టువారికీ జూరీలకూ నాలుకతుదిని ఆడుతూనే వుంటాయని నాకు తెలుసు. (ఆ మహాకవుల వాక్యాలేమిటో ఎరగని అజ్ఞానంలో జూరీ పెద్ద మనుషులు తెల్లముఖాలేసి బుర్రలు గోక్కుంటున్నారు.) అలాంటి సుగుణ సంపత్తిలో దేశభక్తి అనేది మరింత తీవ్రమైన అంటువ్యాధి. అదిపైన పేర్కొన్న సదరు ఘరానాసాక్షినుంచి రెండవసాక్షి అయిన ముద్దాయి తాలూకు నౌకరుకు సంక్రమించి అతనిలో, ముద్దాయి తాలూకు డ్రాయర్లూ, జేబులూ తడవాలనీ, ఆయన తాలూకు కాయితాలు కాజెయ్యాలనీ సద్బుద్ధిని కలిగించింది. ఇలా చేసినందుకు సదరు సాక్షిని చాలా నీచుడుగా చూసినవారు కూడా వున్నారు. కాని, అటార్నీ జనరలునైన నేను మాత్రం అతన్ని నా అన్నదమ్ములకంటేను, అక్క చెల్లెళ్లకంటేనూ కూడా యెక్కువైనవాడుగా పరిగణించుతున్నాను. మళ్ళీ మాట్లాడితే మా నాన్న అమ్మకంటేనూగూడా గౌరవనీయుడంటాను. కోర్టువారుకూడా అలాగే పరిగణించగలరని నమ్ముతున్నాను. ఈయిద్దరు సాక్షులనూ విచారించి, వారివల్ల లభించిన ఈ రికార్డులను పరిశీలించినట్టయితే, నేరస్థుడు తనదగ్గిర, మహాఘనత వహించిన రాజుగారి సైనికదళాల జాబితాలు ఉంచుకున్నాడనే విషయం ఋజూ అవుతుంది. నౌకాదళాలకూ, భూసైన్యానికి సంబంధించిన అనేక పరమరహస్యాలు అతనిదగ్గర వుంచుకున్నాడనే విషయం బాహాటంగా ఋజూ అవుతుంది. తద్వారా అతను అలాంటి రహస్యాలనన్నిటినీ, చాలా రోజులనుంచీ, అలవాటుగా శత్రుదేశానికి అందజేస్తున్నాడని నిర్ధారణ అవుతుంది.

'ఈ జాపితాలు ముద్దాయి స్వదస్తూరిలో వున్నట్టు నిరూపించటానికి తగిన ఆధారాలేమీ లేవు. కాని, అవి అతని స్వదస్తూరిలో లేకపోవటమే, కేసుకు బలం. ఎంచేతనంటే, ఇలాటి స్వల్పమైన విషయాలలో కూడా జాగ్రతలు తీసుకోవటంవల్ల ముద్దాయి బాగా ఆరితేరిన వుండాకోరని కచ్చితంగా ఋజూ అవుతున్నది. ఇల్లాంటి నిరూపణలన్నీ వున్న కారణంగా, రాజభక్తులు, బాధ్యతగలవారూ అయిన జూరీ, తమ కిష్టమున్నా లేకపోయినా, ముద్దాయి నేరస్థుడని నిరూపించి, అతన్ని తుదముట్టించవలసివుంటుంది. అలా ముద్దాయి తలను గనక కత్తిరించివేయకపోయినట్లయితే, మీరు గాని, మీ భార్యలు గాని, మీ బిడ్డలు గాని, మీ వారసులు గాని, మీ బాధ్యస్థులు గాని యెవ్వరూ గుండెలమీద చెయ్యేసుకు నిద్రపోయే ఆస్కారం తప్పుతుంది. అంచేత కోర్టువారు న్యాయం విచారించి, ముద్దాయిని తలగొట్టించివేయగలరని ఆశించుతున్నాను' అంటూ ముగింపుచేశాడు.

అటార్నీ జనరల్ తన ఉద్ఘాటనను ముగింపుచేసి కూర్చోగానే, కోర్టుహాలు యావత్తూ కందిరీగల మోతలా ఒక్కసారి ఝుమ్మని రొదసాగింది. ఆ రొద మళ్ళీ కాస్త సర్దుమణిగేటప్పటికే, పరమపవిత్రుడైన ఆ ఒకటవ సాక్షి సాక్షులబోనులో నిల్చునున్నాడు.

అటార్నీ జనరల్ ధోరణిని అందిపుచ్చుకుని సొలిసిటర్ జనరల్ సాక్షిని కొన్ని ప్రశ్నలడిగి ఈవిధంగా అతని చేత పలికించాడు :

'నా పేరు జాన్ బర్సాడ్ ; నాగురించీ, నా సాక్ష్యాన్ని గురించీ

(12-వ పేజీ చూడండి)

అనువాదం : తెన్నేటి సూరి

చేసినందుకు

వెంకమ్మ: సుభద్రమ్మా! నిన్న నెవరు మీ ఇంటికి చుట్టాలొచ్చారు?

సుభ: మీరు చూడనే లేదు? మా పెద్ద తమ్ముడు రాఘవుడు. వాడికీ వూరు బదిలీ అయింది. నిన్ననే వచ్చి పనిలో ప్రవేశించాడు.

వెంక: ఇంటావిడని కూడా తీసుకొచ్చాడా?

సుభ: లేదండీ. ఇల్లు దొరికాక పిల్లనీ దాన్నీ తీసుకొస్తానన్నాడు. నన్నెక్కడన్నా ఇల్లు చూచి పెట్టమన్నాడు. ఆడ దాన్ని ఎక్కడుందని చూడను? ఆఖరికి ఒక్క గదైనా సరేనన్నాడు. దొరకడం మాటలేనా?...ఎక్కడన్నా ఈ పేటలో దొరికితే బాగుంటుందని చూస్తున్నా.

వెంక: ఈ పేటలో .అంటావు. ఈ వూళ్లో దొరుకుతుందా? అని.

సుభ: వేరే ఏమీ లేదు. దగ్గరలో దొరికితే - దానికి నేను, నాకది అండగా వుంటాము ఇబ్బంది వొచ్చినా సబ్బం వొచ్చినా ఇబ్బంది పడకుండా...అన్నట్టు పిన్నిగారూ! నిన్న నేమిటి శారదాంబ మొగుడితో ఇంటిమాటేమిటో అంటున్నట్టున్నారు? నేను కూడా విన్నొచ్చా?

వెంక: రహస్య మేముంది? అమ్మాయి పెళ్లి దగ్గిర్కొచ్చింది గదూ? బంధువులు నలుగురూ వస్తారా - ఇబ్బందిగా వుంటుందేమోనని నాలుగ్రోజులు ముందుగానే ఇల్లు కావాల్సివొస్తుందని చెప్పాను. సరేనన్నాడు.

సుభ: మరి సామానెక్కడ సర్దుకుంటాడు?

వెంక: నాలుగురోజుల భాగ్యానికి చోటే దొరకదూ? అంతగా దొరక్కపోతే మా అటకమీదే సర్దుకోమని చెప్పాను.

సుభ: పిన్నిగారు! మిమ్మల్ని ఒక్క మాట అడగొచ్చా?

వెంక: అడుగు తప్పేముంది?

సుభ: ఎలాగూ ఆయన భాగం ఖాళీ అవుతూనే వుందిగదా - పెళ్లిఅయినాక దాన్ని మా తమ్ముడికి ఇవ్వరాదూ? నాలుగ్రోళ్లపాటు ఇద్దరం కలిసిమెలిసి వుంటాం.

వెంక: పెద్దమనిషితో పని. పెళ్లి వస్తోంది నాల్గురోజులు ఖాళీ చెయ్యమంటే సరేనన్నాడుగాని, సొంతం మా ఇల్లు ఖాళీ చేసి పొమ్మంటే ఒప్పుకుంటాడా? అట్లా అనటంగూడా మర్యాదగా వుండదు.

సుభ: మీకేం తెలుసు ఆయన పెద్ద మనిషి తరహా? చిన్నప్పటినుంచి ఎరుగుదును. నన్నడగండి చెపుతా. పైకి అలా మంచిగా కనిపిస్తాడుగాని లోపల అంతా కుంభకోణమే. ఇదిగో! ఇంకోమాట. మా వాడు నాలుగైదు రూపాయిలు అద్దె ఎక్కువ అడిగినా ఇస్తానని చెప్పమన్నాడు.

వెంక: ఇంకో అయిదు రూపాయిల కోసం నలుగురి నోళ్లల్లోనూ పడాలి.

సుభ: ఒక అయిదు కాకపోతే మరో అయిదు. అయినా ఆయనకేం మీరు పట్టా రాసిచ్చారా? అసలు ఆయన ఇంట్లో ప్రవేశించేముందు మా వారు ఆయనతో ఏం చెప్పారో తెలుసా? "వెంకమ్మగారు ఏ క్షణంలో ఖాళీచేయమంటే ఆ క్షణంలో ఖాళీచేసి వెళ్లిపోవాలని" నొక్కి నొక్కి మరీ చెప్పారు. ఆయన కూడా అందుకు ఒప్పుకున్నాడు.

వెంక: ఇప్పుడు వెంకమ్మ ఖాళీ చెయ్యమని చెప్పటానికి సిద్ధంగా లేదుగా?

సుభ: వచ్చే అద్దెడబ్బులు ఇంటిపన్నుకీ మరమ్మత్తులుకీ చాలక ఇబ్బంది పడటానికి సిద్ధంగా వుందీ? బలే పిన్నిగారివమ్మా! నువ్వింత అమాయకురాలివేం? నాల్గు రాళ్లు ఎక్కువ రావటం మనకి ప్రధానం. ఏమంటారు?

వెంక: సరేకాని. మీ ఆయన వూరునించి వొచ్చాక ఆయన చెవినిగూడా వేసి ఆలోచిద్దాం.

సుభ: ఆయన చెవిని గూడా వెయ్యటానికి ఇదేమంత గొప్ప సంగతి? ఎట్లాగూ పెళ్లికి ఖాళీ అవనే అవుతోందయ్యె. ఆ నాల్గు రోజులూ అయినాక ఇంకొరికిచ్చుకుంటావు. మధ్య ఈయన సలహా ఎందుకు? పోనీ ఆ కొత్తగా వచ్చేవారి మంచిచెడ్డలు ఆలోచించాలంటారా? మా తమ్ముడే నాయిరి. ఇబ్బందేముంది?

వెంక: ఆమాటా నిజమే. ఇంతకీ ఆ పెద్దమనిషి కీమాట ఎట్లా చెప్పాలా అని ఆలోచిస్తున్నా.

సుభ: ఎట్లా చెపుతారంటే-"అబ్బాయి! మా అటకమీద ఖాళీలేదు; మాదే బోలెడంత సామాను సర్దుకోవలసింది వుంది; ఇంకెక్కడన్నా చూసి అక్కడ పెట్టుకోమని చెప్పు. చక్కగా ఆపని చేస్తాడు. పెళ్ళి అయినాక మళ్ళీవస్తే ఇల్లు ఇంకొరికిచ్చాను వేరే ఎక్కడన్నా మాట్లాడుకోమను. కష్టంగాని నిష్ఠూరం గాని నీకేం భయంలేదు.

వెంక: నాకేం భయం? తప్పకుండా చెపుతా. అన్నట్టు మీ సామానుకూడా సర్దితే ఇంటికి సున్నం కొట్టిస్తా.

సుభ: అదెంతసేపు. రేపు పొద్దున సర్దేస్తా.

*   *   *

వెంకమ్మ: ఏమండి! మాధవరావుగారూ మొన్న నేను చెప్పినమాట ఏంచేశారు?

మాధ: ఇంకా చాలా టైముందిగా. నేనొకవేళ వూళ్ళో వుండకపోయినా శారదతో చెప్పి వెడతాను. సామాను సర్ది భాగం ఖాళీచేస్తుంది.

వెంక: మీరుండకపోతే ఎలా? బలే వాడివే.

మాధ: ఎక్కడికెళ్లి నా పెళ్లినాటికి హాజరవుతాగా?

వెంక: మరి ఇల్లెక్కడన్నా మాట్లాడారా?

మాధ: పదిరోజుల భాగ్యానికి వేరే ఇల్లెందుకు మామ్మగారు? సామాను అటక మీద సర్దుకోమన్నారుగా అప నేచేస్తాను.

వెంక: అటకమీద ఖాళీ వుండదల్లే వుందండీ - పనికి వొచ్చేది - పనికిరానిది మాదే బోలెడు సామాను వుంది. అదంతా పైన పడేసుగోవాలి.

మాధ: మంచి చిక్కే వొచ్చిందే! మరి ఇప్పుడిల్లు ఎక్కడ దొరుకుతుందీ?

వెంక: అదే మిటయ్యా! ఉద్యోగం చేసే మొగాడికి ఇల్లే దొరకదంటావు?

మాధ: సరే. ప్రయత్నం చేస్తాను

వెంక: చేస్తానంటూ కూర్చుంటే పుణ్యకాలం కాస్తా వెళుతుంది. ఇంటికి సున్నాలూ జేగర్లూ పెట్టించుకోవాలి. వెంటనే మొదలుపెట్టితే నేగాని ఈ పనులన్నీ కావు.

మాధ: అదేమిటి మామ్మగారూ! పెళ్లింకా ఇరవై రోజులుందిగా. ఈలోగా మీసామాను అటకమీద సర్దించండి. చోటు మిగిలితే మాసామాను పట్టినంత వుంచి మిగతాది ఏస్నేహితుడి ఇంట్లోనో వుంచేస్తాను. పెళ్లిఅయాక ఒక వారం రోజులు ఆగి మళ్లీ మాభాగంలో ప్రవేశించవొచ్చు.

ఈలోగా మా శారదని పుట్టింటికి పంపేసి నే నెక్కడో అక్కడ కాలక్షేపం చేస్తా. మీకు మాత్రం ఇబ్బంది కలుగనివ్వను.

వెంక : పెళ్ళి అయినాక తిరిగిరావటం సంగతి ఇప్పటినించీ ఎందుకు? అప్పటి మాట అప్పుడు ఆలోచిద్దాం......ఇదుగో అబ్బాయి! నాకు ఎల్లుండి ఉదయానికి ఇల్లు ఖాళీచేసి ఇవ్వాలి. ఇప్పుడూ అప్పుడన్నా వంటే ఇబ్బంది పడిపోతాను.

మాధ : ఖాళీ చేస్తానని చెప్పాను గదమ్మా. ఎల్లుండిదాకా ఎందుకు? రేపే మీ సామాను అటకమీద పెట్టించండి. మిగిలిన జాగాలోనే నేను సర్దేస్తాను. *Finish.* ఇల్లు ఖాళీ అయిపోయినట్టే.

వెంక : అటకమీద ఖాళీ వుండదని ఎన్నిమాట్లు చెప్పాలి?

మాధ : మరి మా సామా నెక్కడ సర్దు కోమంటారు?

వెంక : నన్నడిగితే? ఎక్కడ సర్దుకుం టావో నాకేం తెలుసు?

మాధ : అర్ధాంతరంగా ఇప్పటి కిప్పుడు కొంప దొరకటం మాటలే?

వెంక : ఇల్లు దొరకదనిచెప్పి నన్నిబ్బంది పెడతావా?

మాధ : మీ కిబ్బంది రానీయనని ముందే చెప్పాను. ఈ పదిరోజులు సామాను మీ ఇంట్లోనే వుంచి నే నెక్కడో సర్దుకుంటా. తరవాత నా భాగంలో నేను ప్రవేశిస్తా. తెలిసిందా?

వెంక : అందుకు వీలులేదని ఎప్పుడో చెప్పా. అయినా నాఇల్లు ఖాళీచేసి నా కిచ్చేటందుకు, మధ్య నీ షరతులు ఏమిటి? తరవాత నా కిష్టమైతే నీ కిస్తా లేకపోతే లేదు.

మాధ: మరి ఆమాట ఇదివరకే అనలేదేం? నా కెక్కడన్నా ఇల్లుదొరికితే తప్ప కుండా ఖాళీచేస్తా.

వెంక : దొరక్కపోతే?

మాధ : దొరక్కపోతే ఖాళీచేసేదిలేదు.

వెంక : చూశావా సుభద్రమ్మా! పెద్ద మనిషి ఎలా మాట్లాడుతున్నాడో?

సుభ : అదేమిటయ్యా! అట్లాఅంటావు? ఏదో విధంగా ఆవిడకి నచ్చచెప్పాలిగాని, మొండిజవాబు చెపుతారా?

మాధ : మొండి జవా బేమిటండి. ఇప్ప డర్ధాంతరంగా ఇల్లు ఖాళీ చెయ్యాలిట. ఎక్కడన్నా ఇళ్ళు ఖాళీగా దొరుకుతున్నా యేమో ఆలోచించే అంటోందా? అక్క డికీ చూస్తానండీ అంటే వూరుకోదే.

సుభ : ఆవిడ ఇబ్బంది ఆవిడది. ఇంకో మాట చెప్పక వెంటనే ఖాళీ చెయ్యండి. మర్యాదగా వుంటుంది.

మాధ : ఇందులో మీ ప్రమేయం ఏమీ లేదు వూరుకోండి. నా ఇబ్బందీ, ఊళ్ళో ఇళ్ళకోసంపడే అవస్థలూ అర్ధమైతే మీరిలా మాట్లాడరు.

సుభ : అవును. మా ప్రమేయం ఏమీ లేని మాట నిజమే. ఇల్లెక్కడా దొరక్క మా ఆయనచుట్టూ తిరుగుతూవుంటే, ఏ ప్రమేయమూ లేకపోయినా మావారు వెంకమ్మగారి గొంతుమీద కూర్చుని మీకు ఇల్లు ఇప్పించారు. తప్పే.

వెంక : మీ ఆయనాత ఏం చెప్పాడో తెలుసా? "మామ్మగారు! మాధవరావు చాలమంచివాడు. మీకు ఎప్పుడు ఇల్లు అవు సరమైతే అప్పుడే ఖాళీ చేస్తాడు. తప్ప కుండా ఇవ్వమ"నిచెప్పాడు.

సుభ : ఇంట్లో నాతోనూ అట్లాగే అన్నారు. "పాపం మాధవరావుకి ఇల్లె క్కడా దొరక్క చాల బాధ పడుతు న్నాడు; ప్రతిపూటా వచ్చి పోతూవుంటే నాకే జాలేసి, వెంకమ్మగారు పిల్ల పెళ్లి చేసుకోవాలి, ఇల్లు ఇవ్వటానికి వీలులేదని చెప్పినా వినక గట్టిగా పోట్లాడి మరీ ఇప్పిం చాను; ఆవిడ ఎప్పుడు కావాలంటే అప్పుడు ఖాళీచేసి వప్పగించుతానని హామీకూడా ఇచ్చాడన్నారు. ఏమండి పిన్నిగారూ! మావారిట్లా అన్నారని ఆనాడే మీకు చెప్పలా?

మాధ : ఏదీ ఇలా పిలవండి ఆయన్ని. అబద్ధాలాడుతారెందుకమ్మా? నేను ఇల్లు మాట్లాడి ఖాయం చేసుకున్నాక ఆయన కూడా వస్తే నువ్వు సర్వతంగారు భాగం వీరికిచ్చానండీ అంటే సరే మంచిదే నన్నాడు. అంతేనా ఇంకేమన్నా జరి గిందా? పెద్దదానివి నిజం చెప్పు? పైగా టా, ఆయన ఇంట్లోకి దయచేసి — మాధవ రావుకు ఇల్లు తానే చెప్పి ఇప్పించానని కోతలు కోశాడుట. రానీ నుంచో పెట్టి అడుగుతా.

వెంక : అవన్నీ నా కనవుసరం. రేపు ఉదయానికి ఇల్లు ఖాళీ చెయ్యి. లేదా మర్యాద దక్కదు.

మాధ: నే నిన్ని మాటలాడేవాడిని కాను. ఈ పూట ఇల్లెక్కడన్నా దొరికితే ఇవాళే చేస్తా. లేదూ — దొరికాక చేస్తా. ఇదంతా దేని కంటారా? మర్యాదగా నేను చెప్పి నట్టుగా చెయ్యండి. ఉభయులకీ మంచిది. ఆలోచించుకోండి.

వెంక : ఇల్లు దొరక్కపోతే చెయ్య వన్నమాట. కానీ — ఎందుకు చెయ్యవో చూస్తాను. ఇదుగో అబ్బాయి! విను. రేపు తెల్లవారేటప్పటికి ఇల్లు ఖాళీ చెయ్యక పోతే - నే నే వచ్చి చెంబూ తప్పేలా బజార్లో పారేస్తాను...... ...రామరామ! తగాదాల మేళం పోగై తేనూ. తద్దినం కొనితెచ్చుకున్నట్లైంది.

మాధ: మాటలు తిన్నగా రానీ. పెద్దదాని వని వూరుకున్నా. ఇంకోరైతే తెలిసేది.

వెంక : చేతనైతే కొట్టు. ఆడదానిమీద చెయ్యిచేసుకుంటావా? ఈ మేళాం అంతా సర్వతంగారు తెచ్చి నెత్తినెక్కిం చాడు. ఆయన్ని రానీ చెప్తా.

సుభ : ఆయనేం చేశారు పిన్నిగారు?

వెంక : చేసిందేదో తెలవటంలేదూ?... ఇప్ప డెందుకులే. తెల్లవారనీ చెపుతా. నా ఇంట్లోవుండి, నా పిల్లపెళ్ళి చేసుకో వాలి భాగం ఖాళీ చెయ్యమంటే కొడతా నని మీద కొస్తాడా? ఆ కొట్టడమేమిటో రేపు ఉదయం చూస్తాను. ఇదుగో సుభ ద్రమ్మా! మీ ఆయనతోకూడా చెప్పు. భాగం ఖాళీ చెయ్యమన్నానని. సున్నం కొట్టించాలి.

* * *

శారద: ఏమండీ! ఎక్కడన్నా ఇల్లు చూశారా?

మాధవరావు: ఈ ఇల్లు పనికిరాదా?

శార: రామాయణం అంతా విని, రాముడికి సీత ఏమౌతుందన్నాట్ట. అట్లావుంది మీ పద్ధతి. నిన్న మీరు బైటికివెళ్లాక ఏదో పనిమీద వెంకమ్మ మళ్లీ వొచ్చి అన్న మాటలు, కూసిన కూతలు అన్నీ, ఇన్నీ నా? వినలేకపోయాను. రాత్రి మీరు లేకపోతే ఎంతో భయమేసింది. ఎన్ని తిట్టిందనుకున్నారు?

మాధ: ఎందుకు?

శార: ఎందుకేమిటి? ఎన్నాళ్ళనుంచి చెపుతున్నా ఇల్లు ఖాళీ చెయ్యలేదని, తన పిల్ల పెళ్లి దగ్గరకొచ్చిందని మంచిగా చెప్పినా, బ్రతిమాలినా, ఖాళీచేయలేదని, మొదట సరేనని, తరువాత చూస్తాలే అని, ఆపైన ఖాళీచెయ్యను - మీ ఇంట్లోనే బైరాయిస్తాను అన్నారుట - అదేపనిగా తిట్టుతూవుంటే వినలేక పక్కింటి పిన్నిగారు వూరుకోమని చెప్పితే ఆవిడమీద శక్తిలా విరుచుకుపడ్డది. పక్కవాటాలో సుభద్రమ్మ కూడా ఈవిడతో ఏకమై అందుకోటం మొదలుపెట్టింది.

మాధ: ఈవిడకి కూడా ఒకమాటు పరాభవం అయితేగాని బుద్ధి రాదల్లే వుందే?

శార: ఇంతకీ ఇల్లు ఖాళీ చేయటంమాటేంచేశారు?

మాధ: ఎందుకు చెయ్యాలి? మంచిగా అడిగితే ఆ నాల్గురోజులు ఖాళీ చేసి ఇస్తానని మొదట చెప్పాను. మొదట సరేనని తరవాత ఈదారికి దిగింది. ఇంత రాద్ధాంతం అయివాక నేనా ఖాళీ చేసేది? గింజుకు చచ్చినాసరే వీల్లేదు. ఉండమనటం— పొమ్మనటం ఆవిడ ఇష్టమేనా? మొదట సరేనని చెప్పి మరునాడు ఇట్లా మారిపోయిందెందుకో అర్థం కావటంలా.

శార: మీకింకా తెలియలా? మొదట సరే నందా — ఆ రోజు మధ్యాహ్నం సుభద్రమ్మ ఇంట్లో కూర్చుని ఆమాట ఈమాటా మాట్లాడుతూ పెళ్ళి దగ్గరకొచ్చిందని, మన భాగం ఖాళీచేసి సామాను వాళ్ల అటక మీద సర్దుకుంటున్నామని, పెళ్లి అయాక తిరిగి ప్రవేశిస్తామని చెప్పి వాళ్లని కూడా ఖాళీ చెయ్యమంది. సుభద్రమ్మ, తన తమ్ముడికి ఈ వూరు బదలీ అయిందనీ, మన భాగం అతగాడికివ్వమనీ, కావలసివుంటే అద్దె పెంచుతాడని, ఇద్దరూ కలిసి మెలిసి వుంటారనీ, పెద్ద దిక్కు నువ్వేననీ బ్రతిమాలి, మనమీద వున్నవి లేనివి బోలెడు చెప్పి మన అద్దె చాల తక్కువ అని కూడా చెప్పి, ఎట్లాగూ ఖాళీ చేస్తునే వున్నాము గనుక ఆ భాగం తన తమ్ముడికివ్వమనీ చెప్పింది. ఆవిడ సరే నన్నది.

మాధ: అదా విషయం? అయితే ఖాళీ చేశానన్నమాటే.

శార: అబ్బ ఏమిటండీ ఈ మొండిపట్టు? ఆవిడ నోరు విడిపోయిందంటే దేముడొచ్చినా ఆపలేడు. ఈ పాడుగోలతో ఎంతకాలం వుండగలం? రేపు తెల్లవారేటప్పటికి మళ్లీ వొస్తుంది. ఏం చెపుతారు?

మాధ: కోర్టుకు దయచేయమని చెపుతా.

శార: కోర్టుకు ఆవిడ ఎందుకు వెళ్తుంది? దానిమీద దీనిమీద పెట్టి రోజూ యుద్ధం సాగిస్తుంది. నిన్నరాత్రి సుభద్రమ్మచేత వరండాఅంతా మంచాలు వేయించి లోపలికి వొచ్చేదారి లేకుండా చేసింది.

మాధ: మంచంమీదుగా నడిచి వెళ్లలేక పోయావు? ఆ రోగాని కదే మందు.

(21–వ పేజీ చూడండి)

రెండు మహానగరాలు

(8-వ పేజీ తరువాయి)

అటార్నీ జనరల్ తమవాదంలో చెప్పిందంతా అతికచ్చితమైన పరమసత్యం'

పరమ పవిత్రమైన తన హృదయంలోవున్న ఈ భారాన్ని అలా దించేసుకుని సాక్షి హాయిగా అతవలికి వెళ్ళిపోయేవాడే గాని, ముద్దాయితరఫు వకీలు సాక్షిని కొన్ని ప్రశ్నలడుగవలసి వున్నదని లేచి నిల్చోవటంతో తప్పనిసరి కఠ్ఘ్రకింద అక్కడే నిల్చోవలసివచ్చింది:

'నువ్వు స్వయంగా యెప్పుడేనా గూఢచారిగా పని చేశావా ?'

'ఎవ్వే ! ఛీ ! నేనే వెరుగుదును'

'నీ జీవనోపాధియేవిటి ?'

'ఆస్తివుంది'—

'ఎక్కడుంది ?'

'ఎక్కడుందో సరీగా జ్ఞాపకంలేదు'

'ఆస్తి యేరూపంలో వుంది?'—

'నా ఆస్తి యేరూపంలో వుంటే యెవరికేం?'—

'ఎవరివల్లనేనా సంక్రమించిందా ?'

'అవును'

'ఎవరివల్ల ?'

'ఒక బంధువు'

'ఎవరా బంధువు ?'

'చాలా దూరపుబంధువు'

'ఎప్పుడేనా జైలు కెళ్ళావా?'

'ఎప్పుడూ వెళ్ళలేదు'—

'ఋణం ఎగవెట్టి జైలుకెళ్ళలేదూ?'

'లేదు'

'నిజం చెప్పు'

'వెళ్ళాను'—

'ఎన్నిసార్లు'

'రెండు మూడుసార్లు'—

'రెండు మూడుసార్లేనా?—అయిదారుసార్లు కాదూ?'—

'అయితే కావచ్చు'

'నీ వృత్తేవిటి?'

'పెద్దమనిషి—'

'ఎప్పుడేనా తన్నులు తిన్నావా?'

'తినుండొచ్చు'

'తరుచుగా తింటూవుంటావా?'

'లేదు'

'మేడమెట్లమీదినుంచి కిందబడేటట్టు ఎవరేనా తన్నారా?'

'తన్నటం తన్నారు గాని, పడటంమాత్రం నేనే పడ్డాను'

'జూదంలో దగా చేసినందుకేనా తన్నులు తిన్నది'

'నన్ను తన్నిన అబద్ధాలకోరు, తాగుండి అలా పేలాడు గాని, ఆ మాట నిజం గాదు—'

'జూదంలో దగాచేసి బ్రతకటమేనా నీ జీవనోపాధి?'—

'కాదు'

'పోనీ జూదమేనా ప్రధానవృత్తి ?'—

'నా ఒక్కడిమాటే ఏవిటి? పెద్దమనుషులైనవాళ్లు ఎందరు అలా జీవించటంలేదు'—

'ముద్దాయిదగ్గిర అప్పులు పుచ్చుకునేవాడివా ?'

'అవును'

'తీసుకున్న అప్పుతిరిగి యిచ్చిందెప్పుడేనా వుందా?'

'లేదు.'

'ఇదేనా నీకు ముద్దాయితో పరిచయం? ఇంతకంటే యేమైనా వుందా ?'

'ఆయనవెంట కాఫీహోటళ్లకి వాటికీ వెళ్ళేవాణ్ణి. సిగరెట్లు కూడా కొనిపెట్టేవాడు.'

'నిజంగా యీ జాపితాలు ముద్దాయిదగ్గిరుండగా నువ్వు చూశావా'

'ఆ చూశాను'

'వీటిని సృష్టించింది నువ్వుకాదా ?'

'కాదు'

'ఈసాక్ష్యం చెప్పినందుకు నీకేమన్నా ముట్టుతుందా ?'

'లేదు'—

'గవర్నమెంటు జీతబత్యాలు పుచ్చుకుంటున్న రహస్యోద్యోగివా ?'

'కాదు'

'ప్రమాణంచేసి చెప్పగలవా'

'ప్రమాణాలకేమిటి తొంభై ప్రమాణాలు చేస్తాను.'

'ఈ సాక్ష్యం చెప్పటంలో దేశభక్తితత్పరతతప్ప నీకు మరో ఉద్దేశమేమీ లేదా?'

'సనేమీ లేదు'

అనంతరం స్వామిభక్తిపరాయణుడైన రెండవ సాక్షి బోనులోకి యెక్కి ప్రమాణస్వీకరణాదికంతో ఇలా సాక్ష్యాని కుపక్రమించాడు:

'నేను ముద్దాయికి చాలా నమ్మకమైన నౌకరును. ఆయన దగ్గిర నౌకరీకి కుదిరి నాలుగు సంవత్సరాలైంది. ఆయన మొదటి పర్యాయం, కలేకేవులో టపా పడవలో కనుపించారు. నౌకరీ యిప్పించమని అడిగాను. నౌకరీ యిప్పించారు. నౌకరీలో చేరిన కొద్దిరోజులకే యజమానిచర్యలు నాకు చాలా అనుమానాస్పదంగా కనుపించాయి. అప్పటినుంచీ ఆయన్ను ఒక కంట కనిపెడుతూనే వున్నాను. టపాపడవలో ప్రయాణం చేస్తున్నప్పుడల్లా యీ జాపితాలు ఆయన జేబుల్లో వుండటం చాలాసార్లు చూశాను. ఈ జాపితాలను నేను ఆయన్ డ్రాయర్లోనుంచి దొంగిలించాను. ఈజాపితాలు నేనే డ్రాయర్లో పెట్టాననేమాట అబద్ధం. ఈలాంటి జాపితాలనే కలేకేవులోనూ, బోలాన్ రేవులోనూ కూడా ముద్దాయి ఎవరో ఫ్రెంచివాళ్లకు చూపించుతూవుండటం నేను గమనించాను. నాకు నాదేశంమీద చచ్చేటంత భక్తి; అంచేత భరించలేక యీ విషయాన్ని అధికారులకు తెలియజేశాను. నేను వెండి గిన్నె దొంగిలించినట్టుఎప్పుడూ అనుమానింపబడలేదు. అది ఆవాలుపోసుకునే గిన్నె.—తీరాచూస్తే అది గిల్టు గిన్నె. మొదటిసాక్షితో ఏడెనిమిది సంవత్సరాలనుంచీ పరిచయముంది. ఈ పరిచయం యేర్పడటానికి ప్రత్యేక కారణా లేమీ లేవు. ఈ సాక్ష్యం చెప్పటంలో దేశభక్తి మినహా మరో ఉద్దేశమేమీ లేదు. నేను నిజాయితీగల బ్రిటిష్ పౌరుణ్ణి; నావంటి నిజాయితీ మనుషులు ఈ దేశంలో ఇంకా చాలామంది వుంటారనే నా ఉద్దేశం.'

మళ్ళీ కోర్టుహాల్లో కందిరీగలమోత చెలరేగింది. అటార్నీ జనరల్ జర్విస్ లారీని బోనెక్కించాడు:

'జర్విస్ లారీ, మీరు టెల్‌సన్సు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నారా?'

'అవును'

'1775 సంవత్సరం నవంబరు నెల ఆఖరువారంలో శుక్ర

వారంనాడు రాత్రి మీరు లండన్‌నుంచి డోవరుకు మెయిలు కోచ్‌లో ప్రయాణం చేశారా?'

'చేశాను'

'ఆ కోచ్‌లో మీతోపాటు యెవరన్నా ప్రయాణీకు లున్నారా?'

'ఇద్దరున్నారు'

'వాళ్లిద్దరూ, రాత్రివేళ మార్గమధ్యంలో దిగిపోయారా లేదా ?'

'దిగిపోయారు'

'లారీగారూ ! ముద్దాయివంక చూడండి! ఆ యిద్దరు ప్రయాణీకుల్లో ఈ ముద్దాయి ఒకడేమో చూడండి'

'చెప్పలేను'

'ఇతనిలో, ఆయిద్దరి ప్రయాణీకుల్లో ఏ ఒకరి పోలికలన్నా వున్నట్టు తోస్తోందా?'

'అదికూడా యేమీ చెప్పలేను—చెప్పటానికి వీల్లేదు. ఆరాత్రికన్నా కన్నూ పొడుచుకున్నా కనుపించని కటికచీకటి. చలికి ఆపాదమస్తకం ముసుకులు పెట్టుకుని వున్నాం. ఒకరితో ఒకరు మాట్లాడుకోనైనా లేదు.'

'లారీగారూ ముద్దాయివంక మరో పర్యాయం చూడండి. అలాచుట్ట పెట్టుకునే ఉన్నాడనుకోండి. అస్థితిలో ఇతని ఒడ్డూ పొడుగును బట్టి, ఆ మనిషి కాదని ఖండితంగా చెప్పటానికి ఏమైనా వీలుందా'

'లేదు.'

'ఆ యిద్దరిలో ఇతను లేడని మీరు ఖండితంగా చెప్పగలరా?'

'చెప్పలేను'

'కనీసం, ఆయిద్దరిలో యితను ఒకడై వుండటానికి అభ్యంతరమేమీ లేదనే విషయాన్ని అంగీకరిస్తారా ?'

'అంగీకరిస్తాను—అయితే ఒకమాటమాత్రం చెప్పాలి. ఆవేళ మేము ముగ్గురంకూడా మధ్యదోవలో యెక్కడ దొంగలుకొట్టి చంపుతారోనని ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని గజగజలాడాం. ముద్దాయినిచూస్తే అలాంటి జారుగుండె మనిషిలా కనుపించటం లేదు.'

'భయాన్ని నటించేవాళ్ళు ఉంటారని మీకు తెలుసా ?'

'తెలుసు.'

'లారీగారూ ! ముద్దాయిముఖంవంక మళ్లీ ఒక పర్యాయం చూడండి! ఇతణ్ణి ముఖాముఖి మీరు లోగడ యెప్పుడైనా చూశారా ?'

'చూశాను.'

'ఎప్పుడు ?'

'నేను ఫ్రాన్సునుంచి తిరిగి వస్తూవుండగా కెలేరవులో ముద్దాయి, నేను ప్రయాణం చేస్తున్న పడవలోకి యెక్కాడు. నాతోపాటే ప్రయాణం చేశాడు !'

'ముద్దాయి పడవలోకి యెక్కేసరికి యేవేళ అయివుంటుంది'

'నడిరేయి దాటివుంటుంది.'

'అర్ధరాత్రివేళ పడవెక్కాడన్నమాట ! — ఆ వేళగాని వేళప్పుడు పడవలోకి యెక్కింది అతను ఒక్కడే గాదూ ?'

'అతను ఒక్కడే యెక్కడం తటస్థించింది.'

'తటస్థించటం సంగతి అలా వుంచండి—అర్ధరాత్రిసమయంలో పడవెక్కింది అతనొక్కడే.'

'అవును.'

'ఆ సమయంలో మీరు ఒంటరిగా ప్రయాణం చేస్తున్నారా మీతోపాటు మరెవరన్నా వున్నారా ?'

'నాతోపాట్ను యిద్దరున్నారు. ఒక స్త్రీ, ఒక పురుషుడూ; వారిద్దరూ ఇప్పుడు ఇక్కడ కోర్టులోనే వున్నారు.'

'సరే వున్నారు—సరేగాని లారీగారూ ప్రయాణసమయంలో ముద్దాయి మీతో యేమేనా మాట్లాడాడా ?'

'లేదు—తుపానుగాలి పట్టుకుని—భయంభయంగా అంతా పడవలో బిక్కుబిక్కుమంటున్నాం. ఈ వొడ్డునుంచి ఆ వొడ్డు దాకా, ప్రయాణం చేసినంతసేపూ, నేను కళ్ళుమూసుకుని సోఫామీద పడుకున్నానేగాని మాట్లాడలేదు.'

'మిస్ మానెట్ !!'—

కోర్టులోవున్న యావన్మంది కళ్ళూ ఆయువతివైపు ప్రసరించినై. ఆ అమ్మాయి తను కూర్చున్నచోటనే లేచి నిల్చుంది. కూతురుతోపాటు తండ్రికూడా లేచినిల్చున్నాడు—కూతురు దండచెయ్యి పట్టుకునే వున్నాడు. ★

అగుపించని అంకుశాలు

(గతసంచిక తరువాయి)

మర్నాడు గుడా కృష్ణ తన ప్రవర్తన ఎంత నీచాతి నీచమైందో గుర్తించ లేక పోయాడు. అసలు ఆ అభిప్రాయాన్నే మనస్సునించి ఉద్దేశ్య పూర్వకంగా దూరం చేసేసుకొన్నాడు. ప్రొద్దుట లేచీ లేవగానే శాంతవేపైనా చూడకండా ఆఫీసుకి వెళ్ళిపోయాడు. ఆ ఆఫీసు వాతావరణం మనిషిని మరింత వెక్కిరించింది. ముక్కూ ముఖం తెలియని మేనేజరు జారీచేసే ఆర్డర్లని శిరసా వహించడం తన చేతగాని ఆత్మాభిమానాన్ని మరింత గాయపరిచాయి.

ఇటు శాంత ప్రొద్దుట కృష్ణకంటె ముందే లేచింది. వంట్లో ఎంత నీరసంగా వున్నప్పటికీ పొయ్యిరాజేసి వంటకాలు సిద్ధం చేసింది. కాని గదిలో కృష్ణ లేడు. కళ్లలో నీళ్లు గిరగిరా తిరిగిపోయాయి. ద్వారాని కానుకొని చేతుల్లో ముఖం దాచుకొని ఏడ్చింది. ఏమిటి ఆయన చర్యల కర్థం ? తనని ఎందుకిలా కాల్చుకు తినడం ? భగవంతుడు తనని తీసుక పోడేం ?...ఏడ్చేడ్చి తనూ భోంచెయ్యకండా మంచంమీద నిద్రపోయింది...

వాకిట్లో చెప్పుల చప్పుడు వినిపించేసరికి మెలుకువ వచ్చింది. ఛప్పున వెళ్ళి తలుపు తీసింది. బయటకి చూసి ఆశ్చర్యపోయింది: తనకి తెలీకండానే సాయంకాలం, రాత్రిగూడ ఐపోయాయి! ఆయన గూడ ఎప్పుడూ లేంది చాలా ఆలస్యంగా వచ్చాడు! లోపలికి దూకుడుగా వచ్చి మంచం మీద కూలబడ్డాడు కృష్ణ.

"స్నానం చెయ్యరూ ?"

కృష్ణ పలకలేదు. మరి అతన్ని మాటాడించడానికి శాంతకి ధైర్యం లేకపోయింది. ఒక నిట్టూర్పు విడిచి వెనక్కి తిరిగింది. కాని అడుగులు ముందుకు సాగలేదు.

ఇలాగే ఈ సమయంలో ఆయన యింటికి తిరిగి వచ్చేసరికి ఏదో ఒక గొడవ ఏదో ఒక గొల్లు తయారుగా వుండేది. ఆఫీసులో మతిపోగొట్టుకొని యింటికి వచ్చే మనిషికి సుఖమనేది మృగ్యమయ్యేది. శాంతి వుండేది కాదు. విశ్రాంతి చిక్కేది కాదు. ఆ పరిస్థితుల్లో తనుగూడ ఎందుకో ఆయన్నే వేధించుకతినేది. తనకి అత్తమామలు అండగా నిలచేవారు ... వాళ్ళు జ్ఞాపకానికి వచ్చేసరికి శాంతమనస్సంతా అదోలా మారిపోయింది. భవిష్యత్తుమీద ఎందుకో విపరీతమైన భయం పుట్టింది. వాళ్ళు లేంది తను ఒంటరిగా ఈ సంసారాన్ని నడిపించడం...గుండె కొట్టుకో సాగింది. శరీరం కంపించింది. ఆ స్థితిలో ఆమెకి ప్రతీ అంశం అంధకారంగానే కనిపించింది. చప్పున తిరిగి అతని వెనక్కి వచ్చి—

"మీరు అత్తయ్యని తిరిగి..."

మాటలు నోట్లో వుండగానే ఛర్రున లేచాడు కృష్ణ. "ఎందుకు?"

ఆమాటల దూకుడులో ఒక దుర్వాసన ముఖం మీదికి గప్పున వచ్చింది. శాంతి కిది భరించరానట్టయింది. ఊపిరి స్తంభించిపోయినట్టయింది. ఈవాళ జీతాలు అందుతాయన్నట్టు తర్వాత గుర్తుకొచ్చింది. ఐతే ఇప్పుడిది ఈ అభ్యాసంలోకి... ?

"ఈవాళ జీతాలు అందాయి కదూ ?" ధైర్యాన్నంతనీ కూడ బెట్టుకొని అడిగింది.

శ్రీ యస్. ఆర్. నంది

"నీ కెందుకు జీతంతో పని ? పోయిక్కణ్ణుంచి..." అంటూ పీక పట్టుకొని తోసేశాడు.

మారి పోతున్నాడు కృష్ణ. జీవితంలో తనని ఎవరూ ముందుగా హెచ్చరించని సమస్యలతో యుద్ధంచేయ నారంభించాడు. కనిపించే శత్రుల్ని దూరంచేసుకో గలిగానను కొంటూనే, కనిపించని శత్రుల నిలువు కోతలకి బాధపడిపోతున్నాడు. ఏడుస్తాడు-ఎలుగెత్తి-ప్రపంచాన్ని విమర్శించుకొంటూ, తిట్టుకొంటూ; చేతగాక చివరికి వాటిమీద పడి ఏడుస్తాడు. మనస్సులో నిత్యసంఘర్షణ! ఫలితాలకి తల వొంచవలసి వచ్చింది - అప్రయత్నంగా. తల వొంచాడు. వొంచినకొద్దీ వ్యక్తిత్వం, మానవత్వం నశించ మొదలుపెట్టాయి. చివరికి మనిషిలో కేవలం పశుత్వమే మిగిలిపోయింది.

ఇంట్లో అర్ధాంగికి డబ్బివ్వడు. భోంచెయ్యడు. సరిగా యింటిపట్టున వుండడు. చుట్టూ పరిహాసాలతో ఫక్కు ఫక్కున నవ్వే ప్రపంచం నించి తప్పించుకోడానికి తన యింటికంటె ఆరు బయలే ఎక్కువ శాంతినిస్తుంది అనుకునేవాడు. తిరిగేవాడు వూరంతా పిచ్చివాడిలా. కాని ఆ ప్రపంచంలో శాంతి అనేది కనిపించలేదు. విశ్రాంతి అనేది వినిపించలేదు. నిరంతర సంఘర్షణల మధ్యనించి తప్పించుకొని తాత్కాలిక కృత్రిమసౌఖ్యాన్ని పొందడానికి మద్యపానమే శరణ్యమైంది.

భర్త పరిస్థితి శాంతని మరింత భయపెట్టింది. ఈ దిగులుతో పచ్చి మంచినీరైనా ముట్టడం లేదు. ఆలోచనలతో నిండిపోయిన మనస్సులో తన పుట్టింటిమాటే జ్ఞాపకం వుండేది కాదు. ఈ పిల్ల పరిస్థితికి యిరుగు పొరుగుల వాళ్లు భయపడ్డారు. తరచువచ్చి ఓరడించడానికి ప్రయత్నించేవారు కాని ఊరట పొందడం మాత్రం వుండేది కాదు. ఈ మనోవ్యథతో మనిషి పూర్తిగా చిక్కిశల్యమైపోయింది.

పెళ్ళయి అత్తవారింటికి వచ్చేటప్పుడు చిన్నతమ్ముడు ఏడుస్తూ తనని గట్టిగా పట్టుకొని 'ఎప్పుడు తిరిగొస్తా వక్కాయ్' అన్నప్పుడు తను చెప్పిన సమాధానం ప్రతీ పండక్కీ అని. కాని తనకి తిరిగి తల్లిని, తండ్రిని, తమ్ముణ్ని చూసే అదృష్టమంటూ వుంటుందా ? వాళ్ళందరు జ్ఞాపకానికి వచ్చేసరికి ఎక్కడలేని ఏడుపూ ముంచుకొచ్చేసింది. ఏమనుకొందో కాకినాడకి చిన్న ఉత్తరం వ్రాసింది.

"నాన్నా,

ఒక్కసారి అమ్మని, చిన్నతమ్ముణ్ని తీసుకొనిరండి-నాకు చూడాలని వుంది—

శాంత"

ఇంతే వ్రాయగలిగింది.

ఆ మూడవనాడు శాంతకి జ్వరం వచ్చింది. ఐనా మొండికెత్తి లేచి పొయ్యిరాజేసి ఆఫీసుకి వెళ్ళే భర్తకోసం అన్నం

ఖండింది. కాని కృష్ణ భోంచెయ్యకుండానే వెళ్ళిపోయాడు.

శాంత కళ్ళనీళ్లు తిప్పుకొంది. అంత కంటె చేతనైన కార్యం మరొకటి తనకి తెలీదు. ఓపిక వున్నంతవరకు, లోపల బాధ తాత్కాలికంగా ఉపశమించేవరకూ పరుపుమీద పడి కుమిలి కుమిలి ఏడ్చింది. దయ అనేది కన్నీటికి కలిగినట్టుంది-మరిక కళ్ళల్లో అవి కనిపించలేదు.

మధ్యాహ్నం వస్సుండవుతుండనగా వాకిట్లో శబ్దం వినిపించింది. అలవాటైన శబ్దమే గాబట్టి ఎదురు చూడకుండా, అన్నం వడ్డించడానికి వంటింట్లోకి వెళ్లింది. ఇంతలో వెనక వింతైన శబ్దం వినిపించింది. కంగారుగా తలతిప్పి వెనక్కి చూసింది. తన కళ్ళని తానే నమ్మలేక పోయింది! నిజంగా, నిజంగా యిది సంభవమా! కల కాదుకదా! పెదవుల్లో చిరునవ్వు నృత్యం చేసింది. పరవశంతో కళ్లు చెమ్మగిల్లినై! ఛప్పున వచ్చి 'అమ్మా' అంటూ ఎదుట వ్యక్తిని కౌగిలించుకొంది.

ఎదుటివ్యక్తి చేతులు అప్రయత్నంగా బిగిసాయి. తల్లీ కూతుర్ల హృదయాల్లో మమతలు విజృంభించాయి. ఈ స్థితినించి మొట్టమొదట జానకమ్మే తేరుకొంది. కూతురు ముఖాన్ని పరీక్షగా చూసింది.

ఇంత నీరసించిపోయిందేం శాంత! పోషణ సరిగా లేదా? అత్తమామల సాధింపా? అబ్బే వాళ్ళలాంటివారు కారే! మరి? కృష్ణ ఏమన్నా అంటుంటాడా?. ఏ ప్రశ్న ఎలా వేసుకొని ఏ విధంగా సమాధానం చెప్పుకోవాలో అర్థం కాలేదు. అప్పటి కప్పుడు కూతుర్ని ఏమీ అడగలేదు. భోజనాలైన తర్వాత మంచం మీద కూచొని తమ్ముడుతో కథలు చెప్తూ కొంటున్న శాంతతో అంది:

"చాలా తీసిపోయావమ్మా?"

శాంత చిరునవ్వు నవ్వి తన శరీరాన్ని పరీక్షగా చూసుకొంటూ: "తీసిపోయానా! అరె! నామటుకి నేను బాగా బలిశాననుకొంటున్నాను సుమా" అంది అదేనవ్వుతో.

కాని యిందులో ఎంత సత్యముందో జానకమ్మ త్వరలోనే కనిపెట్టగలిగింది. శాంత మధ్యాహ్నం నిద్రపోయిన తర్వాత యిరుగు పొరుగుల వాళ్ళంతా కృష్ణ ప్రవర్తన గురించి చెప్పారు. రోజూ తాగొచ్చి ఆ పిల్లని నానా హింసలు పెడుతుంటాడు, యింట్లో ఒక్క దమ్మిడీ ఐనా యివ్వడని తమ అక్కసుని వెళ్ళబుచ్చారు.

ఇవన్నీ విని మొదట జానకమ్మ నమ్మలేక పోయింది. కాని యింతమంది ఏక కంఠంతో అతనిమీద చెప్పడానికి వాళ్లకి అతనిమీద ఏమైనా పగా? అని ఆలోచిం చేసరికి యివన్నీ నిజాలుగానే తోచాయి.

ఇందుకు ప్రత్యక్ష నిదర్శనంగా సుందరమ్మ, శేషాద్రులు యిల్లు విడిచిపోవడం. జానకమ్మకి కళ్లనీళ్లు తిరిగాయి. పడుకున్న కూతుర్ని పరీక్షగా చూసింది. నీరసించిపోయిన శరీరంమీద అస్పష్టమైన దద్దుర్లు, మెడమీద చేతులమీద గాయాలు, లోతుకుపోయినకళ్ళు-తన కూతురుకి ఎంత గతొచ్చింది; ఇంత యమయాతనలు పడుతూ గూడ యిలా అని ఒక్కసారీ రాయలేదేం? అంత అమాయకంగా ఎలా బ్రతుకుతోంది!

తలుపు ఎవరో తట్టారు. శాంత తుళ్ళిపడి లేచింది. భయంతో తల్లిని గట్టిగా పట్టుకొంది. గజగజలాడిపోతోంది. కూతురి ప్రవర్తన అర్థంగాక జానకమ్మ-

"ఏమిటి-ఏమిటమ్మా యిలా వొణికిపోతున్నావ్?" అంది కంగారుగా.

"ఆ...ఆ...యన...వచ్చా... రమ్మా" శాంత మాటలు నూతిలోంచి వచ్చినట్టు వినిపించాయి.

జానకమ్మ వెళ్లి తలుపు తీసింది.

తూలుతూ కృష్ణ లోపలికి వచ్చాడు.

"వాడు...మా ఆఫీసరు...వెధవ...ఈ ఆఫీసరు వెధవలంతా అంతే... సందు దొరికితే...రిమార్కు... ఏదో... తప్పొచ్చిందని వెధవ... డిస్మిస్ చేసేశాడు...నన్నే...కృష్ణని...చూస్కో ఈవాళ...వాణ్ని...ఖూనీ చేసిగానీ...నిద్రపోను..."

జానకమ్మకి గుండె దడపుట్టింది.

కృష్ణ జానకమ్మని చూడలేదు గబగబ శాంత దగ్గరకి వచ్చాడు. చెయ్యి చేసుకొంటాడనే భయంకొద్దీ జానకమ్మ అతని కడ్డంగా వచ్చింది. కృష్ణ మనుష్యుల్ని అనవాలు పట్టేస్థితిలో లేడు. జానకమ్మని తల్లి అనుకొన్నాడు.

"మళ్లా...వొచ్చావ్...ఎందుకు... ఇదేనా రక్షిస్తా?..." అని శాంతకేసి చెయ్యి చూపుతూ "ఏయ్...ఇలారా...రా యిలా"

ఇంకా శాంత కదలకపోవడంతో తూలుతూ ఆమె మీదికి రాపోయాడు. జానకమ్మ భయంతో అతని ఎదురుగా వచ్చింది.

"ఏమిటీ వేషాలు? ఎవరనుకొంటున్నావ్-సరిగ్గా కళ్లుపెట్టి చూడు"

"చూసే...దేమిటి-అడ్డు తప్పుకో" అంటూ కృష్ణ జానకమ్మని తోసేశాడు.

శాంత జడిసి తల్లిని ఎత్తబోయింది. కాని కృష్ణ ఆమె జడ పట్టుకొని ముఖంమీద శక్తి కొద్దీ కొట్టాడు. శాంతగూడ ఆ పక్కకి ఒరిగిపోయింది. ఉక్రోషంతో తిరిగి శాంతని కొట్టాలని ముందుకు వంగడం, తల మీద పెద్ద దెబ్బ ఆగస్మాత్తుగా పడడం, దాన్ని తట్టుకోలేక అంత నిషాలోను 'అమ్మా' అని కిందపడి పోవడం ఒక్కసారిగా జరిగాయి.

బెగిలిపోయి భయంతో పాలికేకలు పెట్టిస్తున్న రాము కృష్ణని తలమీద కొట్టిన వ్యక్తిని చూసి "నాన్నా" అంటూ అతని నడుముని గట్టిగా చుట్టేశాడు.

ఈ కేకలు విని యిరుగు పొరుగుల వాళ్లంతా గుమిగూడిపోయారు. తలో విధంగానూ కృష్ణని ఆడిపోసుకొంటు

(22-వ పేజీ చూడండి)

ఏడుకొండలవాడా!

"ఏం నాయనా – దాంతో వారం రోజులనుంచీ చెప్తున్నాను, వినకండా వుంది. రేపు శనివారం మంచిది" అంది పులుసు వడ్డిస్తూ అమ్మ.

"దేనికండీ?" అన్నారు ఆయన.

"దేని కేమిటోయ్ – ఏదో ఏడుకొండల వాణ్ణి దర్శించుకుని, ఆ మొక్కు కాస్తా తీర్చుకుని వచ్చామా, నాకు మనశ్శాంతిగా వుంటుంది" అంది అమ్మ.

"మూశా రా – రోజూ మీ చెవులో వెంకటరమణున్ని గురించి నూరిపోస్తున్నా – నా మాట వినిపించుకోరు. పైగా అమ్మ నేను చెప్పలేదని నెపం వేస్తుంది" అన్నాను వారివంక తిరిగి.

"నువ్వు చెప్పలేదని అన్నానా?" అన్నారు.

"నే చెబితే యేం – అది చెపితే యేం – ఎవరు చెపితే ఏముంది గాని ఆదివారం నీకెల్లాగా శెలవరోజు; ఒక్క శనివారం నాకోసం కాస్త శెలవుబెట్టు నాయనా. ఆరేళ్ళ క్రితం మొక్కుకున్నాను. ఆ ఏడు కొండలవాడి ధర్మమా అని మళ్ళీ నలుగుర్లో పడ్డావు."

"శెలవ దొరుకుతుందో లేదోనండి" –

"ఆ మాట అంటావని, శని ఆదివారాలు కలిసివచ్చేట్టు ప్రయాణం పెట్టుకున్నాము. పూర్వయాత్ర వాళ్ళందరూ దిగితే, నేను స్టేషనులో వుండిపోయాను, స్వామి కొండ ఎక్కలేదు; మీ యిద్దర్నీ తీసుకుని ఎక్కుతానని మొక్కుకున్నానాయెను. ఏదో వాడి దయ. నువ్వు మళ్ళీ మామూలు మనిషిలా రెండు కాళ్ళమీద నడుస్తున్నావ్. అంతే చాలు."

"ఇప్పు డెందుకులెండి యింకోసారి చూసుకుందాం."

"నువ్వు అల్లా అంటే ఎలా బాబూ – తిరుపతికొండ ఎక్కి స్వామి మొక్కుబళ్లు తీర్చింతరువాత, నేను గంగ సంతర్పణా, కాలభైరవుడి సంతర్పణా చేసుకోవాలి. మా బాబువి కదూ, యీ వొక్కసారికి నా మాట వినవోయ్. నాతో యాత్రల కెళ్లిన వాళ్లు అన్ని సంతర్పణలూ ముగించుకున్నారు. కాస్త శెలవుబెట్టు నాయనా."

"ఈ నెలలో నాకు డబ్బు సద్దుపాటు కాదండీ, వచ్చే నెలలో వెళ్దాం."

"అల్లా కాదోయ్. నీ కాలికి దెబ్బ దిగిలి పక్కమీద వున్నప్పుడు, నీ కాలు సరి అయితే బంగారు కాలు స్వామికి, మీ యిద్దర్నీ తీసుకెళ్లి, అర్పించుకుంటానని మొక్కుకున్నాను. ఈ ప్రయాణానికి అయే డబ్బుగురించి నువ్వు జోక్యం కలిగించుకోకూడదు. ఎల్లాగో అల్లాగు ఎల్లుండికి ప్రయాణం అయేట్టు చూడు..."

"చూద్దాం లెండి."

"చూద్దాం అంటే ఎల్లా? ఏదో పెద్దదాన్ని నా కోర్కె కాస్త చెల్లించవోయ్—"

"ఏవే అమ్మా – నాకు మాంగాయిమాల చేయించకపోతే నేను తిరపతి రాను. మీ అల్లుణ్ణి మంచిమాట ఆడుతున్నావు గాని నా సంగతి కూడా ఆలోచించు." అన్నాను పెరుగూ అన్నం కలుపుతూ.



"ఏవిటి సుందరీ, చంటిపిల్లలా అవెడని అలా వేపుకుతింటావ్" అన్నారు కేక లేస్తున్నట్టు.

"పోనీలే నాయనా - అదిమటుకు ఎవ రిని అడుగుతుంది."

"అదికాదండీ..."

"కాదండీ లేదు -అవునండీ లేదు. మీకు బంగారపుకాలు చేయించేందుకు డబ్బుంది కాని, నాకు మాంగాయిమాలకొనేందుకు డబ్బు లేదట. అవున్లే."

"వూ - కానీ కలకంఠికంటె కన్నీరు"

"ఛీ పొండి-" అని అన్నందగ్గిరనుంచి లేస్తున్న నన్ను చూసి అమ్మ : "అదేమిటే పెరుగు వదిలేశావ్ - నీకు మామిడిపిండెల మాల తిరపతినుంచి రాంగానే కొంటాగా- ఆ కాస్త అన్నం తినవే." అంది.

"ఏవి చిరునవ్వులూ, దరహాసచంద్రికలూ" అన్నారు చిలిపిగా.



నేను మాట్లాడలేదు.

* * *

తమలపాకుల చిలకలూ, వక్కపొడి చేతుల్లో పెడుతుంటే "అయితే అమ్మగారి మాటలో నాకూడా కొంతభాగంవుంది కదూ." అన్నారు కొన బుగ్గల్ని వేళ్ళతో తాకుతూ.

"మీకు బంగారుకాలు చేయించడం లేమా. అందులో కాలు పొడగరి వారాయెను. మామూలువాళ్లకంటె రెండు కేట్ల బంగారం కావాలి తెలుసా?"

"కాళ్లు చేయించినా, తులాభారం వేయించినా బీబినాంచారమ్మ యింటాయనకేగా సదరుబంగారం చెందడం. కాస్త కమీషనన్నా యివ్వరాయెను నాకు..."

"అమ్మాయ్ యిల్లారా" అన్న అమ్మ కేకతో లోపలికి వెళ్లి, మళ్ళీ హాలులోకి వచ్చాను. వారి జేబులో నూరురూపాయల నోటు పెడ్తూ "ఎల్లుండికి టికట్లూ అవ్వీ తెండి"అన్నాను.

"చిత్రం. యీ భృత్యుడి కోర్కె."

"మాద్దాం!"

"మాద్దాం అంటే వల్లగాదు. మీఅమ్మ యిచ్చేమాట, నువ్వూ వంగనా మాల వాడూ పంచుకు కూచుంటే - మరి యీ భిక్షుడిమాటో..."

"ఏం - మీకు మోటరుసైకిలు కొనక పోతే ఏడుకొండలూ ఎక్కరా? సరాసరి కొండమీదకు కార్లున్నాయండి."

"రానని అంటంలేదు. కూచో పెట్టి బంగారుతోడుగు తొడుగుతానంటే వద్దంటానా - మహారాజులా వస్తాను. పోనీ తులాభారం వేయమను. పూర్వం సత్యభామవేసిందట. యీ కలికాలంలో ఆగాఖాన్కే అలాంటిఅదృష్టం పట్టింది. నన్నుగూడా రూపాయలతో తూస్తే అభ్యంతరంలేదు."

"పోదురూ-మీహాస్యాలూమీరూనూ?"

"వెళ్తున్నా కాస్తపీడి కోర్కె మీ అమ్మ దగ్గిరకు హంససందేశంలా తీసుకెళ్లడం మర్చిపోకూ." అన్నారు గాలిలోకి ముద్దు విసురుతూ.

... ...

ఆరాత్రి భోంచేస్తూంటే - అమ్మతో "మీరేదో బంగారుకాలు అని అంటున్నారు. తలకిమించిన ఖర్చవుతుందేమో-" అన్నారు ఆయన.

"అదేమిటోయ్ అల్లా అంటావు. స్వామికి మొక్కుగున్నతర్వాత డబ్బు కోసం ఆలోచిస్తామా. అపరాధం నాయనా-"అంది అమ్మ లెంపలు వేసుకుంటూ.



"అయితే కొాలు ఇక్కడే చేయించి తీసుకెళ్తారా?"

"అక్కర్లేదు. అక్కడే అమ్ముతారు"

"మరి సైజో..."

"అన్ని సైజులూ అక్కడే అమ్ముతారు"

"యిల్లా ఎంతబంగారం దోచుకొంటున్నారో - అందుకే గవర్నమెంటు దేవస్థానాన్ని వశం చేసుకున్నారు."

"మానాయన కాదూ, పొరపాటుమాటలనియ్యకు. నువ్వొచ్చిరైలులో కూచోటమే మిగతా వన్నీ నేను సర్దుకుంటాను. టికట్లు తెచ్చావా."

"ఆ-శనివారం పొద్దుట ఎక్స్‌ప్రెస్‌కి తెచ్చాను."

"సరే బాబూ. స్వామిని దర్శించుకొచ్చానా - నా మనస్సు తేలిక అవుతుంది." అంది పెరుగు వడ్డిస్తూ అమ్మ.

* * *

"ఇంకా అయిదు నిమిషాలే టైముంది. మీరు ముందు ఎక్కండి. నేను సామాను సర్దిస్తాను." అంటూ నన్నూ అమ్మనీ కంపార్టుమెంటువద్ద వదలి, కూలీవద్దకు గబగబా నడిచారు.

కంపార్టుమెంటులో - ఒక పక్క సీటులో భార్యాభర్త, నలుగురు పిల్లలూ కూచున్నారు. ఎదురుగా సీట్లో యిద్దరు మొగవాళ్లు పేపర్లో తలలు దూర్చుకుని కూచున్నారు. కూచునేందుకు స్థలంకోసం యిటూ, అటూ చూసి తలుపుదగ్గరే నిల్చుండిపోయాము. కూలికి డబ్బిచ్చి తలుపు మూసి నాలుగు మూలలా పరకాయించి చూశారు వారు. రైలు కదిలింది.

భార్యాభర్తల్లో, భర్త లేచి యిద్దరి పిల్లల్ని తీసుకుని ఎదరు సీట్లో కూచుని: "రాండి – అమ్మ – రాండి. ఆండవాళ్లు, నిల్చుకోకండి - రాండి. ఆతట్టు కూచుకోండి" అన్నాడు బంగారపు పళ్లు బయట పెడుతూ. కూచున్నాము.

వారు చుట్టూ నిస్సహాయంగా చూసి తలుపుకు జారబడి నిల్చుని బిడ్డి విప్పారు.

ఎదుటి బంగారుపళ్లాయన, "పడుచువాడివిదానె – కొంచెం నేరం నిల్చుకోమీ - యిందఆసామిలు తిరువళ్లూరు పూడుస్తారు. అంతదాకా నిల్చుకోమీ" అన్నాడు పక్కన పేపర్లో తలదాచుకున్న వాళ్లను చూపించి.

మావారు కోపంగా తలెత్తారు. స్నేహార్ద్రమయిన ఆ నవ్వూ, అమాయకంగా చూసే ఆకళ్ళనీ చూసి - "ఫరవాలేదు లెండి" అని మళ్ళీ బిడ్డిలో పడ్డారు.

ముందువసారా, వెనకి పెద్దముడి, చెవలకు రవ్వల తమ్మెట్లు, చేతులకి రవ్వల వుంగరాలూ, కంటె మెడచొక్కాకి రవ్వలబొత్తాములు. ఆ బంగారు పళ్లు చూస్తున్నకొద్దీ నాకు నవ్వు ఆగిందికాదు.

అతనిభార్య చంటిపిల్లకు పాలిస్తూ ప్రపంచంతో సంబంధం లేదన్నట్టు చూస్తోంది. వంటినిండా విలువైన రవ్వల నగలూ, ఖరీదైన జరీపట్టుచీరె. వంటినిండా రకరకాలైన బంగారునగలతో పిల్లలూ, యీసంసారాన్నంతా ఆసక్తితో పరికిస్తూ కూచున్నాను. తల్లిపక్కగా పన్నెండు, పదమూడేళ్ల పిల్ల ఎక్కడో కూచునివుంది. ఒళ్లో చంటిపిల్లతో అర్థం లేకుండా చూస్తోంది తల్లి. మొగపిల్లలిద్దరూ కిటికీలోంచి పరిగెత్తే చెట్లని చూస్తూ నిల్చున్నారు.

అమ్మ పక్కనున్న ఆవిడను వుద్దేశించి "ఎక్కడిదాకా" అని ప్రశ్నించింది.

అమ్మను చూస్తే బలే కోపం వచ్చింది. ప్రయాణాల్లో పక్కవాళ్లని పలకరించడం నాగరికతాలక్షణం కాదని అమ్మకి ఎన్ని సార్లు బోధించినా వొకటే.

"ఏ వూరు వెళ్తున్నారు"—అంది అమ్మ పక్కావిడిని వుద్దేశించి మళ్ళీని.

ఆవిడ నిద్దర్లోంచి మేలుకున్నట్టు వులిక్కిపడి అమ్మవంక చూసింది.

"తిరపతిదా -పోతుండాము."అనాడు తములపాకులు, పచ్చివక్క నోట్లో వేసుకుని బంగారు పళ్లాయన.

తములపాకులు బాగా నమిలి, సీట్లోంచి లేచి కిటికీవైపుకి వెళ్లి, కిటికీలోంచి తుపుక్కన వుమ్మాడు. ఆ సీట్లోనే పేపరువెనక మొహం దాచుకున్నాయన మీద తుప్పర్లు పడ్డాయి, గాలి విసురుకు. పేపరు వెనక తలకాయ బయటకొచ్చింది. తీక్షణంగా చూసే ఆయన కళ్ళల్లోకి చూసి - చంటిపిల్లవాడిలా బంగారుపళ్ళన్నీ బయట పడేటట్టు పకపక నవ్వి:

"ఏమిటిదా చేసేది. తంబాగులేందిదా బండి నడవదు. కాతుదా అట్టావచ్చింది. చూసిరాలేదు–" అన్నాడు:

తలకాయ పేపరు వెనక్కి వెళ్లిపోయింది.

"కాతంటే ఏమిటే"అంది అమ్మ.

"కాతు - అంటే - గాలి అని అర్థం" అన్నాను.

"ఏమ్మా - పెరియమ్మా – మీరుదా ఎక్కడికి పూడుస్తరు. ఆ పె మీ బిడ్డా" అన్నాడు అమ్మవైపు తిరిగి.

"అవును,నాయనా, కూతురూ అల్లుడూ తిరపతిమొక్కుకు వెళ్తున్నాం" అంది అమ్మ.

"వో - యింకేం. మనమంతా ఒకే తావుకి పూడుస్తము. ఓయింటాపే, వింటివా ? వీరుదా మనతో తిరపతిదా వస్తాండిరి." అన్నాడు వుత్సాహంతో భార్యవైపు తిరిగి.

ఆమె స్వప్నంలోంచి లేచినట్టు కళ్లు మావైపు తిప్పి, పరకాయించి మావంక చూసి, "అట్టనా - నల్లది. యీపె మీ బిడ్డా?"

"అవునమ్మా-"

"ఏం - అమ్మా- నీకుదా బిడ్డలులేవే!" అంది నావైపు తిరిగి.

నాకు నవ్వొచ్చింది. మా అమ్మతో ఎన్నిసార్లు చెప్పినా ప్రయాణాల్లో సోది మానదు.

మళ్ళీ ఆవిడ అమ్మవైపు తిరిగి "ఏం అమ్మా, మొక్కుకుంటేదా మంచిది. బిడ్డలు కలుగుతుంది. యీ బిడ్డకు నేనుదా మొక్కుగుంటిని." అంది పెద్దపిల్లని చూపి.

పెద్దపిల్ల తెల్లగా, పల్చగా వుంది:

"ఏంచదువుతున్నావ్" అన్నాను.

"థర్డ్ ఫారమ్" అంది వుత్సాహంగా.

"అద్దామ్మా - అంద చదువు దామ్మా యింత దూరం తెచ్చింది. వద్దులే - అంద చదువు వద్దు నేవద్దు అంటే - మాట చెవినిదా వేసుకోరు. ఎళ్ళించి పోయింది. చూస్తివా?" అంది నాపక్కకి తిరిగి.

"వంట్లో బాగాలేదా?" అన్నాను తిరిగి.

"వొంట్లోదా నిండా చీకు. ఆండ కూతురికి చదువుదా ఎందుకే - అని ఎంతమూరమో చెప్పిచూస్తిని. అవరుదా యీ చదువుకు పెడ్తిరి," అంది భర్తవైపు తిరిగి.

"ఏంమ్మా - నీవుదా చెప్పు. యింద కాలంలో చదువుదా కావాలి. ఆండ బిడ్డలు బి. ఎ. పాసు చేసి వేస్తుండిరా. అందుకుదా నా బిడ్డిని స్కూలుకి పంపితిని. మా యింటాపెదా చదువు వద్దూ అంటుంది.' అన్నాడు నావైపు తిరిగి.

నా అభిప్రాయం కనుక్కోకుండానే భార్య అందుకొని "అమ్మా. యీపక్కదాని నుమీ. ఎట్టు మణికిదా పూడుస్తుంది. తిరింబి ఆరు మణికిదా వస్తుంది. కడుపుకుదా తినదే. కడుపుకి తినమని దుడ్డుదా యిస్తును; పలగారందా యిస్తును; తినదే- నీవు చెప్పమ్మా" అంది మళ్ళీ.

"బిడ్డకు చదువుమీదదా రొంబ ఆశ. మా యింటాపెదా వద్దనే వద్దు - చదువే వద్దని పిడివాదందా వేస్తుంది. బిడ్డదా స్కూలుకి పూడుస్తును అని గలాటా చేస్తుంది. నేనుదా ఏమి చేస్తును..." అన్నాడు:

"యీపెకు చదువుదా వద్దు. నల్ల పయ్యానిదా చూసి, కళ్యాణందా చేసి, కడుపుకి వేస్తేదా బాగ్గా అవుతుంది." అంది.

"నల్లపెయ్యకి యియ్యడం ఏమిటే?" అంది అమ్మ తెల్లపోయి.

"నల్లపెయ్యి కాదమ్మా. నల్ల పయ్యా అంటే మంచి కుర్రవాడని అర్థం" అన్నాను. ఈ మాటలు వింటున్న-బంగారు పళ్ళ ఆసామి "పెరియమ్మకుదా - నా తెలుంగు పట్టలేదు. మేముగూడా తెలుంగు వారందామ్మా. మేముదా నెల్లూరునుంచి వస్తిమి" అన్నాడు అమ్మతో.

"మీరు తెలుగువారా?" అంది అమ్మ నమ్మలేనట్టు.

"అవునుదా అమ్మా. మా అప్పదా తెలుంగుదా రాస్తిరి. నీంగళ తెలుంగుదా నాకు పట్టదు." అన్నాడు నవ్వుతూ.

తిరువళ్లూరు వచ్చింది. పేపరు వెనక మనుషులు దిగిపోయారు.

"దామీ. రాండిమీ. కూచుకో" అని మావారిని కూచోబెట్టి, తలుపుదగ్గర నుల్చుని, కంపార్టుమెంటులోకి ఎవరినీ రాకుండా చేశాడు బంగారు పళ్ళాయన.

రైలు కదిలింది. పొన్నుపిళ్లై (మాకు తర్వాత చెప్పాడులెండి పేరు) భార్యవైపు తిరిగి, "ఆ బిడ్డలకు తినెందుకుదా వెయ్యిమీ" అన్నాడు.

ఆవిడ వంగి పలహారాల బుట్ట పైకి తీసింది. వడలూ, పెరుగూ అన్నం, కోవా బిళ్లలూ తీసి ఆకుల్లో పెట్టి పిల్లలందరికీ యిచ్చింది. పెద్దపిల్ల వద్దంది. నావంక తిరిగి "చూస్తివా - చూస్తివామ్మా ఆటదా చేస్తుంది. కడుపుకు తిననంటుందే. నా తలరాత. చూడుమీ ముట్టనే ముట్టదు. కోపం చేస్తినా గమ్మనుంటుంది. అంతదా. తినదమ్మా—" అంటూ నాకో ఆకు అందించపోయింది. నే వద్దన్నాను.

"వో యింటాపె, నీకుదా తెలియదా. వారు అయ్యంగారుదానా. ఎట్ట తింటరూ. పళ్లు ఎత్తి యియ్యిమీ ఆ బిడ్డకు - ఆ పడుచువానికి యియ్యిమీ"—అన్నాడు పుక్కలించి నీళ్లు వుమ్మేస్తూ పిళ్లైగారు.

బత్తాయి పండ్లూ - అరటిపళ్ళూ యిచ్చిందావిడ. బత్తాయి పండు పెద్ద కూతురికి యివ్వబోతే వద్దంది.

"ఏమే పండుదా వద్దంటువే. నీకు ఏమిదా వచ్చింది. నీకు యిప్పుడుదా తెలియదే కష్టం. నీ తంబి చూడు. వాడుదా తింటాడే"— అమ్మాయి మాట్లాడకుండా కూచుంది.

. "ఈ పెకుదా రొంబ చీకయింది. ఎంతనో తొందర చేసింది. నాలుగు నాళ్లు— నాలుగు దినాలమ్మా-కంటికి తూకమే లేదు. అంత కష్టపడితిమి. ఇప్పుడుదా తినదు. ఆపెకు

నామీద కోపం. నేను స్కూలుదా వద్దని అంటిని. అందుకు రచ్చదా చేసింది. నీవుదా చెప్పమ్మా" అంది కన్నీళ్లు పెట్టుకుంటూ.

నాకు జాలేసింది.

"అప్పుడు దా సామికి దణ్ణం వేస్తిని. నిండు సొమ్మ - జుట్టు యిస్తామని దణ్ణం పెడ్తిని. ఆ సామి పైనించి అంతా దా చూస్తాడు. వాడు దా వున్నాడు. బిడ్డ సౌఖ్యందా మనకు, దుడ్డు వద్దు, చదువు వద్దు."

అప్పుడర్థమయింది ఆ అమ్మాయి కోపం. పాపం థర్డ్ ఫారమ్ చదువుతోందా, ఇప్పుడు జుట్టు తీయిస్తే అవమానంగా వుండదూ? నగలిస్తే యివ్వరాదూ - తలనీలాలు కూడా ఎందుకో ఆ దేవుడికి!

రేణిగుంట వచ్చింది. అంతా దిగాం. "ఏం సామీ-యిక్కడ మా అయ్యవారుదా వున్నారు. వారి వీటికి దాపూడుస్తాంరండి మీ - రొంబ సౌకర్యమా వుంటుంది." అన్నాడు పిళ్లైగారు మా వార్ని బలవంతం చేస్తూ.

"అబ్బే, నా స్నేహితుడికి ముందే రాశాను వస్తానని. వాళ్ళు వంటా అన్నీ చేసుకునీ కూచునుంటారు" అన్నారు వారు.

"సరిదామ్మ, పెరియమ్మా, సామివద్ద కలుస్తాము. ఏమంటావు బిడ్డా" అన్నాడు నావంక తిరిగి.

వాళ్లు వెళ్ళిపోయాక మావారు "మళ్ళీ మనిషికనపడ్డాడా ఏంజేస్తానో నాకే తెలియదు" అన్నారు పళ్ళుకొరుకుతూ.

"మంచివాడు" అన్నాను.

* * *

"కాళ్లు ఎక్కడ దొరుకుతాయి? షో కేసుల్లో లేవేం?" అన్నారు ఆ సాయంత్రం దిగువతిరపతిలో తిరుగుతుంటే మావారు.

"కొండ ఎక్కేముందు కొందాంలే, నాయనా" అంది అమ్మ.

మొర్నాడు పదిరూపాయలెట్టి, అమ్మ బంగారు కాలు కొంటూంటే, ఆయన వెలాతెలా పోవడం చూసి నాకు నవ్వాగింది కాదు.

నావైపు తిరిగి: "కాలంటే ఏపాతిక ఖుషైకాసులో వుంటుందనుకున్నా. దేవుడి దగ్గరకూడా సూక్ష్మంలో తేల్చేపద్ధతులున్నాయన్న మాట." అన్నారు వెక్కిరింపుగా.

అమ్మ ఆ మాటలు విని "బంగారు కాలంటే మనం యివ్వగలం అనుకో. మరి బీదా బిక్కీ మాటో? అందుకని ఆ ఏడుకొండలవాడే యీ ఏర్పాటుచేశాడు" అంది చిరునవ్వుతో.

వారు నావైపుతిరిగి "నాకు ముందుచెప్పలేదేం" అన్నారు.

"నన్ను ముందు అడిగారా?"

"అవును నీకుమల్లే తిరాలాడి రాలేదుగా నేను" అన్నారు రూక్షణంగా.

ఆతరవాత మావారు పుసరుకోనేట్లో మునగనంటే, మునగనన్నారు. దేవుడి దర్శనానికి క్యూలో నుల్చోనన్నారు. అమ్మ స్పెషల్ అర్చన చేయించింది. అందువల్ల దేవుడి దర్శనం అయింది.

కొండ దిగినా మా ఆయనకి చిరుకోపం తగ్గలేదు. మధ్యాహ్నం భోజనం అయాక: "నాయనా నా కోర్కె తీర్చావు. యిన్నాళ్ళకి స్వామిదర్శనం అయింది. అమ్మాయి చేతి కిచ్చాను. మొన్న అదేదో సైకిలు కొనుక్కుంటానని అన్నావుటగా. ముందర అయిదు వందలు కట్టు. నేను పొలాల వూరెళ్లి మిగతా పైకం పంపుతాను" అంది అమ్మ.

వారి మొఖం విప్పారింది. తిరుగ ప్రయాణంలో పిళ్లైగారున్నా మావారికి అభ్యంతరం వుండకపోయెది! ★

"చేసినందుకు"

(11-వ పేజీ తరువాయి)

శార: పదిమంది స్నేహితులు వాళ్లు వచ్చిపోయే కొంప. సరిగ్గా వాళ్లు వచ్చిన సమయం చూసి మొదలుపెట్టిందంటే అసహ్యంగా వుంటుంది. ఇదేం మన స్వంత ఇల్లా? అద్దెకొంప అద్దెకొంపే. కాబట్టి నాలుగు రూపాయిలు అద్దె ఎక్కువైనా సరే మంచిభాగం చూడండి. హాయిగా వుండొచ్చు.

మాధ: పైకి డబాయిస్తున్నాగాని, ఇల్లు దొరగ్గానే ఖాళీచేద్దామని నాకూ వుంది. ఈగోలతో ఎవరుండగలరు? కాని ఇల్లు దొరకడం మాత్రం మహాకష్టంగా వుంది.

*   *   *

సుభద్రమ్మ: పిన్నిగారూ!

వెంక: ఎవరు? సుభద్రమ్మా! వస్తున్నా...ఏమిటి విశేషాలు. ఏదో పని మీద వచ్చినట్లున్నావు?

సుభ: విశేషా లేమున్నాయి. మిమ్మల్ని చూచి మీచుట్టాలున్నారో వెళ్లారో కనుక్కుందామని వచ్చా.

వెంక: నిన్న సాయంకాలంతో అంతా వెళ్లినట్టే. మీ తమ్ముడీ వూళ్ళోనే వుంటున్నాడా?

సుభ: ఇక్కడే వుంటున్నాడండి. ఈ వూరొచ్చి మీ ఇంటికి వెళ్లిరమ్మని మరీ మరీ చెప్పాడు. ఇన్నాళ్లనించీ మామూడో తమ్ముడు బావమరిదిగారింట్లో కాలంగడుపుకుంటున్నాంగదూ-ఆయన భార్య పురిటికేమో వెళ్లుతుందట. ఆవిడ వెళ్లగానే ఆయన క్యాంపుకి వెడతాడుట. రేపు లేదు ఎల్లుండే ప్రయాణం నిశ్చయించారు.

వెంక: మంచిదే. ఒంటరి వాళ్లు గావును. ఆవిడని పుట్టింటికి పంపుతున్నాడు.

సుభ: ఒంటరివాళ్లే. అయినా ఆయన ఎప్పుడూ వూళ్లోనే వుండరు. మాసామాను సర్దమని మావారు రాత్రే చెప్పారు.

వెంక: వాళ్లు వెడితే మీరు సామాను సర్దుకోవటమెందుకు?

సుభ: వాళ్లఇల్లు వాళ్లు తాళంపెట్టుకుని వెడతారుట. ఆవిడ ఇప్పట్లో రాదు.

వెంక: ఇంకేం ఇల్లంతా ఖాళీ.

సుభ: వాళ్లు తాళం వేసుకుని వెళతారుట. మళ్లీరాగానే ఇల్లు దొరకదని వాళ్లకిందే వుంచుకుంటారు. ఆయన వస్తూ పోతూనే వుంటాడు.

వెంక: మరి ఇంట్లో వుంటున్న మీరు అర్ధాంతరంగా ఇప్పుడు ఎక్కడికి వెళ్లుతారనుకున్నాడా పెద్దమనిషి?

సుభ: అదివరకెక్కడినించి వొచ్చామో అక్కడికే వెళతాము. మీ ఇంట్లో పెళ్లి గనక నాల్గురోజులు వుండేందుకు తను ఇబ్బందిపడైనా మాకు ఇచ్చాడుగాని, ఖాయంగా వుంటామంటే ఇచ్చేవాడా? వాళ్ల ఇల్లు మనకి ఖాయమా?

వెంక: ప్రస్తుతం కాపురమున్న ఇల్లే ఖాయం కాకపోతే - ఏనాడో ఖాళీ చేసేసిన మా ఇల్లా మీకు ఖాయం?

సుభ: మీ ఇంట్లో పెళ్లి గనుక ఖాళీచేసి ఇచ్చాం గాని సాంతం ఖాళీ చేశామా? రేపు మంచిదిట. మా వాడిని కూడా వెళ్ళి సామాను, పిల్లని, పెళ్ళాన్ని తీసుకు రమ్మని చెప్పనా?

వెంక: పిల్లికూనని గూడా తెచ్చుకోమంటావా? తనకి దూర కంతలేదు - మెడకో డోలన్నాడుట. నీకు వుండేందుకు ఖాళీ లేదు - మీ తమ్ముడిని సామానుకోసం పంపాలంటున్నావు. ఇద్దరికీ కలిపి ఎక్కడన్నా ఇల్లు మాట్లాడుకోండి. మా ఇల్లు రెండు భాగాలూ నిన్ననే ఇచ్చేశాను. రేపు వచ్చి ప్రవేశిస్తారు.

సుభ: అదేమిటి! మేం ఖాళీ చెయ్యక ముందే ఎట్లా ఇచ్చారు? ఎందుకిచ్చారు?

వెంక: ఎందుకా? అద్దె ఎక్కువిస్తానన్నారు. ఇచ్చేశాను.

సుభ: మా వాడూ ఎక్కువే ఇస్తానన్నాడుగా?

వెంక: మరి మీరు ఖాళీచేసిన భాగం మాట?

సుభ: మేం ఖాళీ చెయ్యందే. మీకిబ్బంది అవుతుందని నాల్గు రోజులు మీకు ఇచ్చాము. అటువంటప్పుడు మీ రెలా ఇచ్చారు? ఆ వచ్చే ఆయనెలా వస్తానన్నాడు?

వెంక: మాధవరావు ఖాళీ చెయ్యక ముందే మీ తమ్ముడినెలా ఆ భాగంలో ప్రవేశపెట్టిస్తానన్నావు?

సుభ: అది వేరే విషయం. నేను చెపితే వింటారు గనక వాళ్లని వెళ్ళగొట్టి మావాడికిమ్మన్నాను.

వెంక: నేను చెపితే నువ్వూ వింటావు గనక, ఒకవేళ వినకపోయినా, నువ్వూ, నీ మొగుడూ చేయగలిగిందేమీ లేదు గనక నిన్ను గూడా వెళగొట్టి రెండూ ఇంకొకళ్లకిస్తే అద్దె పెరుగుతుందనుకున్నాను. మాధవరావుతో ఆనాడు చెప్పాను. నీతో ఈనాడు చెప్పతున్నాను.

సుభ: ఇంతకీ మమ్మల్ని ఎప్పుడు ప్రవేశించమంటారో చెప్పండి వేళాకోళాలు మాని.

వెంక: వేళాకోళానికి మనమేం చుట్టాలమా? మా ఇల్లు రెండు భాగాలూ ఇంకొకళ్ళకిచ్చేశాను. అడ్వాన్సు కూడా పుచ్చుకున్నాను. మా ఇంట్లో ఖాళీ లేదు.

సుభ: ఎంత నాటక మాడావమ్మా?

వెంక: కొంతదూరం నువ్వు దగ్గిరవుండి ఆడించావు. ఆ పైన స్వంతంగా నేనే ఆడాను. ఇందులో ఆశ్చర్యమేముంది? ★

అగుపించని అంకుశాలు

(15-వ పేజీ తరువాయి)

న్నారు. 'ఎంతయినా యిదా మనిష చేసే పాడు చెయ్యడం? కట్టుకొన్న పెళ్లాన్ని, రోజూ తాగొచ్చి పులుసులోకి దుమ్ములేకుండా బాదుతాడా? ఛీ!' అంటూ తిట్టారు గూడా.

సమయానికి కాంతారావుగారు గాని రాకపోయినట్టయితే ఏమయ్యేదో! కూతురు రాసిన ఉత్తరాన్ని చూసుకొని ఆయన భార్యని పంపించారు. తను సెలవుదొరక్క విధిగా వుండిపోవలసి వచ్చింది. కాని వాళ్ళనిలా బండెక్కించి యింటికి వచ్చేసరికి కృష్ణ పొరుగింటి పెద్దమనిషాకాయన ఇక్కడ పరిస్థితుల నన్నిటినీ వివరంగా ఉత్తరం రాసి 'మీరు గాని త్వరగా మేల్కొనకపోతే మీ పిల్ల మీకు దక్కదు' అని హెచ్చరించారు. ఆ ఉత్తరం తీరు కాంతారావుగారికి అర్థం కాలేదు. చదివిందే మూడు నాలుగు సార్లు చదువుకొన్నారు. చివరికి ఏమనుకొన్నారో అప్పటికప్పుడు స్కూల్‌కి వెళ్ళి శలవు తీసుకొని మధ్యాహ్నం బండిలో బయలుదేరి వచ్చేశారు.

ఇక్కడికి వచ్చేసరికి యిదీ పరిస్థితి!

కృష్ణ ఈ విధంగా తయారవుతాడని కలలోనైనా వూహించలేదు. తల్లిదండ్రుల మీద గూడ చెయ్యి చేసుకొని వాళ్ళని యింటినుంచి వెళ్ళగొట్టినవాడు, యికమీదనైనా కళ్లువిప్పి తన కూతుర్ని సుఖపెడతాడనే నమ్మిక తనకెలా కలుగుతుంది? కూతురు వేపు చూశాడు. ఆ అమాయక ముఖాన్ని చూస్తుంటేఅంత జాలి వేస్తుందే, వెధవకి చేతికొచ్చినట్టు చావు దెబ్బలు కొట్టడానికి చేతులెలా వస్తున్నాయో. ఇక శాంతని అక్కడే ఆ నరకంలో వొదిలేస్తే తనకి దక్కదనుకొన్నారు. తనతోబాటు కూతుర్ని తీసుకపోతే వెధవకి ప్రపంచంలో బ్రతకడమంటె ఏవిటో అర్థమై చచ్చినట్టు కాళ్లదగ్గరికొస్తాడు.

ఆ స్థితిలో ఆయనకి యుక్తాయుక్తాలు తెలియలేదు. కూతుర్ని వెంట బెట్టుకొని తిరుగు బండిలో కాకినాడ వచ్చేశారు.

శాంత కాకినాడ వచ్చిన రెండు రోజులకి గాని జ్వరం తగ్గలేదు. కాస్త తేరుకొని యిటూ అటూ చూసేసరికి ఆ వాతావరణమంతా కొత్తగా వున్నట్టు కనిపించింది. ఆ వచ్చేగాలి కృష్ణ మీదది కాదు-ప్రశాంత సముద్రంమీదనించి! ఈమార్పునే తను కోరుకొంది. ఈ మార్పుకోసమే అంత చిన్న ఉత్తరం తండ్రికి అస్పష్టంగా రాసింది. తిరిగి ఈ సౌఖ్యాన్ని పొందాలనే కాంక్షతో నే వ్యంగ్యార్థాన్ని ఆ చిన్న వాక్యంలో సృష్టించింది.

లేచి పరుపు మీద కూచొంది. గోడల మీది బొమ్మలు, ఇంట్లో కుర్చీలు బల్లలు, తన చేత్తో చిన్నతనంలో అల్లిన అల్లికలు, యిరుగు పొరుగుల వాళ్ళ మాటలు-అన్నీ తిరిగి తనని ఐదేళ్ల వెనక్కి తీసుకపోతున్నాయి. చంపలకి చేతులు ఆన్చుకొని వాటిల్లోగల సామాన్య సౌందర్యాన్ని వూహించుకొంటూ పరవశమైపోతోంది.

మర్నాడు శాంత లేచి తిరగ గలిగింది. ఎప్పుడూ లేని ఉత్సాహం ఆమెలో వెల్లివిరిసింది. జీవితమంతా ఎప్పుడూ యింత హాయిగా వుంటె విరక్తి అనేది మనుషులకి ఎందుకు పుడుతుంది? ఇలాంటి ఆనందాన్ని తను ఎప్పుడు అనుభవించగలిగింది? జీవితంలో కొన్ని దినాలే అలాంటివి రుచి చూడగలిగింది. పెళ్లయిన కొత్తలో, ఆయన్ని చూస్తూ కూచున్నపుడు, ఆయన తనతో మాటాడుతున్నపుడు హాస్యానికి తనని ఏడిపించేటప్పుడు మొదటి పిల్లాడు పుట్టినప్పుడు, వాడిని ముద్దాడుతున్నపుడు వాడి నత్తి మాటల్ని వింటున్నపుడు. కాని వాడు పోయాడు-అప్పటినించి యింత వరకు తను అలాంటి ఆనందాన్ని అనుభవించలేదు. అప్పటి తన జీవితం జ్ఞాపకానికి వచ్చినపుడు శరీరం ఒక్కసారిగా జలదరించింది.

సాయంకాలం డాబామీద కూచొని రాముతో మాటాడుతోంది. ఆ మాటల్లో తనకి తెలీకండానే ఒక విషయం గురించి పదేపదే ప్రస్తావించ మొదలు పెట్టింది. ఏ వ్యక్తినైతే యింత వరకూ అత్త మామలు, తన తల్లిదండ్రులు, ఇరుగు పొరుగు వాళ్ళు, ప్రజలు చివరికి తను గూడ అసహ్యించుకొంటూ వున్నారో ఆ వ్యక్తే తనకి తెలీకండా తన మనస్సులో ప్రవేశించి తనని ఎందుకో పురికొల్పుతున్నాడు.

"బావ మంచివాడేనా రామూ?" అంది అప్రయత్నంగా. అన్న తర్వాత శరీరం ఒక్కసారిగా గగుర్పొడిచి చల్లబడిపోయింది.

"ఊహుం. బావ తాగుబోతు." అన్నాడు రాము ఆ నాటి సంఘటనని జ్ఞప్తికి తెచ్చుకొంటూ.

శాంత కంపించింది. తమ్ముడు కేసి చూసింది. వాడికేం తెలుసు బావ మంచివాడో కాదో! ఆ వాళ తాగొచ్చి యిల్లుని నానా పాడూ చేయడం వల్లే వాడి పసి హృదయంలో 'బావ తాగుబోతు. మంచివాడు కాడు' అనే అభిప్రాయం ఏర్పడిపోయింది. పసివాడు వీడే అలా అంటున్నపుడు ప్రజలు ఆయన్ని దూషించడంలో తప్పేముంది?

కాని శాంతకి ఎందుకో భయం కలిగింది. ప్రజలంతా ఏకమై తన భర్తని ఆడిపోసుకొంటున్నట్టు, తాగుబోతని తమ మధ్యకి చేరనివ్వకండా దూరంగా గెంటినట్టు, దిక్కులేక అతను ఈ పంచా ఆ పంచా పట్టుకొని తిరుగుతున్నట్టు కళ్ల ముందు కనిపించింది. కెవ్వున కేక వేసింది. కాని అది గొంతుక కిందే అణగారిపోయింది. అవును అన్నీ తెలిసి, అతని కష్టసుఖాలు పంచుకొనే తనే ఈవిధంగా విడిచివచ్చేస్తే యిక ఆయన్ని ఆదరించే దయామయులెవరుంటారు? ఎవరు చేరదీస్తారు? ఎవరు స్నానానికి నీళ్లు పెడతారు? ఎవరు ఆప్యాయంగా పిలచి భోజనం పెడతారు? ఎవరు పక్కలు వేస్తారు? తను యింత కఠినాత్మురాలేం! తనలో మాతృహృదయం, మాతృమమత చచ్చిపోయిందా? తన భర్తని తను చేజేతులా హింసిస్తూ-ఛీ! యింకా తను ఆ భార్యాస్థానానికి అర్హురాలా? భర్తలేని తన జీవితం ఎంత పుట్టిల్లైతే మాత్రం సుఖంగా వుంటుందా?...

అంత్యస్థితి సమీపించింది. కళ్లనించి నీళ్లు కిందికి ఝుల్లు రాలే సమయం-కాని వీధిలో కారు హారన్ వినిపించి అగస్మాత్తుగా లేచి కిందికి చూసింది.

కారులోంచి దిగిన వ్యక్తిని ఆనవాలు కట్టింది. రమణరావు! ఎందుకొచ్చినట్టు? తన భర్త గురించి ఏమైనా చెప్తాడా? ఎక్కడనించి వచ్చాడు?...గబగబ కిందికి దిగింది.

కారు దిగి లోపలికి వచ్చిన రమణరావు పేపరు చదువుతున్న కాంతారావుకి నమస్కారం చేశాడు. కాంతారావుగారు పేపరుదించి ఆ మనిషిని పరీక్షగా చూసి:

"ఎవరు?...ఆర్...నువ్వా రమణరావ్. రారా..ఇలా కూచో" అంటూ కుర్చీ చూపించి:

"ఏమిటి విశేషాలు? చాలా మారిపోయావ్! యిప్పుడేం చేస్తున్నట్టు?" అన్నారు.

"ప్రస్తుతానికి ఒక చిన్న మిల్లు నడిపిస్తున్నానులెండి..." ఈ సమాధానం యిక ముందుకు చెప్పడానికి మనస్కరించలేదు. ఐనా మాష్టరుగారుకదా తన మిల్లు గురించి టూకీగా చెప్పాడు.

అంతా విని "ఐతే యిప్పుడు ఎక్కడ నించి రావడం?" అన్నారు కాంతారావుగారు.

"విజయవాడ మన కృష్ణ దగ్గర నించే వస్తున్నాను లెండి"

"కృష్ణ ఎవరు?"

"మీ అల్లుడు, నాకు స్నేహితుడూను. వాడి మనస్తత్వం మీకంటె నాకు బాగా తెలుసు. మీరు మొన్న విజయవాడ వచ్చినట్టు తెలిసింది. నేను ఈ పనుల్లో చిక్కుకొని కృష్ణ సంగతులు అంతగా తెలుసుకోవడంలేదు. నిన్న నేను విజయవాడ వెళ్ళాను..."

అర్థోక్తిలో కాంతారావు గారు అందుకొన్నారు: "ఐతే అంతా తెలుసుకొన్నావన్నమాట"

"అంతా తెలుసుకోవడమే కాదు, వాడొక పనిచేసి అందరికీ తలవంపులు తెచ్చిపెట్టాడని గూడ తెలుసుకొన్నాను."

"అంటె?"

"అంటె: తప్పతాగి తిరుగుతుంటె పోలీసులు పట్టుకొని జైల్లో పెట్టారన్నమాట!" కాంతారావుగారు వెనక్కి తగ్గారు. కాని మరుక్షణంలోనే ఇదేం పట్టించుకోనట్టు నవ్వి "మంచి పని జరిగింది. ఇప్పుడు తెలిసొస్తుందిలే" అన్నారు. రమణరావు ఆశ్చర్యంగా ఆయనకేసి చూశాడు.

"ఆ తలవంపు మీకు గూడ కలుగుతుందని వూహించారా?"

"నాకెందుకు? వాడు నా కొడుకనా?"

"కాదు అల్లుడని. పోనివ్వండి దానికేం మీరు ఏదో కోపంలో ఆమాట అని వుండొచ్చు. మీ చేజేతులా శాంతగారి జీవితాన్ని నరకప్రాయం చేస్తారంటే నమ్మలేను. కాని ఆలోచించండి: వాడు పెరిగి తిరిగిన వూళ్లోనే అలాంటి తలవంపులైన శిక్ష అనుభవిస్తున్నాడంటె ఆ 'పేరు' ఎవరికొస్తుంది? మీరు కంగారు పడనవసరం లేదు లెండి... నేను విడిపించుకొన్నాను-నా స్నేహితుడు గాబట్టి, తర్వాత అంతా విన్నాననుకోండి. కాని వాడు యిప్పుడు నిజంగా ఎంత పశ్చాత్తాప్పడుతున్నాడంటె, శాంతగారు నన్ను చూడటానికి నిరాకరిస్తే తక్షణం ఎక్కడికో పారిపోవాలనే నిశ్చయానికి వచ్చాడు." అని క్షణమాగి అన్నాడు:

"వాడు చచ్చిపోతాడనుకోండి. వాడి తల్లిదండ్రులు ఏడుస్తారు; ఎందుకు? కనుకొన్నారు గాబట్టి. కాని అది ఒకరి జీవితాన్నే పూర్తిగా నాశనం చేసేస్తుందని మీరు వూహించారా?'

కాంతారావుగారు బిత్తర చూపుల్ని ద్వారం వెనుక నిలబడి నిశ్శబ్దంగా రమణరావు మాటల్ని వింటున్న రెండు జీవుల కేసి సారించారు.

"మాష్టారూ! అన్నీ తెలిసిన మీరు గూడ ఈ విషయాన్ని సునిశితంగా విమర్శించుకోకుండా తొందర పడినందుకు నేను చాలా విచారిస్తున్నాను.

"మొట్టమొదట్లో అతను ఎంత సరదాగా శాంతగారితో మాటాడేవాడో ఆమెనే అడిగితే తెలుస్తుంది. నేనొకసారి వాడింటికి వెళ్తే 'డబ్బులేక కాఫీ అలవాట్లు మానుకొన్నాం రా' అని యధార్థ విషయాన్ని నవ్వుతూ నాతో చెప్పేశాడు. వాడి మనస్సు ఎంత నిష్కల్మషమైంది గాకపోతే అంత ధైర్యంగా ఉన్న విషయాన్ని చెప్పగలడు?

"కాని ఆర్థికంగా వాడు బీదవాడు. ఇంట్లో సహజంగా ఎంత అడకువగా తిరిగితేనేం, భార్యని ఎంత ప్రేమిస్తేనేం-ఆ ఒక్క స్వల్పజీతంవల్ల పిచ్చివాడై పోయాడు. చాలనిజీతం, తినేవాళ్లెక్కువ. ఒక్కడు రెక్కలు విరుచుకొని కష్టపడాలి. ఇన్ని చేసినా ప్రతిఫలం తృప్తిగా యివ్వలేని ప్రభుత్వం, ఆఫీసర్ల ఈ సడింపులు-ఇలాంటి సంఘర్షణలమధ్య అనుభవంలేని యువకుడెలా పిచ్చివాడై పోతాడో ఆలోచించండి. ఐనప్పటికీ యింట్లో వాళ్ళమీద చంపుకోలేని సహజమైన ప్రేమ వుండబట్టి వాళ్ళకోసం, వీళ్ళు వాళ్ళనే భేదంలేకండా అప్పులడిగి, వాళ్ళ చేత లేదనిపించుకొని చివరికి యింటికి తిరిగి ఖిన్నుడైవస్తే, చిక్కిపోయిన అబలలు ఎదురుగా కనిపించేసరికి, వాడి బాహ్యప్రపంచపు చిరాకంతా వాళ్ళమీదికి తిట్లరూపంగా మారడం సైకాలజీ క్షుణ్ణంగా తెలిసిన మీకు నేను చెప్పవలసిన విషయం కాదు. ఈ చిరాకనేది ఒక విధమైన మనస్తత్వ దుర్బలతగా మారిపోయి, ప్రతీక్షణం ఎదుటవారిని హింసిస్తూ వుండటంలో ఆశ్చర్యంలేదు. ఇవన్నీ ఆర్థిక అసమర్థతవల్లే నంటారా?" ఆవేశంగా చెప్పుకపోతున్న రమణరావు మాటల్ని కాంతారావుగారు ఆపారు.

"రమణరావ్, యధార్థాన్ని బాగా కనిపెట్టగలిగావోయ్"

"నేను కనిపెట్టడమేముందండి? ధనవంతుణ్ని గాబట్టి నేను కాలుమీద కాలేసుకొని కాలాన్ని విలాసంగా వృధా చేసెయ్యగలను. ముఖ్య కారణాలు యివంటూ పత్రికల్లో ప్రధాన వ్యాసాల్ని రాయనూగలను. కాని, పాపం, గొడ్డుల్లా కష్టపడే వాళ్ళకే ఈ విషయాలని గురించి విమర్శించుకొనేందుకుగాని, ప్రజల్లో, ప్రపంచంలో తమ హక్కుల్ని గుర్తించుకొనేందుకు గాని, చివరికి తమ మానవత్వాన్ని తెలుసుకొనేందుకుగాని టైంలేదు- అలాంటి వూహగూడ తట్టడంలేదు." అని చిరునవ్వు నవ్వి అన్నాడు: "సరే లెండి. ఇంతసేపూ ఏదో లెక్చరు కొట్టేశాను అసలు విషయం చెప్పకండా... మీ అల్లుడు బయట కార్లో వున్నాడు చూద్దురుగాని రాండి"

"ఎవరు? కృష్ణా?"

"హాఁ కృష్ణే"

ఈ మాటల్ని తలుపు చాటునించి సావధానంగా వింటున్న రెండు జీవాలు, ఈ చివరి మాటలతో ఒకరి ముఖాలొకరు చూసుకొన్నారు చిరునవ్వులతో.

ఇంతలో బయటనించి రాము అల్లరి చేసుకొంటూ వీళ్ల ఏకాగ్రతని చెడగొట్టాడు. అంతటితో వూరుకోకండా అక్కయ్య చెయ్యిపట్టుకొని "అక్కాయ్! బయట కార్లో బావ వున్నాడే... నాన్న అప్పుడు తలమీద కొట్టిన దెబ్బంకా మానేదు" అంటూ కిలకిలా నవ్వాడు.

"ఛో! పెంకిభడవా" అంటూ కోపాన్ని నటిస్తూ తమ్ముణ్ణి విదిలించుకొంది శాంత.

(సమాప్తం)

★

పనిలేదు

శ్రీ కొమరవోలు

"ఏమిరా! మార్షల్! కొత్తగా పురుగునాకిపోయావు! మొగం చూపడంకూడా మానుకున్నావే! ఎక్కడైనా చక్కర్ కొట్టివచ్చావేమిటి?" అన్నాడు రామేశం నన్ను చూడ్డంతోటే.

చాలారోజులైంది నేను వాళ్లింటికి వెళ్లి. ఈమధ్యనే కుటుంబాన్ని తీసుకువచ్చాడని తెలిసి, ఒకసారి వెళ్ళి వాళ్ళ 'క్వీన్'ని సందర్శించివద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించినా, తీరి చస్తేగా!

"ఏం చేసేదిరా! కమాండోర్! ఈ కొత్త కమాండరు వచ్చిందగ్గర్నుంచి ఊపిరాడ్డం లేదంటే నమ్ము. యమదూతలువచ్చి పరలోకాని కాహ్వానించినా 'ఇప్పుడు తీరిక లేదు. నాలుగురోజు లుండిరండి' అనవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి." అన్నాను నేను కుర్చీ దగ్గరగా లాక్కుంటూ.

"పద్మా! 'సూర్యం' వచ్చాడు, చూడు! సిగ్గుపడనక్కరలేదులే! మనవాడే! చిన్నప్పుడు స్కూల్లో నేకాక యిప్పుడు ఉద్యోగంలోకూడా సహయాత్రికుడు లాగా నడుస్తున్నాడు—కొస్త కాఫీ చేసిపెడితివా! – బొగ్గులు లేవని భయపడ నక్కరలేదులే! హీటరు చేయించుకుని వచ్చాడు... టెస్టు చెయ్యి!... బుచ్చిగా షేడీ అన్నట్టు" అంటూ నా చేతులలో హీటరు తీసుకుని భార్యకిచ్చాడు.

"సైతానుజీతం...పద్దో తారీఖుకల్లా పరిగెత్తుకు పోతుందోయ్ చేతుల్లోనించి... ఏమిటోయి అంత తీరుబడిలేని పనీ!" అన్నాడు రామేశం.

"ఏమీ అని నిలవదీసి అడిగితే ఫలానా అని అజమాయిషీ లెక్కలు చెప్పడంకూడా దుర్ఘటమే! మనుషులైతే మంచానబడ్డా, కుంచానబడ్డా, డాక్టరుగారు రోగమేదో గుర్తించడానికి, ఏండ్లతరబడి తీసుకుంటూనైనా, కొంత అవకాశం కల్పిస్తారు. ఈ మిషను లట్లాగాదే. చెప్పకోడానికి వాటికి నోళ్లు లేవాయె; స్విచ్చివేస్తే దీపం ఆరిపోయినట్లు, బాధవస్తే ఠక్కమని ఆగిపోవడం మాత్రమే వాటికి తెలుసు. దానికి ఏం ఉప్పలాయి వచ్చిందో కని పెట్టేసరికి మన తలప్రాణం తోకకు వస్తుంది. అవునంటావా, కాదంటావా?" అన్నాను.

"చాలా దుఃఖకరమైన సంగతే" అని సానుభూతి చూపించాడు రామేశం.

"చూడరా! మార్షల్! ఇవాళ ఒక "స్పిట్ఫ్" ఇన్స్పెక్షనుకు వచ్చింది. అంతా పూర్తి అయిందనుకుని రిపోర్టుమీద సంతకం పెట్టబోతూ ఉంటే, ఠక్కున ఆగి ఊరుకుంది. మళ్లీ స్టార్టు చేశాను. ఒక్క నిమిషం పనిచేసి, దాని సిగదరగా మళ్ళీ మూడంకె వేసింది. ఎలెక్ట్రిక్ కనెక్షనులో లోపమేమోనని తెగగాలించాను; "ప్లగ్గు" లకుచక్కగా "స్పార్కు" వస్తున్నది; పెట్రోలూ సరిగానే వస్తూఉన్నది; "కార్బురేటర్లు" అఖండంగా పనిచేస్తున్నాయి. "లోడ్డు" లేకుండాకూడా, మిషను మాత్రం, నిమిష నిమిషానికీ ఆగిపోతూ నానా అవస్థా పెట్టసాగింది." అంటూండగానే "ఇంజను అంతా విప్పి మళ్ళీ బిగించకపోయావ్" అన్నాడు రామేశం.

"ఇంకా చెప్పాలా! ప్రతీ పార్టూ విప్పి శుభ్రంచేసి మరీ బిగించాను. మళ్ళీ యథా ప్రకారమే. దానిమూలంగా "హాంగరు"లో ప్రోగ్రాము స్తంభించిపోయింది. దాన్ని వెంటనే తెమిల్చిపం పెయ్యమని సార్జెంటు లగాలిగీలు చేయ నారంభించాడు. పైవాళ్ళకు ఏర్ క్రాఫ్టు బయటికి పోతేదనే కనిపిస్తుంది బ్రహ్మాండమైన క్వెళ్చను మార్కు. దానికోసం ఎంత తంటాలు పడుతున్నామో, ఎన్ని గేలనుల చెమట ఓడుస్తున్నామో ఎవ్వడికీ పట్టదు. ప్రాణం చాలా బేజారై పోయిందంటే నమ్ము" అన్నాను, విసుగుదలతో.

"నిజమేనోయి —చాలా కష్టదినాలు వచ్చాయి. మాటమీద మాట వచ్చి, యివ్వాళ పద్మా నేనూ, భోజనాలదగ్గిర, సర్కారు నౌకరీ ఎలా ఐపోయిందో చర్చిం



తీయబడలేదు

వెంకటసుబ్బారావు

అసురుసురై అన్నానికి వస్తే, ఉప్పులేనికూరా పప్పులేని చారూ ఆకులో ఇంతపోస్తివి. ఏమంతతీరికలేని ఉద్యోగం వెలిగిస్తున్నావు గనుక,



చుకున్నాము. నేనన్నానుకదా 'ఇంట్లో ఉప్పూ, పప్పూ, బియ్యం, నెయ్యీ, మిర పకాయలూ, అయిపోయినసంగతికూడా చెప్పకపోతే ఏం చావనూ? ప్రతీ డబ్బా లోనూ, ప్రతీ రాచ్చిప్పలోనూ, తలకాయ పెట్టి చూసి, అయిపోయిన వస్తువుల్నికూడా ఎక్కడ తనిఖీ చేయనూ? యీమాత్రం చెప్పడానికి కూడా వాగాయిత్యం కావడానికి!' అని కసురుకున్నాను. అందుకు బదులు పద్మ ఏమన్నదో తెలుసునా? దాని సమాధానం వింటే నాకు వాగ్బంధన మైనట్లే, నీకు దిగ్బంధనంకూడా ఔతుంది" అన్నాడు రామేశం ఆవేశంతో.

"ఏమన్నారేమిటి?" అన్నాను ఆశ్చర్యంతో.

"ఏమనడ మేమిటి? మన బ్రతుకంతా కడిగి బయటపెట్టింది. నీవూ, నీ ఆఫీసర్లూ, కారిపైకమాండర్లూ కలిసి గింజుకున్నా సమాధానం చెప్పలేని ప్రశ్న వేసింది. దానితో నేను నిర్విణ్ణుడినైపోయి, కళ్లు ఒప్పజెప్పి, నేరస్థుడిలాగా ఊరుకున్నాను." అన్నాడు రామేశం.

అది యెంత ఘనమైన ప్రశ్నో అని నాకూ విస్మయం వేసింది. అది ఏమై ఉంటుందా అని బుర్రలో నాలుగుదెస లకూ చారులను పంపించి పరిశోధన చేయిం చాను. ఎక్కడా అంతుపట్టేలాగా లేదు. పోనీ, ఏమి టది అని కుండ బద్దలు కొట్టి అడిగివేస్తే... ఆడదాని ప్రశ్న అమాత్రం కూడా ఊహించుకోలేక పోయావా, అని హేళన చేస్తాడేమో అనుకున్నాను మొదట్లో, కాని ఉన్నకొద్దీ ఉండబట్టలేక

"ఏమిటా ప్రశ్న" అన్నాను అతనితో.

"ఎందుకూ! దానినోటనే వినిపిస్తా నుండు. పద్మా!" అన్నాడు బిగ్గరగా మిత్రుడు.

"ఇదిగో! అయిపోయింది. చల్లార పోస్తున్నా! పట్టుకొస్తున్నా" అని మరో నిమిషంలో కాఫీ మూడు కప్పులు "ట్రే"తో తెచ్చి 'టీపాయి' మీద పెట్టారు పద్మాదేవి.

"నీవుకూడా కూర్చో! ప్రొద్దున నీవు నన్ను వేసిన సవాళ్ళను గురించి సూర్యానికి చెప్పాను. అతనుకూడా వాటిని వినా లని చాలా కుతూహల పడుతున్నాడు. నేను వాటికి సమాధానం చెప్పలేక పోయాను. అతనైనా చెప్పగలడేమో చూస్తాను." అని రామేశం ఆమెవంక చూశాడు.

"అదేమిటండీ! ఇంట్లో లక్ష అనుకుం టాం. అయిన మాటా, కాని మాటా, అన్నీ అందరికీ టముటమా వేసి, నన్ను వీధిలోకి లాగడం ఏం బాగుంటుంది? ఇందుకేనా నన్ను పిలిచింది?" అని లేచి పోబోయారు పద్మ.

"లేదు! పద్మా! కోపగించకు! సూర్యం సంగతి నీకు తెలియదు. అతడు మన ఇంట్లో మనిషే అనుకో. నాకు ముఖ్యమైన ప్రాణస్నేహితుడు. నీకు అన్నలాంటి వాడు. మా అన్నయ్యతో ఎంత చనువుగా

మాట్లాడతావో, మూర్యంతో నూ అంత చనువుగా మాట్లాడవచ్చు. ఒకవేళ మీ మాటలు వికిభవిస్తే, అతడు బావవరసనుబట్టి నా భరతం పట్టనూవచ్చు. నిజంగా అతను కూడా వినడానికి ఉత్సాహం చూపి నోరు తెరిచి అడిగాడు కనుక, నిన్ను మళ్ళీ ఆ మాటలు చెప్పమన్నాను. ఇంకోవిధంగా అనుకోకు." అన్నాడు లాలనగా భార్యతో రామేశం.

"ఇందులో ఎవరేవిధంగా అనుకోడానికీ, దొంగతనమూ, భంగపాటూ, ఏమీ లేదు. తెలిసో, తెలియకో, నేను ఉన్నమాటే అన్నాను. ఉన్నమాట అంటే ఉన్న ఊరు అచ్చిరానిమాట నిజమేకదా!" అన్నారు పద్మ ముభావంగా.

"అయినా మీరంత మనసు కష్టపెట్టుకుంటా రెందుకు? అంటే కోపంవస్తుందేమో కాని, బావగారికి ఆఫీసుపనిమీద ఎంత శ్రద్ధో, ఇంటిపనిమీదా అంతే శ్రద్ధ. ఆయనగారితో ఇన్నాళ్ళనించి మసులుతూ ఉన్న నాకీ విషయాలేమీ కొత్తగాదు." అని పద్మగారికి కొంచెం మద్దతిచ్చాను. దానితో కొంచెం ఊపిరి పోసుకొని ఇలా అన్నారు ఆమె.

"ఆమాటే నేనూ అన్నాను. దానికి వారింత రాద్ధాంతం చేస్తున్నారు. వారి అభిప్రాయంలో ఆడవాళ్లు ఇంట్లో, ఏమీ పనిచేయకుండా, సోమరిపోతుల్లాగా, నిద్రపోతూ ఉంటారనీ, వాళ్లు బేఫర్వాజీవాలనిన్నీ"

"అదే నేనూ చెప్పానుగా—ఆఫీసులో తమక్రింద పనివాళ్ళమీద అడే జావులు, బడే జావులూ, లగాయించే అలవాటు, బావగారు ఇంట్లోకూడా చెలామణీ చేస్తున్నారు. పైపైన తిరుగుతూ కర్రపెత్తనం చెలాయించే బడాసాబులకు, ఎంత ఎముకలు విఱుచుకుంటే విస్తట్లోకి మెతుకులు వస్తాయో, అన్న సంగతి ఎలా నాటుతుంది గనుక" అని మఱికొంత పద్మగారికి ఉత్సాహకరంగా అన్నాను.

"ఆ విషయమే నేనూ అడిగాను ప్రొద్దున. తామేదో ఊపిరాడకుండా రాత్రింబగళ్లు పనిచేస్తూ ఉన్నామని, తిండి వేళకు ఇంటికివస్తే ఉప్పులేని కూరా, పప్పులేని చారూ ఆకులో పారేశావనీ విసుక్కున్నారు మీ బావగారు. ఇంట్లో గింజ లుడకేసి పెట్టడానికీ, లేని వస్తువులను గుఱించి చెప్పడానికీకూడా నాకు తీరుబడి, బాధ్యతా లేకపోతే, లక్షలాది విలువగల సర్కారు విమానాలను కాపాడే తమ కెంత బాధ్యత ఉండాలో నేను గుర్తించడము లేదనీ, ఇంకా ఏమేమో ఉపన్యాసమిచ్చారు. సైతాను జీతపు డబ్బులు పదో తారీఖుతోనే హరించిపోతాయనీ పాటికి పదిసార్లు తామే అనుకుంటూన్న మాటలు చెవులారా వింటూకూడా, ఇంట్లో ఇది అయిపోయిందనీ, అది అయిపోయిందనీ, వారిని ఇంకా ఏమి వేధించను; ఏది ఉంటే అదే వేసుకుతిని కాలం గడుపుకుందామని ఎలాగో ఉప్పో పప్పో విస్తట్లోకి తెస్తూన్న నా పాట్లు గమనించకుండా వారలా అనేశారు. నేనూ ఉప్పూ కారం తినేదాన్ని కనక మనసులో కష్టంవేసి ఏమన్నా అంటే అనీ ఉండవచ్చు" అన్నారు పద్మ.

"అందులో తప్పేమున్నదండీ! బావగారు ఎంత కష్టపడి పోతున్నారో, మాలాంటివాళ్ల ముందర చెప్పుకుంటే తెలుస్తుంది గాని, ఏమీ ఎఱుగని స్త్రీలముందట బడాయిలు కొట్టుకుంటే ఏమి తేలుతుంది గనుక ?" అన్నాను నేను.

"అందుకే ఉన్నమాటంటే ఉన్న ఊరచ్చిరాదన్నాను. నే నీమాట అన్నమాటయితే నిజమే. 'మహాభాగా! మీరింత తీరుబడిలేని పనిలో మునిగి సతమతమౌతున్నారని నే నెన్నడూ కలైనా కనలేదు. నిజానికి పరీక్షిస్తే, మేము చేసే చాకిరిలో శతకోట్యంశమైనా, మీరు, మీరే కాదు, మీలో ఎవరూ చేయడం' లేదన్నాను. దానిమీదట వారు నవ్వుకున్నారో, కోపగించుకున్నారో కాని "వట్టి బూకరింపు మాటలంటే కాదు. మాటలు ఋజువుచేసుకోవాలి" అన్నారు అని పద్మ జరిగిన వృత్తాంతం నివేదించారు.

మీరే కాదు—మీలో ఎవరూ చేయడం లేదనే మాట వినేసరికి ఉలిక్కిపడ్డాను. అస్థిజన్మం ధారబోస్తూ, తిన్న తిండికూడా ఒంటపట్టకుండా, యిరవైనాలుగు గంటలూ మేము చేసే కష్టాన్ని గడ్డిపరకక్రింద కట్టేసి, చివరకు నాలాంటి కష్టజీవిని, కూడా సోంబేరి చక్రవర్తిగా నిరూపిస్తున్న పద్మాదేవిగారి మాటల్ని నేనూ అటుమీదట హర్షించలేకపోయాను.

"బావగారు యధార్థమే పలికారు. ఋజువు చేసుకోలేనిమాటలన్నందువలన లాభమేమిటి ?" అన్నాను మృదువుగా. దానితో దెబ్బతిన్న లేడిలాగా చెంగుమంటూ, "ఋజువు చేసుకోలేని మాటలు ఎవరివండీ? వారివా? నావా? ముమ్మాటికీ,

(48 వ పేజీ చూడండి)



★ గండం ★

'రవి'

గాలిమేతకని యొకనాడు
కాలువగట్టు వెంబడిని
ప్రకృతిదృశ్యముల తిలకిస్తూ
బయలుదేరితిని షికారుకి
"పంతులుగారూ ! యివ్వాళ
బలేగండము తప్పింది"
అంటూ అమాయకుండొకడు
అరుగుదెంచెను నాకడకు
"ఏమిప్రమాదము వచ్చింది
ఎట్లాతప్పిపోయింది."
అంటూ ఆత్రము తోడుతను
అడిగితినాతని దరిజేరి
"బట్టలుకాల్వలొ ఝాడించి
గట్టునఆరబెట్టాను
గాలికికొట్టుకుపోయాయి
కాల్వలోపలను పడ్డాయి."
"వచ్చినవేళ మంచిదిలే
చచ్చేవాడివి లేకుంటే"
అంటూవ్యంగ్యముగానేను
హాస్యములాడితి నాతనితో
"నవ్వెదరెందులకోస్వామీ !
నామాటవినండి కాస్తంత
బట్టకట్టుకొని వుంటేను
బట్టతోపాటే నేగూడ
కాలువలోపల . పడుదును"
గండముతప్పిన దనుకొంటూ
గట్టుపట్టుకొని నడిచాడు.

హకల్‌బెరీ ఫిన్

మార్క్ ట్వేన్

బొమ్మరిల్లు సీరియల్

24

నన్ను చూడగానే ఒక వేటకుక్క మీదికి దూకింది. దాన్ని చూసి ఇంకొకటి, దాన్ని చూసి మరొకటి, ఇలా ఒక నిమిషంలో సుమారు పదిహేను వేటకుక్కలు ముట్టడించాయి. వాటి పుణ్యమా అని అవి మొరగటమే తప్ప కరవలేదు. ఈ గోల విని ఇంట్లోనుంచి ఒక నీగ్రో ఆడమనిషి పరుగెత్తుకు వచ్చింది. ఆమె వెనక ఆమె పిల్లలు గావును ఒక ఆడ పిల్ల, ఇద్దరు మొగపిల్లలు పరుగెత్తుకు వచ్చారు. ఆడ మనిషి కుక్కలను అదలించి కర్రతో బాదటం మొదలెట్టింది. ఒక నిమిషంలో కుక్కలన్నీ కుయ్యోమంటూ చెల్లాచెదరైపోయాయి. మళ్ళీ వెంటనే నాదగ్గిరికి తిరిగి వచ్చాయి. ఈసారి స్నేహంగా, తోకలాడిస్తూ సమీపించాయి.

ఇంతలో ఈ గోలంతా విని ఒక తెల్లజాతిస్త్రీ బయటకు వచ్చింది. నలభై అయిదు, యాభై ఏళ్లుంటాయి. ఆమె వెనక ఆమె పిల్లలు వచ్చారు. ఆమె నన్ను చూడగానే సంతోషం పట్టలేకపోయింది.

“నువ్వేనా? అమ్మయ్య. ఎల్లాగైతేం వచ్చావు చివరికి.”

ముక్కూ మొహం ఎరగని కొత్తావిడ నన్నా విధంగా సంబోధించగానే ఏమనాలో తెలియక తెల్లబోయి “ఆ. నేనే. వచ్చాను,” అని గొణిగాను.

ఆమె వేటకుక్కలాగ మీదికురికి గట్టిగా ఊపిరాడకుండా నన్ను కావిలించుకుంది. తరవాత నా మొహంకేసి తేరిపార చూసింది. ఆమె కళ్లలో నీళ్లు నిండాయి.

“ఎన్నాళ్లకి నిన్ను చూశాను! మీ అమ్మలాగా ఉంటావనుకున్నాను, మీ అమ్మ పోలికే లేదే నాయనా? ఏ పోలికైతేనేంలే ఇన్నాళ్లకి నిన్ను చూశాను. నిన్ను తినెయ్యాలన్నంత బుద్ధి పుడుతోంది. ఇదిగో పిల్లలూ మీ అన్నయ్య టామ్ వచ్చాడు చూశార్రా,” అని బడబడ వాగేసింది ఆవిడ. ఆవిడ వెనక దాక్కుని తొంగిచూస్తున్న పిల్లలు నాకేసి పులుక్కున చూసి మళ్ళీ దాక్కున్నారు.

ఆమె నీగ్రోమనిషిని చూసి “లిజా! టామ్‌కు భోజనం వడ్డించు,” అని ఆజ్ఞాపించి “అన్నట్టు నువ్వు భోజనం చేశావా ఏమిటి బోటులోనే?” అని నన్నడిగింది. “చేశాను. ఇప్పుడాకలిగా లేదు” అని జవాబు చెప్పాను. ఆమె నన్ను చెయ్యిపట్టుకుని లోనికి లాక్కెళ్లింది. ఒక కుర్చీమీద నన్ను కూర్చోబెట్టి తను ఒక ముక్కాలిపీటమీద కూర్చుంది.

“ఆ. ఇప్పుడు తిరిగ్గా చెప్పు. నీకోసం రెండు రోజుల్నుంచీ ఎదురు చూస్తున్నాము. ఇంతాలస్యమైందేం? బోటు ఎక్కడన్నా చెడిపోయి ఆగిందా?” అన్నది.

“అవునండీ,” అన్నాను. “అండీగిండీ అంటావేం టామ్ నన్ను. నేను నీ పిన్నినికాదూ? శాలీపిన్నీ అని నీచేత అనిపించుకోవాలనుంది. అయితే బోటు ఎక్కడాగిపోయింది?”

ఏమి సమాధానం చెప్పాలో తెలియలేదు

ఎందుకంటే బోటు నది దిగువనుంచి వస్తున్నదో, ఎగువనించి వస్తోందో ఎలా తెలుస్తుంది నాకు? అలాంటి సమయాల్లో దేవుడిమీద భారంవేసి నోటికొచ్చిందేదో చెప్పటం నా కలవాటు. రైటయితే మంచిదే. తప్పితే నిజం చెప్పేస్తాను. ఇలా ఆలోచించి నది దిగువనుంచి వస్తుండగా బోటు చెడిపోయిందని చెబుదామనుకున్నాను. కాని నది దిగువప్రాంతాలు నాకు కొత్త. అటువేపు ఏయే పట్టణాలున్నాయో కూడా నాకు తెలియదు. బోటు ఎక్కడ ఆగిపోయిందని చెప్పను? చివరికో ఉపాయం తట్టింది.

"అదికాదు పిన్నీ. బోటు చెడిపోవటమంటే చెడిపోలేదు. పొగమంచులో చిక్కుపడి ఆలస్యమైంది," అన్నాను.

"పొగమంచులోనే? అమ్మో! ఎవరికీ అపాయం జరగలేదుకదా?"

"ఊహు. లేదు."

"అయితే నువ్వు బోటు రేవునుంచేగా వచ్చావు? దోవలో సైలాస్ బాబయ్య కనిపించలేదా? నీకోసం రేవుకు వెళ్లారే ఆయనకూడా?"

"నాకెవరూ కనిపించలేదు శాలీపిన్నీ! మా బోటు తెల్లవారుకట్లవచ్చి ఆగింది. నేను నాసామాను అక్కడే ఒకచోట పెట్టి ఊరంతా చూసి నెమ్మదిగా ఇప్పుడు వస్తున్నాను. అందుచేత బాబయ్య నాకు కనిపించలేదు.

"సామాను ఎవరి కప్పగించావు?"

"ఎవరికీ అప్పగించలేదు."

"అరె. ఎవరన్నా ఎత్తుకుపోతే?"

"ఎవరికీ కనబడనిచోట దాచాను."

"సరే ఇవన్నీ ఎందుకుగాని, అక్కడి సంగతులన్నీ చెప్పు. మీఊళ్లో అంతా బాగున్నారా? అక్కయ్య కులాసాగా వుందా? నాతో ఏమన్నా చెప్పమందా?"

చచ్చాననుకున్నాను. నే నెవరో నాకే తెలియదామె. మా వూరేదో, మా వూళ్లో ఎవరున్నారో, అక్కయ్యంటే ఎవరో, ఆవిడ కులాసాగా ఉందో లేదో ఎలా తెలుస్తుంది? ఇంతవరకూ బుకాయించుకొచ్చాను గాన్ని ఇప్పుడు ఇరుకునపడ్డాను. శ్రీమతి సైలాస్ ఫిలిప్స్ నన్ను ఆ ప్రశ్నలతో ఒకమూలకు నెట్టివేసి ఉక్కిరిబిక్కిరి చేసినట్లయింది. నిజం చెప్పేద్దామనుకున్నాను. ఆవిడ అనుకుంటున్న అబ్బాయిని కానని చెప్పేద్దామని నోరు తెరిచాను. అదృష్టవశాత్తు ఆమె నా నోరుమూసి "హుష్. మాట్లాడకు. సైలాస్ బాబయ్య వస్తున్నారు. ఈ మంచంకింద దాక్కో. నే చెప్పేదాకా కదలకు. పిల్లలూ! మీ రెవ్వరూ చెప్పకండి టామ్ అన్నయ్య వచ్చినట్టు."

మంచంకింద దూరాను, మాట్లాడకుండా. ఇంతలో బూట్లచప్పుడు వినిపించింది. మంచం పక్కగా ఎవరో ఒకాయన వచ్చి నుంచున్నాడు.

"వచ్చాడా?" అని అడిగిందామె.

"రాలేదు," అన్నాడు ఆమెభర్త.

"రాలేదూ? ఏమయ్యాడు మరి?"

"ఏమో మరి. రోడ్డుమీద వెదికాను, రేవులో వెదికాను. కనిపించలేదు."

"ఏమవుతాడు? నాకేమిటో గాబరాగా ఉందండి. పాపం పసివాడు, ఈ కొత్తచోట దారితప్పి ఎటుపోయాడో. లేక అసలు అతగాడి బోటుకేమన్నా అపాయం వచ్చిందో ఏమిటో?" అని కంగారుగా అంది శ్రీమతి ఫిలిప్స్.

"అబ్బ నన్నూ రికే గాభరాపెట్టకు. అసలు నాకే మతిపోతోంది, ఏమయ్యాడోనని," అని విసుక్కున్నాడు ఫిలిప్స్.

"అయ్యో, అయ్యో. ఏమయ్యాడో నా చిట్టిబాబు?" అని కంట నీరెట్టుకుందామె.

"గోలచెయ్యకే. మళ్లీ వెళ్లి వాకబు చేస్తాను"

"అదుగో అటు చూడండి. ఎవరో వస్తున్నారు రోడ్డుమీద."

ఫిలిప్స్ ఒక్క గంతేసి గుమ్మంవద్దకు వెళ్లాడు చూట్టానికి. ఈలోగా ఆయనభార్య నన్ను మంచంకిందనుంచి ఇవతలకు లాగి ఆయన వెనక నుంచోబెట్టింది. ఫిలిప్స్ నన్నుచూసి తెల్లబోయాడు. ఆమె పకపకనవ్వి

"ఎవరో చూడండి" అంది.

"ఎవరూ?"

"చెప్పుకోండి"

"తెలియటం లేదు."

"ఇంతేనా మరి? మన టామ్‌సాయరండీ," అంది.

హఠాత్తుగా నాకు మూర్ఛవచ్చినట్టయింది. బుర్ర గిర్రున తిరిగింది. కాని నిలదొక్కుకున్నాను. వీళ్లు టామ్‌సాయర్ బంధువులని ఇప్పటికి తెలిసింది. ప్రాణాలు లేచివచ్చాయి. ఇప్పుడే ప్రశ్నకైనా సమాధానం ఖచ్చితంగా చెప్పగలను. వాళ్ల ప్రశ్నలతో చెడుగుడు ఆడగలను.

ఫిలిప్స్ నా కరస్పర్శ చేసి బుజంమీద తట్టాడు. మొగుడూ పెళ్లా లిద్దరూ ప్రశ్నలవర్షం కురిపించారు. సిడ్, మేరీ, పోలీ పెద్దమ్మ అందర్నిగూర్చి టకటక సమాచారం చెప్పేశాను.

నేను 'టామ్‌సాయర్' నని తెలిసినందుకు సంతోషంగానే వుంది. కాని మరోవంక "వీళ్లు టామ్ సాయర్ కోసం ఎదురుచూస్తున్నారు గదా, నిజంగా టామ్‌సాయర్ ఇప్పుడు ఊడిపడతాడేమో, అప్పుడేం చెయ్యాలి," అని ఆందోళన పుట్టింది.

టామ్‌సాయర్ ఈ ఇంటికి రాకముందే దోవ కాయాలి. అతనితో నా ఇబ్బంది చెప్పుకొని అది దాటే ఉపాయం ఆలోచించమనాలి, అనుకున్నాను. నా సామాను రేవులో ఉంది గనక వెళ్లి తీసుకువస్తానని ఆ దంపతులతో చెప్పాను ఫిలిప్స్‌గారు తను కూడా నాతో వస్తానన్నాడు. "అక్కర్లేదు, నేను తెచ్చుకోగలను," అని చెప్పి ఫిలిప్స్‌గారి గుర్రబ్బండి ఎక్కి బయల్దేరాను.

25

రేవుకు సగందూరం వెళ్ళేసరికి ఎదురుగా ఇంకో గుర్రబ్బండి వస్తోంది. అందులో నిజంగా టామ్ సాయరే ఉన్నాడు. బండి దగ్గరికి రాగానే "హోల్డాన్" అన్నాను. బండివాడు బండి ఆపాడు. టామ్ నన్ను చూసి నిర్ఘాంతపోయి కష్టంమీద రెండు గుటకలు మింగాడు.

"నీ కెప్పుడూ ఏ అపకారమూ చెయ్యలేదు. నా వెంట ఎందుకు పడతావ్?" అని గజగజ వణుకుతూ అన్నాడు.

"నన్ను గుర్తుపట్టలేదా టామ్?" అన్నాను.

"నువ్వు హాక్‌ఫిన్ దెయ్యంవి కాదూ?"

"కాదు. దగ్గిరికివచ్చి నన్ను ముట్టుకుని చూడు. నేను బతికే ఉన్నాను."

"నువ్వొకసారి చచ్చిపోలేదూ?"

"లేదు. చచ్చిపోయినట్టు దొంగగుర్తులు పెట్టి మానాన్న పీడ తప్పించుకునేందుకు పారిపోయి వచ్చాను."

టామ్ దగ్గిరగా వచ్చి నన్ను ముట్టుకుని చూసి నేను బతికే ఉన్నానని సంతృప్తిపడ్డాడు. నన్ను మళ్లీ ఈ దూర దేశంలో కలుసుకో గలిగినందుకు సంతోషపడ్డాడు. నా కథంతా చెప్పమన్నాడు. "తరవాత సావకాశంగా చెబుతాను. ముందొక్కసారి పక్కకిర" మ్మన్నాను. రహస్యంగా నాపరిస్థితి అంతా వివరించాను. ఫాళ్ళశాలీ పిన్నిగారింటికి వెళ్లాననీ, వాళ్లు నన్ను టామ్ సాయరని అనుకుంటున్నారనీ, కనక ఈ గండం దాటేందుకు ఏదో ఉపాయం ఆలోచించమనీ కోరాను. ఒక నిమిషంసేపు ఆలోచించి అన్నాడు.

"ఆల్ రైట్. నా ట్రంకుపెట్టె నీ బండిలో పెట్టుకో. ఇంటికి వెళ్లు. నేను కొంచెం అటూ ఇటూ తిరిగి కాసేపటికి వస్తాను. ఆ తరవాతేం జరుగుతుందో నువ్వే చూస్తావు."

"ఇంకోటున్నది టామ్! అది నాకు తప్ప ఇంకెవరికీ తెలియదు. నా కోక నీగ్రో స్నేహితుడున్నాడు. అతన్ని బానిసతనంలోంచి దొంగిలించా లనుకుంటున్నాను. అతనిపేరు జిమ్. మిస్ వాట్సన్ గారి జిమ్ నీకు తెలుసుగా?"

"అరె, జిమ్! జిమ్..."

"నువ్వు చెప్పేది నాకు తెలుసు. నీగ్రోను దొంగిలించటం నీచం, పాపం అని అంటావు. అయితే నేం? ఎంత నీచమైనా, పాపమైనా చేద్దామనుకుంటున్నాను. నేను పుణ్యాత్ముణ్ణికానని, నీచుణ్ణనీ నాకు తెలుసు. అందుకనే నీగ్రోబానిసని తప్పించాలని ప్రయత్నిస్తున్నాను. నువ్వీ విషయంలో కలగజేసుకోనని మాటిస్తావా?"

"హాక్! నేనుకూడా ఇందులో నీకు సహాయం చేస్తాను," అన్నాడు టామ్.

నేను నిర్ఘాంతపోయాను. టామ్‌కూడా నాలాగా ఇంత నీచంగా ప్రవర్తిస్తాడనుకోలేదు. టామ్‌పై నా కంతవరకూ ఉన్న గౌరవం తొలగిపోయింది. టామ్

సాయర్‌లాంటి పెద్దమనిషి కూడా నీగ్రోను దొంగిలించటానికి పూనుకుంటాడా ?

"టామ్ ! నువ్వు వేళాకోళం ఆడుతున్నావా ?" అన్నాను.

''వేళాకోళం కాదు. నిజంగానే.''

"సరే అయితే, నీ యిష్టం. పారిపోయిన నీగ్రో సంగతి ఎవరన్నా ఎత్తితే నీకేమీ తెలియదనీ, నాకేమీ తెలియదనీ జ్ఞాపకముంచుకో.''

నేను టామ్ ట్రంకుపెట్టె తీసుకుని ఇంటికి తిరిగి వెళ్ళాను. ఒక అరగంట తరవాత టామ్ వచ్చాడు. అతన్ని గేటుదగ్గిర ఉండగానే శ్రీమతి ఫిలిప్స్ చూసింది.

"ఎవరో కొత్తబ్బాయి వస్తున్నాడే, లిజా ! ఇంకో ప్లేటులోకూడా పెట్టు,'' అని నీగ్రోమనిషికి ఆజ్ఞాపించింది.

టామ్‌సాయర్ గేటు తలుపులు తెరుచుకుని దర్జాగా, ఠీవిగా లోపలికి ప్రవేశించాడు. టామ్ తరహా నాకు బాగా తెలుసు. ఎంత కొత్తవాడైనా సరే, ఎంత ఇబ్బందిలో ఉన్నా సరే, ధైర్యంగా, నిబ్బరంగా ప్రవర్తిస్తాడు. ఛస్తే ఎవడికీ లొంగడు. గుమ్మంలోకి రాగానే టోపీ తీసి మర్యాదగా వంగి, సైలాస్ ఫిలిప్స్‌ను చూసి, ''మీరేనా ఆర్చిబాల్డ్ నికాల్స్?'' అన్నాడు.

"కాదు నాయనా ! నికాల్స్‌గారిల్లు ఈ ఊళ్లో కాదు. ఇక్కడికి మూడుమైళ్ల దూరముంది. లోపలికి రా."

"అరెరె. బండీవాడు ఈ యిల్లేనని చెప్పాడే. వెళ్లివస్తా."

''వెళ్లవచ్చునులే నాయనా! భోజనం చేసి పోదువుగాని'' అని ఫిలిప్స్ ఆదరంగా ఆహ్వానించాడు.

''మీకు శ్రమకలిగించటం నా కిష్టంలేదు. మూడుమైళ్లు ఎంతలోకి నడుస్తాను ? వెళ్ళివస్తా.''

''వద్దువద్దు నాయనా ! నీక్కూడా భోజనం వడ్డించాము,'' అన్నది శ్రీమతి ఫిలిప్స్.

టామ్‌సాయర్ ఇంకొంచెంసేపు బతిమాలించుకొని లోపలికి వచ్చాడు. తను ఓహియో రాష్ట్రం నుంచి వస్తున్నాననీ, తన పేరు విలియం థామ్సన్ అనీ చెప్పాడు. భోజనాల బల్లదగ్గిర కూర్చున్నంతసేపూ పోసుకోలుకబుర్లు కల్పించి తెగ వాగాడు. కబుర్లు చెప్పటంలో అతడు మొనగాడు. కాని ఆ కబుర్లు నన్ను ఇరుకుననుండి ఎలా రక్షిస్తాయో, టామ్ ఏం పన్నాగం పన్నుతున్నాడో నా కెంతకీ అర్థంకాలేదు.

టామ్ కుర్చీలోంచి లేచి వెనకాముందూ చూడకుండా ఎదురుగా కూర్చునివున్న శాలీపిన్ని బుగ్గమీద ముద్దు పెట్టుకున్నాడు. మళ్ళీ వెనక్కివచ్చి కుర్చీలో కూర్చున్నాడు. శాలీపిన్నికి బలేకోపం వచ్చింది. ముఖం ఎర్రబడింది.

''ఏమిటి నీ ఉద్దేశ్యం?" అని అడిగింది టామ్‌ని.

"ఏముంది !" అన్నాడు టామ్ తొణక్కుండా.

"నేనెవర్ననుకున్నావు, ముద్దుపెట్టుకోటానికి ?"

"ముద్దుపెట్టుకుంటే సంతోషిస్తారనుకున్నానండి," అన్నాడు టామ్.

"నీకేమన్నా మతిపోయిందా ? నేను సంతోషిస్తానని ఎందు కనుకున్నావు ?"

"వాళ్లంతా చెప్పారండి."

"ఎవళ్లంతా ?"

"అందరూ చెప్పారండి."

"వాళ్లకి పేర్లులేవా ? ఎవరూ అందరూ అంటే ?"

టామ్ లేచి నుంచున్నాడు. దీనంగా మొహం పెట్టాడు.

"అంతా మిమ్మల్ని ముద్దుపెట్టుకోమన్నారండి. ముద్దు పెట్టుకుంటే మీరు సంతోషిస్తారని కూడా చెప్పారు. వాళ్లు చెప్పబట్టి ముద్దుపెట్టుకున్నాను. బుద్ధి పొరబాటైంది. ఇంకెప్పుడూ ముద్దు పెట్టుకోను – మీరు పెట్టుకోమనే దాకా.''

''నేననేదాకానా? నిజంగా నీకుమతిపోయింది. నేనెవర్నో నీకు తెలియదు; నువ్వెవరో నాకు తెలియదు. నిన్ను ముద్దుపెట్టుకోమని ఎందుకంటాను?''

టామ్ ఇంకా బిక్కమొహం పెట్టాడు. ఒక్కసారి హాల్లో అందరికేసీ చూశాడు. అందరూ అతనివంక ఆశ్చర్యంగా చూస్తున్నారు పిచ్చివాడేమోనని. టామ్ నావంక చూసి ''టామ్! నువ్వు చెప్పలేదూ శాలీపిన్ని నన్ను చూడగానే లేచి కావిలించుకుని 'సిడ్‌సాయర్ !' అంటుందని ?—" అన్నాడు.

(47-వ పేజీ చూడండి)

మామకు మొగుడు

ఐ. శ్రీన్

మా నాన్న యీ కథ చెప్పి మమ్మల్నియిప్పటికీ నవ్విస్తుంటాడు.

ఆయనకి పెళ్లి అయిన కొత్తలట. ఇప్పటిమల్లే కాదు అప్పటి వివాహాలు. నాన్నకి పదమూడేండ్లు; అమ్మకి ఏడేండ్లున్నూ. బుడబుక్కల వాడిని చూస్తే దడుసుకునే వయస్సు!

బొమ్మలకుమల్లే పెళ్లిళ్లు చేశామని చాల సంతోషించారు పెద్దవాళ్లు. ఎంతో ఆనందంతో అల్లుణ్ణి అల్లేనికి తీసుకవెళ్ళాడు మా తాత.

మా అమ్మ కడగొట్టు కూతురు; అందుచేత ఆఖరు అల్లుడనే ముచ్చటతో ఎన్నో పెట్టాలని అనుకున్నాడు.

ఇప్పటి మాదిరి ఇడ్లీలు, కాఫీలు యిచ్చేకాలం కాదది. తెల్లటి అన్నం, అన్నములో పొడి, ఎర్రగడ్డ చింతపండు పచ్చడి, అరచేయి పొలేటట్టు కమ్మని నెయ్యి, గడ్డ పెరుగు - ఇవీ అప్పటి మర్యాదలు. ఇకపోతే ఏవో పిండివంటలు సరే సరి.

మా నాన్నకి చిన్నప్పటినుంచీ ఒకస్నేహితుడు. ఆయన పేరు సీతయ్య. ఇద్దరూ ఒకే బళ్లో చదువుకున్నారు. ఎక్కడకు వెళ్ళినా ఇద్దరూ కలిసే వెళ్లేవారు.

"ఏంరా సీతయ్యా! అత్తారింటికి పోతున్నా(నా.నాకెందుకో యిదిగా వుందిరా" అన్నాడు నాన్న.

"భయమేమిటోయ్? దర్జాగా మెక్కిరాక!" అందుకున్నాడు సీతయ్య.

"అదేమిటో; కొత్తచోటుకదా! అదీకాక ఆ పిల్లేమన్నా పోకిరిదేమో."

"అయితే భయమా? ఆడదాని వట్రా!..."

"అది కాదురా. నీవు కూడా రా!..రాక తప్పదు; లేకుంటే నేను పోయేదే లేదు."

సీతయ్య ఒప్పుకున్నాడు.


ఇద్దరూ కలిసి బండెక్కారు.


అల్లుడు వచ్చాడని సంబరపడ్డారు యింట్లో అంతా. అల్లెం మోతగా పెట్టేస్తున్నారు.

మా అమ్మకి యిదేం తెలీలేదు. ఫలహారాలు ఎక్కువగా తగలడం మటుకు అర్థమవుతోంది. ఈ చుట్టాలు యింకా నాలుగు రోజులుంటే బాగుణ్ణు అని అనుకొందిట.

చిక్కు అల్లా ఒక్కచోటనే. 'నక్క వెంబడి తోక నారాయణా' అన్నట్లు అల్లుడు ఏ గదిలో వుంటే అక్కడ తయారు యీ సీతయ్య. ఇది యింట్లోవాళ్ళకి మహా సంకటంగా వుంది. చిన్న

(46-వ పేజీ చూడండి)





(గతసంచిక తరువాయి)

"ఊఁ! ముళ్లులేని గడియారాన్ని కళ్లున్న మనుష్యులు చూసే వారని కదూ వాదిస్తున్నావ్? ఆ మనుష్యుల కెంత తెలివి తేటలు వున్నాయో చెప్పు; చూతాం!" అన్నాడు సుందరం.

గడియారం నవ్వుతూనే "అవునోయ్ సుందరం! నీకు తెలిసిందే లోకమనీ, నీకు తోచిందే తెలివి అనీ అనుకోకు. ఆరోజుల్లో—అంటే దాదాపు కొన్ని వందల ఏండ్లకు పూర్వం విషయమన్న మాటయిప్పుడు నేను చెప్పబోయేది; వీథుల్లోనూ పెద్దపెద్ద భవనాల ముందూ ప్రత్యేకంగా కొన్ని స్థంభాలు కట్టేవారు. ఆ స్థంభాలపైన నలచదరపు చట్రం ఒకటి తగిలించి, దాని మీద 1 నుంచి 12 వరకు అంకెలు వేశేవారు. చట్రానికి నట్టనడాన ముక్కోణపు ఆకారంలో వుండే యినుప ముక్క నొకదానిని బిగించి వుంచేవారు. ఆకాశంలో సూర్యుడు కదలిన కొద్దీ యీ యినప ముక్క తాలూకు నీడకూడా, పడినచోట పడకుండా, ఆ చట్రంలో పడేది. ఏ అంకె దగ్గరగా యీ నీడ పడితే టైం అంత అయిందని తెలుసుకొనేవారు." అన్నది

"ఇదేనా, ముళ్లులేని గడియారం అంటే?"

"అవును మరి. ఇంత వరకూ నీకు చెప్పిన అన్ని రకాల గడియారాలలోనూ అంకెలు వున్నట్లు ఎక్కడైనా చెప్పానా! ఇందులో అలా కాక మామూలు గడియారానికి మాదిరిగానే అంకెలు వున్నాయి కానీ, గడియారానికి మల్లే ముళ్లు లేవు. ఇలాటి గడియారాలు యిప్పటికీ అక్కడక్కడ వుపయోగంలో వున్నాయి."

"నువ్వు యిన్నిరకాల గడియారాలను గురించి చెప్పావే కానీ, యీ గడియారాలన్నీ పగలు వెలుగు వున్నంతవరకే పనిచేస్తాయి. వీటిని నమ్ముకుంటే రాత్రిళ్లు ఎలాగు?"

"ఈ గడియారాలు పగటిపూట మాత్రం పనిచేస్తాయి కనుక వీటిని పగటి గడియారాలనే వారు. రాత్రి గడియారాలని మరొక రకం గడియారాలు వుండేవి."


"చెప్పు చెప్పు, అవి ఎలాటివో!"

"రాత్రి గడియారాలను గురించి నీకు చెప్పేముందు రష్యాలో వుండే వింత ఆచారం ఒకటి వివరిస్తా. రష్యాలో యిద్దరు స్నేహితులు ఏండ్ల తరబడి ఒకరి నొకరు చూసుకోకుండా అకస్మాత్తుగా తారసిల్లా రనుకో. అటువంటప్పుడు మనమంతా అయితే "అబ్బా ఎన్ని ఏండ్లు గడిచాయి, నిన్ను చూచి" అని మాత్రం అంటాం కదా! వాళ్లు అలా అనరు. "అబ్బా! ఎన్ని నీళ్లు కారిపోయాయి" అంటారు."

"నీళ్లు కారిపోవట మేమిటీ?"

"చెప్పుతున్నాగా, తొందర పడతావేం. ఆ దేశంలో చాలా కాలం పాటు కాలాన్ని నీటితో కొలిచేవారు. నువ్వు యిందాక "కాలాన్ని కిరసనాలులా గరటాలా పోసి కొలిచారా" అని అడిగావే! సరిగ్గా అదేపద్ధతిని కాలాన్ని కొలచేవారన్నమాట. గరటా ఆకారంలో ఒక పెద్ద తొట్టె ఒకటి తీసుకొని దాని అడుగున ఒక రంధ్రం పొడిచేవారు. దాని నిండా నీళ్లు పోసి వుంచేవారు. నీరు అంతా యీ రంధ్రం గుండా బొట్లు బొట్లుగా కారిపోతుంది. గరటాలో

పోసిన నీరంతా కారిపోవటానికి కొంత టైం పట్టుతుంది కదా! ఎప్పటి కప్పుడు గరటాలో యింకా ఎంత నీరు నిలచి వున్నదీ చూసి, ఎంత కాలం గడిచిందీ తెలుసుకొనే వారన్నమాట. ఒకసారి గరటాలో నీరంతా కారిపోయాక, మళ్లా దాని నిండా నీళ్లు పోసేవారు. అంటే ప్రతి 2 గంటలకో, మూడు గంటలకో ఒక సారి ఒకమనిషి



గరటా నిండా నీళ్లు పోస్తూవుండే వాడన్నమాట. చైనాలో చాలా పూర్వంనుంచీ యీపద్ధతి అమలులో వుండేది. మెట్లు మెట్లుగా ఒక దిమ్మ కట్టి, మెట్టుకు ఒకటి చొప్పున ఒక పీపా పెట్టివుంచే వారు. పై పీపా నిండా నీళ్లుపోసి, దాంట్లో నుంచీ రెండో పీపాలోకి సన్నటి గొట్టం ఒకటి తగిలించే వారు. పై పీపాలో నీరు అంతా రెండో పీపాలోకి ప్రవహించ టానికి ఒక గంట పడుతుందనుకో. మళ్ళా రెండో పీపాలో నుంచి మూడో పీపాలోకి యీ నీరు అంతా ప్రవహించటానికి యింకో గంట. అలాగే మూడో పీపాలో నుంచి నాలుగో పీపాలోకి మళ్ళీ యీ నీరంతా పోవటానికి యింకొక గంట. ఇల్లాగు పైనవున్న పీపాలో పోసిన నీరంతా అట్ట అడుగున పెట్టిన పీపాలోకి ప్రవహించే సరికి దాదాపు నాలుగు గంటల కాలం పట్టేదన్న మాట. నాలుగు గంటల కొకసారి ఒకమనిషి పీపాలన్నీ సరి చూసి నాలుగు గంటల కాలం గడిచిందని అందరికీ తెలియ చేయ టానికి ఒక పెద్ద గంట ప్రమోగించి, అడుగు పీపాలో చేరిన నీటినంతా మళ్ళీ పై పీపాలోకి తోడిపోసే వాడు."

"ఎంతో తమాషాగావున్నదే యీ పద్ధతి."

"ఇంకా తమాషా పద్ధతి ఈజిప్టు దేశంలోని ఒక దేవాలయంలో వుండేది. అది దేవాలయం కదూ! అందుచేత కాలాన్ని కొలవటానికి నీళ్లుకాక పాలు వుపయోగించే వారు. గరటా వంటి పాత్రలో పాలు పోసేవారు. పైన పోసిన పాలన్నీ కారిపోవటానికి సరిగ్గా 24 గంటలు పట్టేది. ఇటువంటి పాత్రలు 360 గుండ్రంగా అమర్చి వుంచి, ఒక్కొక్క రోజు, ఒక్కొక్క-పాత్రలో పాలుపోసే బాధ్యత ఒక్కొక్క పూజారి చొప్పున 3̇0 మంది పూజారులకు అంటగట్టే వారు. ఫలానిరోజున 180 వ పాత్రలో పాలు క్రిందకు కారుతున్నాయనుకో. దీనినిబట్టి అప్పటికి సంవత్సరం ప్రారంభమై 179 రోజులు గడిచాయని, ఆరోజు 180వ రోజు అనీ తెలుసుకొనేందుకు వీలుగావుంటుందని ఆ దేశస్థులు యిన్ని పాత్రలను యింతమంది


పూజారులను యింత జంజాటాన్ని వుపయోగించేవారు."

"అబ్బే ఈ పద్ధతి ఏమీ బాగు లేదు; ఇంతమంది మనుష్యులు ఒక్క గడియారంకోసం పనిచేయటం ఏమీ బాగు లేదు." అన్నాడు సుందరం.

"దానికేం. అప్పుడు పనీపాటా లేని మనుష్యులు కోకొల్లలుగా వుండేవారులే. వారందరినీ ఎలాగో ఓలాగు వుపయోగించుకొనేందుకే ఈ పద్ధతి ఏర్పడివుండవచ్చును." అని సమాధానమిచ్చింది గడియారం.

ఇంతలో గడియారానికి కడుపులో దేవుతున్నట్లు శబ్దమైంది. టిక్కు టిక్కుమనే శబ్దం క్షణంసేపు నిలచిపోయింది. గడియారం కడుపులో పెద్దకొండశిల కదిలినట్లు ఏదో కదిలింది. గడియారం ఆచిఆచి 8 గంటలుకొట్టింది. అంతసేపూ సుందరం మగతగా నిద్దరపోతున్నాడు. గంటలుకొట్టటం ఆగి క్షణం గడిచిందో లేదో గడియారం "సుందరం! సుందరం!" అంటూ ఆప్యాయతగా పిలిచింది. సుందరం గడియారంవైపుకు తిరిగాడు.

"నాకు గంటకోసారి, అరగంటకోసారి యిలా త్రేణుపులువస్తుంటాయిలే. ఇందాక ఏం చెప్పతున్నాను?—ఆ! అవును. ఈజిప్టులో పాల గడియారాలు వుపయోగించేవారని చెప్పాను. అయిందా!— మట్టి గడియారంఅంటే ఏమిటో నీకు తెలుసా?"



"బంకమట్టితో గడియారాలు చేసి చేతికి కట్టుకోవటంతప్ప, వేరే మట్టి గడియారాలు ఏమిటో నాకేమీ తెలియదు."

"నీ బంకమట్టి గడియారాలు టైం ఎంతైందీ చూపిస్తాయా?"

"ఎబ్బే. ఆట గడియారాలు!"

"నేను చెప్పే మట్టిగడియారాలు అలాకాదు. వీటితో టైం ఎంతైందీ కనుక్కోవచ్చు."

"చెప్పు; చెప్పు: అదెలాగో!"

"సన్నటిమూతి వుండే గాజుబుడ్లు రెండు సంపాదించి ఒకదాంట్లో కొంత మెత్తటిమట్టిపోసి ఆ సీసా మూతిపైన అదేమాదిరి మరొక సీసా బోర్లించి ఈ రెంటి మూతులూ బిగించి కట్టేవారు. మట్టివున్న సీసా పైకి, ఖాళీ సీసా క్రిందకువచ్చేటట్లు బల్లమీద పెట్టివుంచేవారు. పై సీసాలోవుండేమట్టి నెంపాదిగా క్రిందిసీసాలోకి జారుతుందిగా. మట్టి పూర్తిగా క్రింది సీసాలోకి జారేటప్పటికి కొంత టైంపట్టుతుందికదా! అడుగున వున్న సీసాలోకి మట్టి అంతా జారేక ఈ సీసా పైకివచ్చేటట్లు, పై సీసా క్రిందికి వచ్చేటట్లు తిప్పిపెట్టితే మళ్ళీ ఈ మట్టి అంతా క్రింది సీసాలోకి జారటానికి మళ్ళీ అంతే టైంపట్టుతుంది. ఇలాటి గడియారాలు చాలా దేశాల్లో చాలా ఏండ్లపాటు వాడారు. ఇప్పటికీ కొందరియిళ్ళలో కోడిగ్రుడ్లు వుడకబెట్టేసమయంలో ఈమాదిరి గడియారాన్నే పొయ్యిప్రక్కన పెట్టుతారు. గ్రుడ్లు నీళ్ళలోకి పడవేయగానే మట్టిఅంతా పైపాత్రలో వుండేట్లుగా గడియారాన్ని అమర్చివుంచుతారు. ఆ మట్టి అంతా క్రిందిసీసాలోకి జారటానికి పట్టేకాలంలో అక్కడ పొయ్యిమీద గ్రుడ్లు వుడికివుంటుంది. పైసీసా ఖాళీకాగానే, యిక మళ్ళీ గ్రుడ్లు వుడికిందా లేదా అనుమానించ నక్కరలేకుండా యిల్లాళ్లు వుడకపెట్టిన గిన్నెను పొయ్యిమీదినుంచి దించేస్తారు. అన్నట్టు— ఏమోయ్! — సుందరం - నువ్వు గింజలుతినే గడియారాన్ని ఎప్పుడైనా చూశావా?" అని అడిగింది గడియారం.

సుందరానికి యిదేదో పొడుపుకథలాతోచింది.

(ఇంకావుంది.)



విజ్ఞానవీధులు

"డాక్టర్"



5. పొగమంచులో ఏరంగు దీపము మంచిదీ?

రాత్రివేళ సముద్రమ్మీద పొగమంచు పట్టినప్పుడు నావికులకు నక్షత్రాలూ, ఆకాశమూ, సముద్రమూ, ఏవీ కనబడవు. అలాంటప్పుడు ఎదరనుంచి తమవైపువచ్చే నౌకలకి తమ నౌకవస్తున్నవైనం తెలియపరచడానికి నావికులు పెద్ద దీపం పెడతారు. ఇది ఏరంగు దీపమైతే ఎక్కువదూరం కనపడుతుందీ? అని ప్రశ్న.

నౌకమీద వున్న దీపపు వెల్తురు పొగమంచు కణాలవల్ల విరజిమ్మబడి, సూటిగా ప్రసరించలేక హీనమైపోతుంది! ఇతర నౌకలలో ఉన్నవారికి ఈ వెల్తురు ఒక మబ్బులాగ కనపడుతుంది గాని ఒక నౌకమీది లాంతరు వెల్తురులాగ కనపడదు. ఒక దీపపు వెలుగులాగ కనపడాలంటే, ఏరంగు వెల్తురు తక్కిన రంగులకంటె తక్కువగా విరజిమ్మబడుతుందో ఆరంగు దీపము వాడడము మంచిది.

గాలి కణాలు విరజిమ్మే నీలపు కిరణాల ప్రాబల్యము వల్లనే ఆకాశము నీలముగా కనపడుతుందని నిరూపించే ప్రయత్నంలో ర్యాలే విరజిమ్మబడి పోయిన కిరణాల కాంతిమత్వానికీ వాటి రంగుకీ గల సంబంధాన్ని గణితము చేసి కనుక్కున్నాడు. ఈ ర్యాలే సూత్రము ప్రకారము రక్తవర్ణ కిరణములు తక్కువగానూ, తరువాత వరుసగా నారింజ, పీత, హరితాది వర్ణముల కిరణాలు కొంచెం కొంచెం హెచ్చుగానూ విరజిమ్మబడతాయి. నావికులు ఎర్రరంగు దీపాన్ని వాడితే, ఆ రంగుకిరణాలు అన్ని రంగుల కిరణాలకంటే తక్కువ విరజిమ్మబడతాయి గనక ఆ దీపము ఎక్కువదూరము కనపడుతుంది. పొగమంచులో దీపగృహ దీపాలకూ, మోటారు దీపాలకూ కూడ ఎర్రని ఆచ్ఛాదనము వాడడము మంచిది. ఎర్రని దీపము ప్రమాదాన్ని సూచించడానికి ఇలాంటి వాడకమే పునాదేమో!

6. చెట్లలో స్వార్థము

చెట్లకు ఊహలూ ఉద్దేశాలూ వుంటాయా అన్నది వృక్షశాస్త్రజ్ఞులు అన్వేషించవలసిన సమస్య. కాని చెట్లకి మహాస్వార్థము వుందని మాత్రము కొంచెము గమనిస్తే తెలిసిపోతుంద.

చిన్న మొక్కలాగ కనపడి గోడకన్నములో వేళ్ళు దాచుకునే రావిమొక్క కొంచెం ఏమరినామంటే గోడలూ ఇళ్ళూ బద్దలు చేసేస్తుంది... వేళ్లే లేకపోవడమువల్ల ఇతర వృక్షాల శాఖలమీద ఆశ్రయము పొందిన బదనిక ఆ కొమ్మల్ని దొలుచుకుని ఆ చెట్లు వాటి కొమ్మలకోసము పంపిన రసాన్ని కాజేసి తాను మూడు పూలూ ఆరు కాయలుగా వృద్ధి అయిపోతుంది.. గట్టికాండము లేకపోయినా, సున్నితములైన మెలితీగలతో చెట్టు వెలుసు శరీరాన్ని తాకుతున్నట్టే కనిపించి, చెట్టుచుట్టూ ఎన్నిమార్లైనా తిరిగి, చివరికి నెత్తిమీది కెక్కి సూర్యరశ్మిని కాస్తా తామనుభవించేస్తాయి - తీగలూ పాదులూను.

తమ విత్తనాలు దూరదూరాలకి దొర్లి వంశవ్యాప్తి చెయ్యాలనే కోరికతో కొబ్బరీ, తాటీ, వెలగా, మారేడూ చెట్లు పండ్లను గుండ్రంగా తయారుచేసుకుంటాయి. పొరపాటున నీట్లోపడినా తేలిపోవాలని కొబ్బరీ, మారేడూ చెట్లు పళ్ళని తేలికగా తయారుచేస్తాయి కూడాను. ఈ ఉపాయం ఫలించడమువల్లనే పసిఫిక్కు దీవుల అంచులనంతటా కొబ్బరిచెట్లే కన

(47-వ పేజీ చూడండి)

సీలుఆన్సరు మడలను ప్రీమియర్‌బాంకిలో

బహుమతి రూ 10,000

MURALI CROSS WORDS

మురళి 1, 2, కాంపిటీషన్
GOVT REGD NO 189

ముగింపు తేది **22-5-52**

వరుస 1 కి నాలుగు అణాలు

మొదటి బహుమతి రూ. 7000 — MURALI — ఇతర బహుమతి రూ. 3,000

Closing Date 22-5-52 (Subject to Rules and Conditions.)

		జవాబులు 1	2
1	మురళి క్రాసువర్డ్సు ఇటువంటివారికిన్ని వెలుగు చూపించగలదు	పామరులు	సోమరులు
2	రూపవతులగు యువతులకు దీనిపై అభిలాష అనవసరము	శృంగారము	బంగారము
3	కోరపకురాని కోయ్యవంటిభర్తను దోవలో పెట్టు ప్రయత్నంలో ఎంతోమంది-పొందుతారు	విఫలము	చఫలము
4	అమాయకురాలైన భార్యను దీనితో మోసగించవచ్చని కొంతమంది ప్రముఖుల సూక్తి	కోటిమాట	నీటిమాట
5	ప్రాణంపోయినా ఇది పోగొట్టుకొనడానికి కొందరు అంగీకరించరు	ధనము	మానము
6	శృతిమించితే ప్రమాదకరముగా పరిణమిస్తుంది	మోహము	దాహము
7	యీ విషయములో మునిగియున్నవాడు యితరుల ప్రసక్తి మరచిపోవును	సంవాదన	సంపాదన
8	కొంతమంది స్త్రీలు దీనికి యెక్కువ ప్రాధాన్యత ఇస్తారు	బొట్టు	కట్టు
9	సంఘాన్ని విమర్శిస్తూ గొప్ప గొప్ప రచనలు సాగించే కవులకు కూడా యీఅలవాటు	త్రాగుడు	వాగుడు
10	——కలవారు తమకెప్పుడైన అవమానముజరిగితే ప్రతీకారము చేయకమానరు	బలము	చలము
11	పూర్వకాలపు చాలామంది బాలవితంతులకు యిది శరణ్యము	శరణము	భరణము
12	ఈరోజులలో సయితము దీని విలువ యితోధికముగనున్నది	ముత్యము	సత్యము
13	కొందరికి దీనినవసరము చాలా హెచ్చు	సుత్తి	కత్తి

మీ జవాబులు ఈ ఇండ్లయందు 1. 2 మూలముగాపూర్తి చేయుడు

1
2
3
4
5
6
7
8
9
10
11
12
13

పైనుండి కిందవరకు॥ జవాబులవరుస 1 కి 4 అణాలమాత్రం॥ రూపాయికి 5 వరుసలుపూర్తిచేయుడు

1 1 2 1 2 2 2 2 2 2 1 1 2 2

M.O.

పేరు..

అడ్రసు..

P. O. or M. O. No.........Col No.........మొత్తము రూ........ మొత్తం వరుసలు...C. V. No..............

In entering the Competition I agree to abide by the Competition Rules & Conditions and to accept the Competition Manager's decision as final and legally binding.

No. 14

Address Entries to: MURALI CROSSWORDS, PALMANER. (CHITTOOR DIST)

చెల్లాయికి ఉత్తరాలు: 15

బాబూ రాజేంద్రప్రసాద్

చెల్లాయీ! నీవు వ్రాసిన జాబు చేరింది. భారతరాజ్యాంగ వుపాధ్యక్షుపదవికి పోటీలేకుండా ఎన్నికైన డా॥ సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారి జీవితవిశేషాలు క్రిందటి నా వుత్తరంద్వారా తెలిశాయనీ; అందకు నీవు ఎంతో సంతోషించావనీ వ్రాశావు. నాకూ సంతోషమే. భారతరాజ్యాంగానికి అధ్యక్షుడు ఎవరు కాబోతున్నారని కదూ వ్రాశావు? నీ యీ ప్రశ్నకు నేను సమాధానం వూహించి వ్రాయనక్కరలేకుండానే, యీ వుత్తరం నేను వ్రాయటానికి మొదలుపెట్టక పూర్వమే అధ్యక్షుని ఎన్నిక ఫలితాలు బయల్పడటమూ, డా॥ రాజేంద్రప్రసాదుగారే ఎన్నిక కావటమూ హర్షించదగిన విషయాలు. అధ్యక్షునికి వుండే అధికారాన్ని గురించి క్రిందటి జాబులోనే వ్రాశానుకదూ. మన దేశ పరిపాలనాక్రమం అంతా ఆయన పేరటే జరుగుతుంది. అవసరమయినప్పుడు యీయన ప్రధానమంత్రిని కూడా బర్తరఫ్ చేయగలరని యిదివరకే ఒకసారి నీకు చెప్పానుకూడా! పరిపాలనకు సంబంధించిన విషయాలు అలావుంచినా, మన దేశంలో సంగీతము, చిత్రలేఖనము, నృత్యము, కవనము మొదలైన కళలలో విశేషపాండిత్యం సంపాదించిన వ్యక్తులను యీయన సన్మానిస్తున్నారు. అంటే పూర్వపు రాజుల ఆస్థానాలలో కళాకారులకు



సన్మానాలు జరిగినట్లే, యీనాడూ అధ్యక్షునిద్వారా కళలకు ప్రోత్సాహము, కళాకారులకు గౌరవము లభిస్తున్నాయి.

ఈ అధ్యక్షపదవికి మించిన హోదా మన ప్రభుత్వంలో మరేదీ లేదు. ఇంతటి గౌరవంతో కూడుకొన్న పదవిని అలంకరించే వ్యక్తి ఎంతటి ప్రతిభావంతుడు కావాలి? ఏ వ్యక్తి ఏ పదవిలోవున్నా, ఆ పదవిపట్ల సహజంగా ప్రజలకు వుండే గౌరవమే కాక, తాను వ్యక్తిగతంగా గౌరవనీయమైన స్వభావం కలవాడైనప్పుడే ఆ పదవిలో ఆ వ్యక్తి ప్రజాభిమానాన్ని పొందగలడు. భారతరాజ్యాంగ అధ్యక్షతను నిర్వహించటానికి అవసరమైన వ్యక్తిసౌశీల్యం గలవారు డా॥ రాజేంద్రప్రసాద్. అధ్యక్షపదవికి పోటీ అంటూ జరగటం భారతదేశ చరిత్రలో యిదే తొలిసారి. ఇంత తీవ్రంగా 5 గురు వ్యక్తులు పాల్గొన్న పోటీలో రాజేంద్రప్రసాద్‌గారు నెగ్గారంటే అందుకు ముఖ్యకారణం వ్యక్తిగతంగా ఆయనకు గల సౌశీల్యము, సౌజన్యతయే.

ఈయన జీవిత విశేషాలను కూడా నీకు తెలియచేయాలనుకొంటున్నాను. డిశెంబరు 3, 1884 లో యీయన బీహారురాష్ట్రంలో జన్మించారు. కలకత్తా ప్రెసిడెన్సీ కాలేజీలో విద్యాభ్యాసం చేసి ఎం. ఏ., ఎల్. ఎల్. బి. డిగ్రీలు పొందారు. 1908 లో ముజఫర్‌పూర్‌లోని ఒక కాలేజీలో ఇంగ్లీషు ప్రొఫెసర్‌గా పనిచేశారు. 1911 నుంచి 16 వరకు కలకత్తా హైకోర్టులోను 1916 నుంచీ 0 వరకు పాట్నాహైకోర్టులోనూ ప్లీడరుగా పనిచేశారు. 1920 నాటికి మహాత్మాగాంధీజీ నాయకత్వాన దేశదాస్య విమోచనోద్యమం వున్నతస్థాయినందుకొన్నది. బొంబాయిరాష్ట్రంలోని చంపారన్ అనేచోట రైతులు ఎక్కువగా నీలిమందు పండించేవారు. ఆంగ్లేయులు యీ భూములపై ఎలాగో హక్కులు సంపాదించి రైతులచేత నిర్బంధంగా పనిచేయించుకొని, అతిహీనమైన వేతనాలుయిచ్చేవారు. అసలే వారి పరిస్థితి అంత అధ్వాన్నంగా వుండగా ఒక ఏడాది వానలు బొత్తిగా కురవక పంటలు పాడైనాయి. ప్రభుత్వం తెల్లదొరల ప్రభుత్వం కనుక తమజాతి పెట్టుబడిదారులకు నష్టంరావటం వారికి

యిష్టం లేదు కనుక అక్కడ పంటలు పాడుకాలేదనే అధికారుల చేత రిపోర్టులు వ్రాయించింది. రైతులు పన్నులు కట్టక తప్పలేదు. క్షామానికి గురిఅయిన వీరికి యీ పన్నుల బాధ తప్పకపోయేసరికి గోలపెట్టారు. గాంధీజీ అప్పుడు యీ విషయంలో కల్పించుకొని యీ రైతులచేత సత్యాగ్రహం చేయించారు. బహిరంగంగా కాకపోయినా, చాలామంది రైతులు యివ్వవలసిన పన్నులను ప్రభుత్వం కొట్టివేసింది. ఈ వుద్యమం జరిగే రోజుల్లో రాజేంద్రప్రసాద్‌గారు పాట్నా హైకోర్టులో తన అన్నతో పాటు ప్లీడరుగా పనిచేస్తున్నారు. ఉద్యమ ఆశయం తెలుసుకొని, రాజేంద్రప్రసాద్‌గారు గాంధీజీతో చేరి ఆనాటినుంచీ దేశసేవకే జీవితాన్ని అంకితంచేసుకొన్నారు. నిక్షేపంలా కొనసాగుతున్న న్యాయవాద వృత్తిని జాతీయవుద్యమంలో పాల్గొనేందుకుగాను యీయన వదలివేస్తానన్నప్పుడు, యీయన అన్నగారు అడ్డు చెప్పారట కానీ, దానిని యీయన లెక్కచేయలేదు. ఆరోజు మొదలుకొని యీయన అకళంకమైన దీక్షతో జాతీయోద్యమంలో అపారమైన కృషిచేశారు. అఖిలభారత కాంగ్రెసు కార్యదర్శిగాను, కార్యవర్గసభ్యుడుగాను పనిచేశాక 1932, 34, 39, 47 సంవత్సరాలలో మొత్తం నాలుగుసార్లు అఖిలభారత కాంగ్రెసు అధ్యక్షుడుగా ఎన్నికైనారు. సహాయనిరాకరణోద్యమంలో పాల్గొన్న ఫలితంగా యీయన ఎన్నోసార్లు జైలుశిక్ష అనుభవించారు. చాలా ఏండ్లుగా వుబ్బసంవంటి వుతుకుష్టపు వ్యాధితో అవస్థపడుతూ కూడా యీయన దేశంకోసం ఎన్నిమార్లయినా జైలుకు వెళ్లి, అక్కడి బాధలన్నీ అనుభవించటానికి వెనుకాడలేదు. చిట్టచివరిసారి 1942 ఆగస్టులో జైలుకు వెళ్ళినవాడు 1945 లో కానీ విడుదల కాలేదు. ఈలోగా ఆయన ఆవ్యాధితో ఎంత బాధపడ్డారో వర్ణించలేను. 1946, 47 లలో కేంద్రమంత్రివర్గంలో ఆహార వ్యవసాయశాఖల మంత్రిగా పనిచేశారు. ఆయన తరువాత మరెందరో ఆహారశాఖ మంత్రులు అయినారు. వారిలో ప్రతిఒక్కరూ ఆ శాఖనిర్వహణబాధ్యత పైన వేసుకొన్నందుకు ప్రజలవల్ల విమర్శలకు కాచుకోవలసివచ్చింది. కానీ యీయన ఆహారమంత్రిగా వున్నప్పుడు మాత్రం ఆ శాఖను గురించి విమర్శించినవారు ఎవ్వరూ లేకపోయారు. మనదేశం స్వతంత్రమయ్యాక క్రొత్త రాజ్యాంగాన్ని రచించేందుకుగాను 1946 డిశెంబరు


(46-వ పేజీ చూడండి)



"తాతా! నీ నోరేదీ??"



అజంతా వారి 'మయూరిభామ' లో సులోచన.



శుభోదయా వారి "ఆదర్శం"లో తండ్రి దయానిధి (గౌరీనాథశాస్త్రి) వద్ద గారాం పోతున్న శశి (సావిత్రి)

తారలపై గాలిదుమారం

ఇటీవల తారలమీద నిర్మాతలూ, నిర్మాతలమీద తారలూ, వారి అభిమానులు వాదప్రతివాదాలు జరుపుతున్నారు. తారలు విపరీతంగా డబ్బు దోచుకుంటున్నారని, చిత్రనిర్మాణాన్ని ఆలస్యం చేస్తున్నారనీ, నిర్మాతలని నానావిధాల ఇబ్బందులు పెడుతున్నారనీ ఒక పక్షంవారన్నారు. ఒక తారను వేరు వేరు చిత్రాలలోకి ఒకేసారి బుక్ చేసుకోవటం నిర్మాతలదే తప్పనీ, ప్రముఖతారలను తమ చిత్రంలోకి తీసుకుని వారి ద్వారా డబ్బు చేసుకుందామని నిర్మాతలే దురాశ పడుతున్నారనీ మరొక పక్షంవారన్నారు. కొందరు పూర్తిగా తారలదే తప్పనీ, మరి కొందరు పూర్తిగా నిర్మాతలదే తప్పనీ అభిప్రాయపడారు. నిజానికి ఉభయులను విమర్శించటానికి వీలున్నది.

ప్రతి చిత్ర నిర్మాత తన చిత్రంలో ప్రముఖతారలు ఉండాలని, వారి ద్వారా విశేష లాభాలు ఆర్జించాలని ఆశపడతాడు. ఇందువల్ల ఒకే తార ఒకేసమయంలో అనేక చిత్రాలలో నటించవలసి రావటం, ఇందువల్ల ప్రతి చిత్రమూ నిర్మాణంలో ఆలస్యానికి, అధిక వ్యయానికి లోనుకావటమూ జరుగుతోంది. ఇందువల్ల ఆ తార ఏ చిత్రం పైనా కూడా శ్రద్ధాసక్తులు కేంద్రీకరించలేకపోవటం, తనను తనే అనుకరించుకోవటం, అన్ని చిత్రాలూ చప్పగా ఉండటమూ కూడా జరుగుతోంది. సాహసవంతుడైన ఏ నిర్మాతో ఒక కొత్త వ్యక్తిని తీసుకొచ్చి తారగా చేస్తాడు. ఆ తారపై ప్రేక్షకులకు మోజు వున్నదనే అభిప్రాయంతో మిగతా నిర్మాతలు ఆ తారపైకే ఎగబడతారు. తమంతట తాము కొత్త తారలను సృష్టించేందుకు ప్రయత్నించరు.

అలాగే తారలు కూడా ఒక చిత్రంలో నటించడానికి ఒప్పుకుని ఇంకా అనేక చిత్రాలలోకి కూడా అదేసమయంలో బుక్ కావడానికి ఒప్పుకుంటారు. ఎందుకు? డబ్బుకోసమే. చిత్రనిర్మాత తారలద్వారా సొమ్ము చేసుకోవాలని ఎలా చూస్తాడో, అదే విధంగా తారలుకూడా అనేకమంది నిర్మాతలద్వారా సొమ్ము చేసుకోవాలని చూస్తారు. ఇందువల్ల కళావిషయంగా తమ ప్రతిభ ఎంత నష్టపడుతున్నదీ, ప్రతిష్ఠ ఎంత దెబ్బతింటున్నదీ ఆలోచించరు. ఒక


చిత్రంలో అమోఘమైన నటనాసామర్థ్యం చూపించిన తార మరొక చిత్రంలో అత్యసహ్యంగా నటిస్తుంది. దీనికి ప్రత్యేకంగా తారలదా, నిర్మాతలదా బాధ్యత?

ఈ సమస్య ఒక్క తారలకీ, నిర్మాతలకీ మాత్రమే సంబంధించిన సమస్య కాదు. ప్రస్తుతం మనదేశంలో దర్శకులు, సంగీతదర్శకులు, కెమేరా దర్శకులు మొదలైనవారుకూడా ఒకేసారిగా అనేక చిత్రాలలో పనిచెయ్యటం మామూలైపోయింది. ఒకేసారి మూడునాలుగు చిత్రాలకు దర్శకత్వం నిర్వహించే దర్శకుడు ఎంత మానవాతీతమైన హైరానపడితే ఆచిత్రాలన్నీ ఉత్తమచిత్రాలుగా తయారవ్వాలి? అందుకే ఒక అపూర్వ చిత్రాన్ని సృష్టించిన దర్శకుడు దానితోపాటు మరొక చచ్చు చిత్రాన్ని కూడా సృష్టించటం జరుగుతోంది. ఇదే సమస్య సంగీతదర్శకులకుకూడా వర్తిస్తుంది ఒకేసారి నాలుగు చిత్రాలకు సంగీతం రచించే మ్యూజిక్ డైరెక్టరు తనరాగాలను తనే అనుకరించి అన్నిటినీ చవక చేసేస్తాడు. అలాగే పాటలు, మాటలురాసే రచయిత కూడా

స్టార్ సిస్టమ్ (తారలపద్ధతి) అనేది ఒక్క ఛటీనటులలోనే కాక దర్శకులు, సంగీతదర్శకులు, స్క్రిప్టు రచయితలూ మున్నగువారిలో కూడా వ్యాపించిందని దీన్నిబట్టి స్పష్టమవుతుంది. దీనికి బాధ్యత ఏ ఒక్కరిమీదా వేసి లాభంలేదు చిత్రనిర్మాతల కెంత ధనాశఉందో, దర్శకులు మొదలైన వారికి కూడా అంతే ధనాశ ఉంటుంది; ఉంది. చివరికి చిత్రం ఆర్థికంగా దెబ్బతింటే నష్టపడేది తారలూ, తతిమా వారూ కాదు. పెట్టుబడిపెట్టిన నిర్మాత, డిస్ట్రిబ్యూటర్లు.

ఈ సమస్య పరిష్కారం కావటానికి ఏ ఒక తారగాని, ఏ ఒక దర్శకుడుగాని "ఆదర్శప్రాయం"గా ప్రవర్తించినంత మాత్రాన లాభంలేదు మన సంఘ వ్యవస్థ పోటీపై ఆధారపడి నడుస్తున్నది. "నేను ఒక చిత్రంలో నటిస్తున్నాను. గనుక ఇంకే చిత్రంలోకీ బుక్ కాను," ఒక తార నిరాకరిస్తే ఇంకో తార అంగుకొప్పుకొని మరుక్షణంలో కాంట్రాక్టురాసేస్తుంది. కనుక సినిమా పరిశ్రమలో ఉన్న యావన్మందీ సంయుక్తంగా సమావేశమై పరిష్కరించుకోవలసిన సమస్య ఇది. పోటీ ప్రాతిపదికపై నడుస్తున్న సినిమా పరిశ్రమలో సంయుక్తంగా సమస్యాపరిష్కారం జరిగే అవకాశం ఉన్నట్లు కనిపించదు. ఇటీవల మద్రాసులో సమావేశమైన భారత ఫిల్ము ఫెడరేషన్ కార్యవర్గంవారు చిత్రపరిశ్రమ నెదుర్కొంటున్న సమస్యలను చర్చించారు. వచ్చేనెలలో నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు, ప్రదర్శకులు, మిగతావారు బొంబాయిలో సమావేశమై ప్రధాన సమస్యలమీద నిర్ణయాలు చేయనున్నారు.

ముఖ్యంగా ఫిల్మురంగంలో క్రమశిక్షణ, అంతరంగికంగా ఒక క్రమపద్ధతి నెలకొల్పటానికి ప్రయత్నించటంకూడా వారి ఆశయాలలో ఒకటి ఆ సందర్భంలో వారు చిత్రనిర్మాణ వ్యయాన్ని, అలస్యాన్ని విపరీతం చేస్తున్న "తారల పద్ధతి"ని గూర్చి కూడా చర్చించి ఒక సమాధానానికి రావటం అవసరం ఈ సమస్యను చర్చించటానికి బొంబాయి సమావేశం అనుకూలమైన సందర్భం కూడాను ★



ఈ నెల 3 వ తేదీన దక్షిణభారత ఫిల్ము వాణిజ్యమండలి ఆధ్వర్యాన, శ్రీ ఎ. రామయ్యగారి అధ్యక్షతన మద్రాసులో మద్రాసురాష్ట్ర సినిమాప్రదర్శకుల ప్రథమ మహాసభ జరిగింది



పీపుల్స్ వారి "పల్లెటూరు"లో చంద్రం (రామారావు) సుగుణ (సావిత్రి)ల మధ్య పరస్పరాకర్షణలో ఒక సన్నివేశం.

సినిమా వార్తలు

రాజాప్రొడక్షన్సు పేరిట డా॥ జి రాజారావుగారు "పుట్టిల్లు" అనే సాంఘిక చిత్రం తీస్తున్నారు. డా॥ రాజారావు చిత్రంలో దర్శకత్వం, ప్రధాన పాత్ర కూడా నిర్వహిస్తారు మాటలు, పాటలు సుంకర, వాసిరెడ్డి రాస్తున్నారు. సంగీతం మోహనదాసు, చలపతిరావు కెమేరా వి ఎస్ రెడ్డి సురభి కమలాబాయి, జమున (నాయిక) రమణి, పెరుమాళ్, రామలింగయ్య, ఎమ్. రాధాకృష్ణమూర్తి, సి కుటుంబరావు మున్నగువారు నటిస్తున్నారు. స్టూడియో వరసూ.

ఈనాటి సంఘంలో స్త్రీకి ఆస్తి హక్కులు లేనందున జరుగుతున్న అన్యాయాన్ని చిత్రించడానికి ఈ చిత్రంలో ప్రయత్నం జరుగుతుందట.

* * *

ప్రసాద్ ఆర్టు పిక్చర్సు వారు తమ కొత్త చిత్రానికింకా పేరు పెట్టలేదు ఇప్పటికి మూడురీళ్లు పూర్తిఅయినవి. ఈ ఈ చిత్రంలోకి పుష్పవల్లి, కుమారి, సురభి బాలసరస్వతి, ఎస్. వి. రంగారావు, బుక్ అయ్యారు దర్శకుడు ప్రసాద్ చిత్రంలో నటిస్తున్నారు. వరదరాజనాయుడు అను రచయిత వ్రాసిన ఒక తమిళ నవల ఈ చిత్రంలో కథగా స్వీకరించబడిందట. కళాదర్శకత్వం శేఖర్, సంగీతం రాజేశ్వరరావు, కెమేరా ఆది ఇరానీ నిర్వహిస్తున్నారు.

* * *

యువావారి "టింగ్ రంగా" ఈనెల 25 న విడుదల కాగలదని వినికిడి. పక్షి



రాజ్యాప్రొడక్షన్సు వారి "పుట్టిల్లు"లో కొత్తతార జమున.

రాజా వారి "కాంచన" తెలుగుచిత్రం 26 న విడుదల కాగలదట. ప్రతిభా వారి "చిన్నకోడలు" ఈ నెల ఆఖరు వారంలోనో, జూన్ మొదటి వారంలోనో విడుదల కాగలదట. ఇందులో జి ఎన్. స్వామి, కుమారి, కృష్ణకుమారి, జి నారాయణరావు నటిస్తున్నారు. సంగీతం అశ్వత్థామ. దర్శకుడు, నిర్మాత ఘంటసాల బలరామయ్య.

* * *

నిర్మాత కె ఆసిఫ్ హిందీ, అరవం, ఇంగ్లీషు భాషలలో అనార్కలీ–సలీం ప్రణయగాథను తెరమీద కెక్కిస్తున్నారు. పృథ్వీరాజు అక్బర్ గాను, గుర్గాఖోశే అక్బర్ భార్య జోధ్ బాయిగాను, దిలీప్ కుమార్ సలీంగాను, నూతన్ అనార్కలీ గాను నటిస్తున్నారు. నౌషద్ సంగీతం రచిస్తున్నారు.


నేషనల్ ఫిలిమ్స్ అనే కొత్తసంస్థ "జాగీర్" అనే హిందీచిత్రం తీస్తున్నది. ఇందులో ప్రసిద్ధనటులు బలరాజ్ సహానీ నాయకపాత్ర, మీనాచిట్నీస్ నాయిక పాత్ర ధరిస్తున్నారు కిషన్ చందర్ స్క్రిప్టు వ్రాస్తున్నాడు

రాజ్ కపూర్ "అజంతా" అనే చారిత్రిక చిత్రం టెక్నికలర్ లో తీస్తున్నారు. హిందీ, అరవం, ఇంగ్లీషులలో తయారయ్యే ఈ చిత్రానికి సుమారు 60 లక్షలు ఖర్చు కాగలదట. రెండువేల ఏళ్ళకిందటి భారతదేశంలో బౌద్ధమత ప్రభావం, సంస్కృతి ఎలా ఉండేదో ఈ చిత్రంలో ప్రతిబింబించబడుతుందట రాజ్ కపూర్, నర్గీస్ నాయక నాయిక పాత్రలు ధరిస్తారు

బంకిం చంద్రచటర్జీ నవల కపాలకుండ



శ్రీ ఎన్ టి రామారావు గారు గుడివాడ గౌతమబుద్ధ హాస్టల్ దర్శించినప్పుడు తీసినఫోటో.
ఎడమనుంచి–ఎన్. టి. రామారావు, జి. వరలక్ష్మి, బేబీవీణ, కొజవెంట్రామయ్య.



రాజా ప్రొడక్షన్సువారి "పుట్టిల్లు"లో బుర్రకథదళం, లక్ష్మీనరసయ్య, నాజర్, రామకోటి

లను ఇదివరలో న్యూథియేటర్స్ వారు చక్కని చిత్రంగా నిర్మించారు మళ్ళీ అదే కథను అర్ధేందు ముఖర్జీ బెంగాలీలోను, అమర్ దత్త అనే నిర్మాత హిందీలోనూ వేర్వేరుగా చిత్రం తీస్తున్నారట

అమెరికాలో టెలిమీటర్ అనే కొత్త యంత్రాన్ని కనిపెట్టారట దీని సహాయంతో ఇళ్ళలో ఉండేవారు ఇళ్ళలోనే ఉండి తమ కిష్టంవచ్చిన సినిమాహాలులో ప్రదర్శించబడే సినిమాను చూడగలరట టెలివిజన్, సినిమా ఈ రెంటి సంయోగంతో టెలిమీటర్ యంత్రం కనిపెట్టారట టిక్కెట్ డబ్బు యంత్రంలో పడేస్తే యంత్రానికే అమర్చిఉన్న తెరమీద సినిమా పడుతుందట

మద్రాసులోలాగే బొంబాయిలోకూడా ఆడ నిర్మాతలు ఎక్కువ అవుతున్నారు గీతబాలి, మధుబాల మొదలైన వారిని చూసి నళినీజయవంత్ కూడా స్వంత చిత్రం ప్రారంభించింది ఈమె "ఊంచ్ హవేలీ" అనే చిత్రం తీస్తున్నది

విజయభట్ నిర్మిస్తున్న "బాయ్‌జూ బావ్రా" చిత్రానికి నౌషద్ శాస్త్రీయ హిందూస్థానీ సంగీతం రచిస్తున్నాడు. అక్బర్ ఆస్థానగాయకుడూ తన్‌సేన్‌కు, బాయ్‌జూ బావ్రా అనే మరొక గాయకునికి జరిగిన సంగీతయుద్ధం ఈ చిత్రంలో కథావస్తువు సురేంద్ర తాన్‌సేన్‌గాను, భారత్ భూషణ్ బాయ్‌జూ బావ్రాగాను నటిస్తున్నారు పాకిస్థానీ గాయకుడు బడే గులాం అలీఖాన్ సురేంద్రకు, భారతీయ గాయకుడు ఉస్తాద్ అమీర్ ఖాన్ భారత్ భూషణ్‌కు ప్లేబాక్ పాటలు పాడితారట

ప్లేబాక్ గాయకుడు ముకేష్ ఇకనుండి ప్లేబాక్ మానివేసి తెరమీదికి రాబోతున్నాడు. చిత్రకార్ వారి 'మషూకా'లో ప్రముఖగాయకి సురయాతో కలిసి ప్రధాన పాత్ర ధరిస్తున్నాడు త్వరలో విడదలకాబోతున్న అనిల్ పిక్చర్స్ వారి "షీషమ్"లో ముకేష్ ఆఖరుసారిగా ప్లేబాక్ పాటలు పాడుతున్నాడు.

ఈ సంవత్సరం మార్చి 20 న హాలీవుడ్‌లో జరిగిన "ఆస్కార్" బహుమతుల పోటీలో మెట్రో గోల్డ్విన్ మేయర్ వారి *"An American in Paris"* అనే చిత్రం 1951 సంవత్సరపు ఉత్తమచిత్రంగా పరిగణింపబడింది ఉత్తమ చిత్రంగానే కాక, సంగీతం, దుస్తుల అలంకరణ, కథ, కళాదర్శకత్వాలకు కూడా ఈ చిత్రానికి వేర్వేరు బహుమతులు లభించాయి ఈ చిత్రనిర్మాత ఆర్థర్ ఫ్రీడ్ ఉత్తమ విదేశీయచిత్రం బహుమతి జపాన్‌నుండివచ్చిన "రషోమోన్" అనే చిత్రానికి పోయింది. ఇటీవల మనదేశానికి వచ్చిన జపానీస్ చిత్రం "యూకీవారీసూ"కంటే బాగున్నదట ఈచిత్రం

చెల్లాయికి ఉత్తరాలు

(39-వ పేజీ తరువాయి)

16 న ఒక ప్రత్యేక సభ ఏర్పడింది. దీనికి రాజేంద్రప్రసాద్‌గారే అధ్యక్షుడుగా ఎన్నికైనారు. పాత రాజ్యాంగం 1950 జనవరి 26 తో అంతమైంది. అంతటితో మన దేశములో గవర్నరుజనరలు, వైస్రాయి హోదాలుకూడా అంతమైనాయి. నాటినుంచీ భారతరాజ్యాంగాధినేత అధ్యక్షుడు. ఆ పదవిని నాటినుంచీ రాజేంద్రప్రసాద్‌గారే నిర్వహిస్తున్నారు.

జాతీయోద్యమంలో యింతటి ప్రముఖ పాత్రను నిర్వహించటమే కాక యీయన బీహార్ లో భూకంపం వచ్చినప్పుడు అందువల్ల బాధపడ్డవారికోసం ఎంతో కష్టపడ్డారు. నేడు జాతీయభాషగా వెలసిన హిందీ యింత ప్రచారంలోకి రావటానికి యీయన చేసిన కృషి కూడా కొంత కారణమే. పత్రికా రచనలలోనూ, గ్రంథరచనలలోనూ యీయనకు అపారమైన ఆసక్తి వున్నది.

ఈవిధంగా నిరంతర ప్రజాసేవ చేస్తూ, ప్రజలకు ఆత్మీయుడైన వ్యక్తియే మరొక 5 ఏండ్లపాటు భారతరాజ్యాంగ అధ్యక్షుడుగా వుండబోతున్నందుకు మనమంతా హర్షించాలి. ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగివున్నట్లయితే, అందువల్ల మన భారతీయులు రాజేంద్రప్రసాద్‌గారిని గౌరవించటంకంటే, తిమనే తాము గౌరవించుకొన్నట్లు అయ్యేది. ప్రస్తుతం మన దేశంలో ఏర్పడిన రాజకీయ వాతావరణంలో అట్టి గౌరవప్రదమైన అవకాశం చేయిజారిపోయినందుకు చింతించవలసి వున్నది.

—వి. ఎస్. ★

మామకు మొగుడు

(34-వ పేజీ తరువాయి)

అల్లుడితో ముద్దు ముచ్చట తీర్చుకోవాలంటే పెద్ద అడ్డంగా వుంది.

సాధారణంగా అత్తలకి ఎన్నో కోరికలుంటై. ఏమన్నా అల్లుడికి చేసిపెట్టుకోవాలని ఎప్పటినుంచో అనుకుంటుంటారు. ఎన్నాళ్లకీ వదల్లేదు సీతయ్య. పోనీ—వేరు బంతుల్లో అయినా కూర్చోరే! అల్లుడికి పెట్టినవన్నీ యీయనకుగూడా పెటక తప్పటంలేదు.

ఎన్నాళ్ళని భరిస్తారు? అందులో ఏమంత వున్నవాళ్లూ కాదాయను! ఈపీడ ఎలా వదిలించుకోవాలా అని ఎదురు చూస్తున్నారు.

ఒకనాటి సాయంకాలం అందరూ వాకిట్లో అరుగుమీద కూర్చున్నారు.

ఆవూరి పురోహితుడు—బాగా వయస్సు చెల్లిన బ్రాహ్మడు కర్ర ఊత వేసుకుంటూ ఎక్కడికో పోతున్నాడు. వీళ్ల యిల్లు కోలాహలంగా వుండటం చూచి ఆగాడు.

"రండి అన్నయ్యగారూ!" అన్నది మా అమ్మమ్మ. మంచం వాల్చింది.

పొట్ట తడువుకుంటూ వచ్చి అందర్నీ పరకాయించి చూచాడు ఆయన.

అరుగుదగ్గరికి పోయాడు. సీతయ్యవైపు, మానాన్నవైపూ వేలు చూపిస్తూ మా తాతతో యిలా అన్నాడు.

"శాస్త్రిలవారూ! ఈయన ఎవరు, ఆయనెవరు? ఇందులో మీ అల్లుడెవరు?"

మా తాతకి అసలే కోపంగా వుంది సీతయ్యమీద. ఇలా అడగడంతో రెచ్చిపోయాడు.

"ఆ ఎర్రటి అబ్బాయేమోనా కూతురి మొగుడు; ఇక-ఈ గుంజకు ఆనుకుని వున్నాడే, ఆయన నా మొగుడు," అనేశాడు.

తల కొట్టివేసినట్లయింది సీతయ్యకి. ఇక ఇక్కడ వుండటం ఏమాత్రం మర్యాదకాదని నిశ్చయించుకున్నాడు. అందరూ సద్దుమణిగాక: "సరే సీతయ్యా, నీవింక వుండటం బాగుల్లేదురా. ఇంక ఐదురోజులుండి నేనూ వస్తాలే." అన్నాడు నాన్న.

"పదహారురోజుల పండగని నీవు ఒక్కడివే కుమ్మేస్తావట్రా?" అన్నాడు సీతయ్య బిక్కముఖంతో.

"ఏం చేస్తాంరా, నీవే చెప్పు."

"సరే ఏం చేస్తాం"

మర్నాడు చీకటితోనే సీతయ్య ప్రయాణం కట్టాడు. మళ్ళీ ఆవూరి తట్టుకు అప్పటికీ యిప్పటికీ పోలేదు.

★

హకల్ బెరీ ఫిన్

(31-వ పేజీ తరువాయి)

"అరె. సిడ్! నువ్వేనా? ఓరి దొంగా! ఎంత నాటకం ఆడావు? మమ్మల్నందర్నీ ఏడిపించా లనుకున్నావా?" అని శాలీపిన్ని టామ్‌ను పట్టుకుని కావిలించుకుని ముద్దులు కురిపించింది. (సిడ్‌సాయర్ టామ్‌సాయర్ తమ్ముడు)

"సిడ్! నువ్వు వస్తావనుకోలేదు. టామ్ ఒక్కడే వస్తున్నాడని పోలీఅక్కయ్య రాసింది."

"అవును. మొదట్లో టామ్ ఒక్కడే బయల్దేరాడు. నన్నుకూడా పంపించమని పెద్దమ్మని బతిమాలాను. చివరికి పంపించటాని కామె ఒప్పుకుంది. మేమిద్దరం కలిసే వచ్చాము. మిమ్మల్ని కాసేపు తమాషా చెయ్యాలని టామ్‌ను ముందు పంపించి తరవాత నేను వచ్చాను," అన్నాడు టామ్.

ఆరాత్రి భోజనాల సమయంవరకూ జిమ్ ప్రస్తావన ఎవరూ తీసుకురాలేదు. మాఅంతట మేమే సైలాస్‌గారి నడిగితే అనుమానిస్తాడని అడగలేదు. రాత్రి భోజనాలదగ్గిర శాలీపిన్ని కొడుకులలో ఒకడు తండ్రి నడిగాడు:

"నాన్నా! ఇవ్వాళ మన ఊళ్లో 'సింహగర్జన' నాటకం వేస్తున్నారట. మేము వెళ్లద్దా?"

"నాటకంలేదు గీటకం లేదు. వాళ్లెవరో దొంగవెధవలట. మోసంచేసి డబ్బు వసూలు చెయ్యటమే గాని నాటకం వెయ్యరట. అసలివ్వాళ వాళ్లని పట్టుకు తన్నాలని ఊళ్లోవాళ్లంతా ప్లాను వేశారు," అన్నాడు సైలాస్ ఫిలిప్స్.

ఈ మాటలు విని మా దొంగ జమీందారు, దొంగడాఫిన్‌ల పని ఇవ్వాల్టితో ఆఖరనుకున్నాను. వాళ్లు దొంగవెధవలన్నమాట నిజమే కాని వాళ్ల మీద నా కేటువంటి కోపమూ లేదు. వాళ్ల నెలాగైనా రక్షించాలనుకున్నాను. ఆ రాత్రి టామ్‌కూ, నాకు ఒక గదిలోనే పక్కలు వేశారు. అంతా పడుకున్నాక టామ్‌ను లేపి కిటికీగుండా దూకి రోడ్డు మీదికి వచ్చాము. జమీందారును, డాఫిన్‌ను ముందే రానున్న అపాయాన్నిగూర్చి హెచ్చరించాలని నా ఉద్దేశ్యం. మేము సగందూరం వెళ్లామో లేదో పెద్ద గుంపు ఎదురైంది. గుంపు మధ్యలో జమీందారు, డాఫిన్ ఉన్నారు. వంటినిండా సున్నపుబొట్లు, తలకి ఈకల కిరీటం పెట్టి గాడిద లెక్కించి ఊరేగిస్తున్నారు. మధ్య మధ్య చురకలు తగిలిస్తున్నారు. వాళ్ల దుస్థితి కెంతో విచారం కలిగింది. మనుషులు ఒకరినొకరు ఎందు కంత క్రూరంగా హింసించుకుంటారో నా కర్థం కాలేదు. ఆ ఇద్దరు మోసగాళ్లనిగూర్చి, వారి 'సింహగర్జన' నాటకాన్నిగూర్చి టామ్‌కు చెప్పాను. నా ప్రయాణం, నాకు కలిగిన విచిత్రానుభవాలు కూడా కొంతవరకూ చెప్పాను. టామ్ నేను మా వూరునుంచి పారిపోయాక, నేను ఖూనీ చెయ్యబడ్డానని అంతా ఎలా నమ్మింది, జిమ్ పారిపోయినప్పుడు ఊళ్లో ఎంత అలజడి రేగిందీ చెప్పాడు. మా నాన్న ఎక్కడికో వెళ్లిపోయి మళ్లీ తిరిగి రాలేదని కూడా చెప్పాడు.

(ఇంకా వుంది)

విజ్ఞాన వీధులు

(36-వ పేజీ తరువాయి)

పడతాయి. గురివింద చెట్టు మహా టక్కరి. విత్తనాలని ఎర్రగా పళ్ళలాగు తయారుచేసుకుంటుంది. పక్షులు వీటిని కరుచుకుపోయి తమ గూళ్లలో పెట్టుకుని, అవి పళ్లు కాదని తెలుసుకుని అవతల పారేస్తాయి. ఆ గింజలు అక్కడ మొలకెత్తుతాయి. ఆముదముచెట్టు తన గింజల్ని పురుగుల్లాగు తయారుచేసి పిట్టల్ని ఇలాగే మోసగిస్తుంది. రేగు, బంకనక్కెరి, కుంకుడు చెట్లు తమ గింజలు జీవజంతువుల శరీరాల కంటుకుని ఖర్చులేని ప్రయాణము చెయ్యడానికని వాటి చుట్టూ జిగురు పూత పెడతాయి. పల్లేరు మహా దుష్టు. తన విత్తనాలకి ముల్లు అమరుస్తుంది. నడుస్తున్నప్పుడు అవి గుచ్చుకుంటే తీసి పారేస్తాము. ఆ కాయ అక్కడ మొలకెత్తుతుంది. ఇంతకంటె రాక్షసపుమొక్కలున్నాయి. అవి పువ్వుల్ని మాత్రం ఎత్తుగా ప్రదర్శించి, మకరందంకోసం వచ్చిన పురుగుల సాయమువల్ల పరాగ సంపర్కముపొంది, ఆ పురుగులు దిగువకి వచ్చి ఆకులమీద వాలగానే పట్టి నెత్తురు పీల్చేస్తాయి!

★

పనిలేదు తీరుబడిలేదు

(26-వ పేజీ తరువాయి)

చెయ్యిమాట్లకూ, యీ (*Twenty - Four - hours - Government - Servants*) ఇరవై నాలుగు గంటలూ సర్కారు నౌకర్లమని చెప్పుకుంటూ, తామేదో ఘన కార్యాలు చేసి పుల్లారు తూటు పొడుస్తున్నామనుకుని విఱ్ఱవీగే "వీరోఫ్సర్సు" మహానాధులంతా, వారి భార్యలు, రోజూ ఇంట్లోపడే పాటులో కోట్యంశముకూడా పడడంలేదనీ, గవర్నమెంటు వీరికి దండుగ జీతా లిస్తున్నదనీ, ఢంకా బజాయించి చెప్పగలను. కాదనగలిగితే అనండి మీరు" అన్నారు పద్మ.

"మీ మనస్సు నొప్పిస్తానేమో అని జంకుతున్నానుకాని, ఇంకెవళ్లైనా యీ మాటలనిఉంటే, ఇదంతా పచ్చి బూకరింపు అనడానికి ఏమాత్రం జంకేవాణ్ణికాను" అన్నాను బలవంతంగా.

"ఇప్పుడా మాటలు ఇక్కడ అన్నా ప్రమాద మేమీలేదులే వోయి. పద్మాదేవి విస్తట్లో పెట్టిన పదార్థాలవలెనే, అంటున్న మాటలుకూడా ఉత్తుత్తివనుకుని సమ్మతించి చప్పట్లుకొడదాం"అనిన వ్వాశాడురామేశం.

దానితో కోపం తెచ్చుకున్నారు, పద్మకి ముఖం నిండా రక్తం పోటు పొడిచింది. కాని ఒక్కసారిగా లేని బలవంతపు మందహాసాన్ని ముఖంమీద విరియజేశారు. రక్తశిలాతటములమీదనుండి క్రిందికి జారే తెల్లని జలపాతపు తుంపురు తెరలను జ్ఞాపకానికి తెచ్చింది కోపమూ, నవ్వూ చిందులాడినవారి ముఖము.

"చప్పట్లు కొట్టండి. నా ప్రశ్నలకు సమాధానమిచ్చి మరీ చప్పట్లు కొట్టండి. అంతా అయిన తరువాత కొట్టవలసినవాళ్లు మీరో, నేనో తేల్చుకుందాం" అన్నారు ఉద్రేకంతో పద్మ.

"ఇదేదో విశేషమేనోయ్. కానీ తమాషా చూదాం" అన్నాడు రామేశం. కుర్చీ దగ్గఱకు యీడ్చుకున్నాడు.

"అలా కాదు. చెరోక కాగితం, పెన్సలూ తెచ్చుకోండి, నే నిచ్చే "వర్కింగు" చేసిపెట్టండి శ్రమ అనుకోకుండా" అన్నారు పద్మ.

ఇద్దఱమూ కాగితాలూ పెన్సిళ్ళూ తీసుకున్నాము. పద్మ తిరిగీ అడిగారు

"రోజూ మీ ఆఫీసు ఎన్ని గంటలనుంచి ఎన్ని గంటలదాకా? మధ్యన 'తేనీరు' సాపడే వ్యవధి ఎంత? కొంచెం సెలవీయండి"

"ఉదయం 7 గంటలనుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకూ ఆఫీసు—మధ్యన అర గంట టీ టైము—" అన్నాను నేను.

"సాలుసరి సెలవ లెంతండి?"

"రెండు నెలలు"

"క్యాజుయల్లీవో?"

"30 రోజులు"

"అయితే వేసుకోండి" అని వారు చెప్పుకుపోయిన లెక్కప్రకారం సంవత్సరం అంతటకీ మేము పనిచేసిన రోజుల వివరాలన్నీ యీ క్రిందివిధంగా తేలినై.

	ఆయం రోజులు		పని చేయకుండా వ్యయం చేసిన రోజులు	
(1) సంవత్సరానికి రోజులు	365			
(2) అందులో సాలుసరి సెలవులు		...	60	
(3) ,, ప్రయాణపురోజులు		...	10	(సగటున)
(4) ,, క్యాజు అల్ లీవు		...	30	
(5) ,, పై సెలవులను మినహాయించి తతిమ్మా ఆదివారాలు		...	40	
మొత్తం			140	
శేషం	225			
(6) శేషంలో రాత్రికాలం $\frac{1}{2} \times 225$			112	
(7) శేషంలో రోజు 1 కి. పనిచేయనికాలం.				

	గంటలు
ఉదయం	6-7 = 1
సాయంత్రం	1-6 = 6
టీ టైము	= $\frac{1}{2}$
మొత్తం	$7\frac{1}{2}$

	ఆయం రోజులు		పని చేయకుండా వ్యయం చేసిన రోజులు	
225 × $7\frac{1}{2}$ గంటలు అనగా		...	70	రోజులు
(8) శేషంలో గజెటెడ్ సెలవలు		...	20	
(9) ఆసుపత్రిలో ఉన్న రోజులు		...	20	(సగటున)
(10) వార్షికోత్సవాలూ, పై ఆఫీసర్ల తనిఖీలకుగాను ఇచ్చిన సెలవులూ (సగటున)		...	5	
	225		227	
సంవత్సరానికి. వెరశి	365		367	
కాబట్టి సంవత్సరానికి రోజులు			365	
పై లెక్కనుబట్టి విశ్రాంతి. సెలవలు, జబ్బుచేసినరోజులు పబ్లికు సెలవలతో పనిచేయకుండా గడిపినరోజులు.			367	

"ఈలెక్కలు ప్రతీ ఫోర్ మేన్‌కూ యథార్థంగా అనుభవంలో ఉన్నవే. ఇప్పుడు తేల్చండి. 24 గంటలూ రెక్కలుముక్కలు చేసుకుని చెమటోడ్చి చాకిరీ చేస్తున్న ఆసామీలు, మగవాళ్లో లేక నాగాకూడా లేకుండా ఇంట్లో సతిమత మాతున్నది వాళ్ళ భార్యలో ధైర్యంఉంటే చప్పట్లు కొట్టి చెప్పండి" అన్నారు పద్మ గంభీరంగా. శిలాప్రతిమలమై పోయామంటే నమ్మండి. ★

Edited Printed&Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty St., Madras



రష్యన్ బాలబాలికల చిత్రప్రదర్శనలో ఒక ఎంబ్రోయిడరీ "శాంతిసందేశ వార్తాహరులు"—
చిత్రకారులు ఎమ్మజియోవా (12 ఏళ్లు), లూడ్మిలార్సఖోస్కయా (12 ఏళ్లు) ఇద్దరూ ఉజ్బెక్ వాసులు.

Regd No. M. 4479.

